RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


**17వ వసంతంలోకి దిగ్విజయంగా**

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 47 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, జూన్, 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ఈ నెల 6న జమ్మూ కాశ్మీర్‌కు ప్రధాని మోడీ..



**న్యూఢిల్లీ,జూన్, 03:**భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 6న జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని ఆ ప్రాంతంలో పర్యటించనుండటంతో ఈ పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. అయితే భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకునినిర్మించిన వంతెనపై నుంచి ప్రయాణించే.. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ రైలు కాశ్మీర్‌ను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో ఏకీకృతం చేసే లక్ష్యంతో రూపొందించబడింది. రెండు రైళ్లు ఒకటి శ్రీనగర్ నుండి కట్టాకు,మరొకటి కట్టా నుంచి శ్రీనగర్ వైపు నడపాలని అధికారులు యోచి స్తున్నారు.అలాగే ఉధంపూర్‌లో భారత ప్రభుత్వం నిర్మించిన ప్రపంచంలోనేఅత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జిని కూడా ప్రధాని ప్రారంభించే అవకాశం ఉంది. ఈ రైలు లింక్ 1997లో ప్రారంభమైనప్పటికి బౌగోలిక, వాతావరణ సవాళ్ల కారణంగా ఆలస్యమైంది.

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రసంస్థలతో లింకులు



## ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులపై వేటు...



**శ్రీనగర్,జూన్,03: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులతో సంబంధాలున్న ప్రభుత్వ ఉద్యోగులపై యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నట్లు తేలిన ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను సర్వీసు నుంచి తొలగిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.** జాతీయ భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.తొలగించిన వారిలో పోలీస్ కానిస్టేబుల్ మాలిక్ ఇష్ఫాక్ నసీర్, పాఠశాల ఉపాధ్యాయుడు అజాజ్ అహ్మద్, ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వసీం అహ్మద్ ఖాన్ ఉన్నారు. ఈ ముగ్గురూ ఉగ్రవాద సంస్థలకు సరుకులు చేరవేయడం, ఆయుధాల అక్రమ రవాణాకు పాల్పడటం, భద్రతా దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదుల కార్యకలాపాలకు సహకరించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉగ్రవాదుల సానుభూతిపరులను గుర్తించి, వారిని ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యవర్గం సుమారు 75 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు గుర్తించి వారిని విధుల నుంచి తొలగించింది. క్షేత్రస్థాయిలో ఉగ్రవాదులకు సహకరిస్తున్న వారిని గుర్తించేందుకు నిరంతర నిఘా కొనసాగుతోంది.2007లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన మాలిక్ ఇష్ఫాక్ నసీర్, పాకిస్థాన్‌లో శిక్షణ పొందిన లష్కరే ఉగ్రవాది అయిన తన సోదరుడు మాలిక్ ఆసిఫ్‌కు చేదోడువాదోడుగా ఉన్నట్లు తేలింది. 2018లో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో ఆసిఫ్ మృతి చెందా డు. అయినప్పటికీ ఇష్ఫాక్ తన ఉగ్ర కార్యకలా పాలను కొనసాగించాడు. ఉగ్రవాదులకు ఆయు ధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేయాల్సిన ప్రదేశాలను గుర్తించి, వాటి జీపీఎస్ కోఆర్డినేట్లను పాకిస్థాన్‌లోని ఉగ్ర హ్యాం డ్లర్లకు పంపేవాడని ఆరోపణలున్నాయి.



## ఈ నెల 5న కేబినెట్ సమావేశం

### ఉద్యోగుల సమస్యలపై కీలక చర్చకు రంగం సిద్ధం

**హైదరాబాద్, జూన్,3,తెలంగాణ పత్రిక:** రాష్ట్రంలో కొనసాగుతోన్న తెలంగాణ ప్రభుత్వం కీలక అభివృద్ధి, పరిపాలనా అంశాలపై చర్చించేందుకు జూన్ 5న కేబినెట్ సమావేశం నిర్వహించనుంది. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలకు వేదికకానుంది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చ జరగనుంది. ముఖ్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఇచ్చిన నివేదికపై ఈ సమావేశంలో విశ్లేషణ జరగనుంది. పాత పింఛన్ విధానం,ప్రమోషన్లు, బదిలీలు, ఖాళీల భర్తీ తదితర అంశాలపై తీసుకునే నిర్ణయాల కోసంఇది కీలకంగా మారింది.వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల(నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ), విజిలెన్స్ విభాగాలు సమర్పించిన నివేదికలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. లోపాల పరిశీలన, బాధ్యుల నిర్ధారణ, తదుపరి చర్యలపై మంత్రివర్గం నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## అమెరికాలో తెలుగు విద్యార్థులకు న్యాయ సహాయం చేస్తాం: కేటీఆర్

టెక్సాస్: అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే ఆ విద్యార్థితో పాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురి అవుతుందన్నారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు





## సొంత నేతలపై రాహుల్ ఫైర్!

**న్యూఢిల్లీ,జూన్, 03:**సొంత నేతలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో పర్యటించా రు. ముఖనేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పదిమంది కీలక నేత లు ఉన్నారు.. అయినా పార్టీని అధికారంలో కి తీసుకురాలేక పోతున్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగలం అని డైలాగులు కొట్టడం కాదు.. పార్టీని పవర్‌లో కి తీసుకురాగలిగిన వారే ముఖ్య నాయకులు అని అన్నారు. కీలక నేతలు ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దు.. ఈ పార్టీలో కొనసాగుతూ మరో పార్టీకి అనుకూలంగా పనిచేయొద్దు.. అలాంటి నేతలు ఉంటే.. నిర్భయంగా బయటకు వెళ్లొచ్చు. అలాంటి వారు మాకు అవసరం లేదు అని రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పనిచేయడం లేదు కానీ.. సీఎం పదవి కోసం మాత్రం పదిమంది నేతలు పోటీ పడుతున్నారని సీరియస్ అయ్యారు. ఇక ఉపేక్షించేది లేదు.. పార్టీలో స్లీపర్ సెల్స్‌పై నిఘా పెట్టాం..

## మనుషులకు ఆధార్..

### భూములకు భూధార్ : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, జూన్,3,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు ఖమ్మం జిల్లా ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతుల భూసమ స్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామని అన్నారు. మను షులకు ఆధార్ నంబర్ లాగా భూములకు భూధార్నంబర్ అనే ఏకైక గుర్తింపు సంఖ్యను ప్రవేశపె ట్టనున్నట్లు ప్రకటించారు. ఈ భూధార్ నంబర్‌ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలకు 'నో' చెప్పిన కేంద్రం..

**న్యూఢిల్లీ,జూన్, 03:** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత, భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కి సమాధానం ఇచ్చింది. అయితే, దీనిపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే, ఈ డిమాండ్‌ని ప్రభుత్వ పరిగణలోకి తీసుకోలేదని తెలుస్తోంది. జూలైలో వర్షాకాల సమావేశాలు జరుగుతాయి కాబట్టి, ప్రస్తుతం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం సమర్థనీయం కాదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే, ఆపరేషన్ సిందూర్ గురించి ప్రతిపక్షాలకు అన్ని వివరాలు తెలియజేసినట్లు కేంద్రం చెబుతోంది.పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు

## కరాచీ జైలు నుంచి 216 మంది ఖైదీల పరార్..



కరాచీ: పాకిస్తాన్‌లోని కరాచీ మలిర్ జైలు నుంచి 216 మంది ఖైదీలు పరారయ్యారు. సోమవారం రాత్రి కరాచీ తూర్పు ప్రాంతాల్లో వచ్చిన స్వల్ప భూకంపం రిక్టర్ స్కేల్ పై 2.6, 2.8 నమోదైంది. సర్కిల్ 4,5ల నుంచి ఖైదీ లను భద్రత కోసం బయటకు తరలించ గా, అదే సమయాన్ని వాడుకున్న 216 మంది ఖైదీలు ప్రధాన గేటును బద్ధలు కొట్టుకుని పారిపోయారు. జైలు సూపరింటెండెంట్ అర్షద్ షా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ సమయంలో 600 మందికి పైగా ఖైదీలు బారక్ వెలుపల ఉన్నారు. ఈ ఘటనలో ఒకరు చనిపోగా.. జైలు సిబ్బంది నలుగురు గాయపడ్డారు.


## గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా భారత్

### - కేంద్ర మంత్రి పెమ్మసాని



బ్రెజీలియా, జూన్ 03: బ్రిక్స్ దేశాల మధ్య సైబర్ భద్రత మరింత బలో పేతం కావాలని కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు. స్టార్టప్ అభివృద్ధి, టెలీ కమ్యూనికేషన్స్, డేటా ప్రొటెక్షన్ చట్టం, డిజిటల్ స్కిల్స్ తదితర కార్యక్రమాలు భారత్‌ను గ్లోబల్ డిజిటల్ లీడర్‌గా నిలబెడుతు న్నాయన్నారు. డిజిటల్ ప్రగతికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృ ష్టి, నాయకత్వమే కారణమని స్పష్టం చేశారు. బ్రెజిల్ రాజధాని బ్రెజీలి యాలో నిర్వహించిన 11వ బ్రిక్స్ కమ్యూనికేషన్స్ మంత్రుల సమావేశం లో భారత తరపున ప్రతినిధిగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)లో ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న డిజిటల్ మార్పు జరుగుతోందని కేంద్రమంత్రి వివరించారు. డిజిటల్ సమావేశం ఒక జాతీయ లక్ష్యమే కాదని, అది ప్రపంచ అవసరమని పెమ్మసాని స్పష్టం చేశారు.

## పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్




**కోల్‌కతా,జూన్, 03:**పశ్చిమబెంగాల్ లో కరోనా మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఆ రాష్ట్రంలో ఒక్కరోజే కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్‌గా తేలింది. అదేవిధంగా కరోనాతో చికిత్స పొందుతున్న ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. పశ్చిమబెంగాల్ ఆరోగ్య శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.హౌరా సిటీకి చెందిన ఒక మహిళకు కరోనా సోకడంతో కోల్‌కతాలోని ఓ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు కరోనాతోపాటు హృదయ, మూత్రపిండ సంబంధ అనారోగ్య సమస్యలు కూడా ఉన్నాయని, చికిత్స పొందుతూ సోమవారం రాత్రి ఆమె మరణించిందని వైద్యులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో 11 మంది కరోనా పేషెంట్‌లు ఆ మహమ్మారి బారి నుంచి కోలుకున్నారని, కొత్తగా 41 మందికి కరోనా పాజిటివ్ వచ్చిందని, ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా పేషెంట్‌ల సంఖ్య 372కు పెరిగిందని పశ్చిమబెంగాల్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

## మళ్లీ అసైన్ మెంట్ కమిటీలు.. : భట్టి



**ఖమ్మం,జూన్,3,తెలంగాణ పత్రిక:** అత్యంత పారదర్శకమైన భూభారతి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతులకు ఎంతో ఉపయోగపడే చట్టాన్ని జాగ్రత్తగా ఈ చట్టాన్ని రూపకల్పన చేశామని ఈ కొత్త చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ సదస్సులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎర్రపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభోత్సవంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం.. గతంలో భూమికి రకం కట్టడం వల్ల రైతులకు భూమి ఎంతో ఉందో తెలిసేది, ఏటా రకం కట్టడం వల్ల రికార్డుల్లో భూమి మారితే వెంటనే రైతులకు తెలిసేదన్నారు. కానీ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులకు వివరాలు తెలియకుండా పోయిందన్నారు. భూభారతి లాంటి చట్టం మన దేశంలో చాలా అరుదుగా వస్తాయన్నారు. ధరణి వల్ల రైతులు ఆఫీసుల చుట్టు తిరిగి తిరిగి అలసిపోయారే తప్ప పరిష్కారం దక్కలేదన్నారు. అధికారుల నుంచి జరిగిన పొరపాట్లను కూడా సరిదిద్దలేకపో యారని విమర్శించారు.



## హైదరాబాద్‌లో రూ.లక్ష దాటిన బంగారం ధరలు

**హైదరాబాద్, జూన్,3,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్‌లో బంగారం ధరలు ఆకాశాన్నంటాయి. 10 గ్రాముల బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్టానికి చేరాయి. మధ్యాహ్నం 12 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ. 1,00,110 కు చేరింది. ఇది గతం లో కంటే గణనీయమైన పెరుగుద లగా నిపుణులు పేర్కొంటున్నారు. ఏప్రిల్ 22న24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,015గా ఉంది.

## ఉజ్వల భవిష్యత్తుకు చదువు ముఖ్యం



కొత్తగూడెం ఆర్ సి జూన్ 3 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని శేషగిరి నగర గ్రామపంచాయతీలో. గ్రామ పెద్దలు మాట్లాడుతూ. ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఎంతో ముఖ్యమని, చదువు లేకుండా ఉన్నత స్థాయికి వెళ్ల లేమని,చలపతిరాజు, కరిష రత్నకుమారి అన్నారు. సోమవారం సాయంత్రం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీ పరిధిలో పదవ తరగతి పాసైన విద్యార్థులను అభినందించి కళాశాలకు ఉపయోగపడేలా బ్యాగులను గ్రామపెద్దలతో కలిసి అందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఎంతో ముఖ్యమని, చదువు లేకుండా ఉన్నత స్థాయికి ఎదగలేమని, భవిష్యత్తు చాలెంజ్గా ఉండబోతోందని, అడ్డంకులను అధిగమించి ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా రాణించేలా విద్యావంతులుగా ఎదిగేలా దోహదపడేందుకే కఠోర శ్రమ అవసరమన్నారు. పిల్లలు తమ బాధ్యతను గుర్తించి తల్లిదండ్రులు ఆశించిన విధంగా చదువులు కొనసాగించి తల్లితండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కమిషనర్

వరంగల్ జిల్లా జూన్ 03 (తెలంగాణ పత్రిక) :జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ ప్రభాకర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు ప్రమాదాలు జరిగితే ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజు 70 ప్రమాదాలు 20 మరణాలు సంభవిస్తున్నాయని, దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. రోడ్డు భద్రతపై పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఎన్సిసి వలె రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ఏర్పాటు చేయాలని, కొత్తగా నిర్మించదున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరిగా ఉండేలా చూడాలని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మాదిరిగా ఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ సిస్టం అమలు చేస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాల కొత్త సాఫ్ట్వేర్ ద్వారా వాహన నంబర్ ఆధారంగా వాహనం యొక్క పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ఏర్పాటుకు వెంటనే భూసేకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. హైదరాబాదులో ప్రమాదాల నివారణకు నిర్వహించే శిక్షణకు జిల్లా నుండి విద్యా వాలంటీర్లను పంపాలన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, టెస్టింగ్ ట్రాకింగ్, వెహికల్ ట్రాకింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఫిట్నెస్కుప్రభుత్వం నిర్దేశించిన 30 పారామీటర్ తో చెక్ చేయాలన్నారు . ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 70 ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అందులో 60 జాతీయ రహదారి, 10 ఇతర రోడ్డులు గా గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవగాహన కల్పించుట జిల్లాలో తొమ్మిది కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు




తెలిపారు. డీసీపీ ప్రభాకర్ మాట్లాడుతూ 246 ఏఎన్ పిఆర్ (ఆటోమేటిక్ నేమ్ ప్లేట్ రికగ్నిజేషన్)కెమెరాలను అమర్చి నిత్యం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా,పట్టణంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను తొలగించడం జరుగుతున్నదని అన్నారు. అంతకుముందు రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లాల రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్ బాబు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎన్హెచ్ఏఐ టీం లీడర్ సంపత్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

డోర్నకల్/దంతాలపల్లి జూన్ 3 (తెలంగాణ పత్రిక): అక్షరాలు నేర్పిన పాఠశాలలు పూర్వ విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలుగా ఉంటాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు 2001- 02 సంవత్సరంలో ఇదే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి,నేడు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డామని కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉన్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఉపాధ్యాయ బృందం మొత్తం రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాధ్యాయులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి,తరగతి గదిలో పొందిన జ్ఞానం, పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మధురమైన జ్ఞాపకాలు మది నిండా నింపుకొని వాళ్ళ సంతోషాలతో ఆనంద బాష్పాలతో సంతోష పడ్డారు. కార్యక్ర మ నిర్వహణను ఘనంగా విజయవంతం చేయడానికి పాటు పడిన



పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ రెడ్డి,ఉపాధ్యాయులుకృష్ణారెడ్డి, రామయ్య,అంతిరెడ్డి,సుధాకర్,శర్మ,ప్రకాశ్,నరసింహారెడ్డి, అట్టెండర్ జానీ,పూర్వ విద్యార్థులు మండలకేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,స్వప్న,లీలావతి, సరిత,సబిత,ఎర్రం శంకర్,సుజాత,మైనావతి, రాణి,శోభ,ఉదయ శ్రీ,మమత,శైలజ, పద్మ,దాసరి వెంకటేశ్వర్లు,కొత్తరవి, యుగేందర్,హేమ్లా,రాజు,ఉపేందర్,బాలకృష్ణ,నజీమ,రాపాక చందర్,మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

## మండల వ్యవసాయ అధికారి పి జ్యోతి

కొడిమ్యాల జూన్ 03.తెలంగాణ పత్రికకొడిమ్యాల మండలం పూడూరు గ్రామం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి పి జ్యోతి ఆధ్వర్యంలో ,రైతే నేస్తం, కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు వాతావరణ ఆధారిత పంటల సాగుపై సలహాలు సూచనలు ఇవ్వడం నాణ్యమైన విత్తనం పంపిణీ చేయడం జరిగింది. పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో పూడూరు రైతు వేదికనందు విత్తన పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలానికి 30 వరి విత్తన కిట్లు (జె జి ఎల్. 24423) మరియు 15 పెసర విత్తన కిట్లు( ఎం జి జి 295) రాగ అభ్యుదయ రైతులకు విత్తన పంపిణీ చేయడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10–నుండి15 శాతం వరకు పెంచుకోవచ్చు రైతు సోదరులు ఒకసారి నా ణ్యము వ్యవసాయ పరిశోధన స్థానం నుండి సేకరించుకొని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు సూచనలు ఇవ్వబడతాయి. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడుతుంది. ఎంపికైన



రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2–3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయంసమృద్ధి సాధించాలని ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంచాలకులు డా.శ్రీలత, జిల్లా ఉద్యాన అధికారి జి శ్యాం ప్రసాద్, మండల మానిటరింగ్ ఆఫీసర్ డా.ఎన్ ఏ ఇందూజ.మండల వ్యవసాయ అధికారి, పి. జ్యోతి.పూ డూరు పాక్స్ చైర్మన్ బండ రవీందర్ రెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, ప్రశాంత్ మరియు అభ్యుదయ రైతులు రైతులు పాల్గొనడం జరిగింది.

# కబ్జాదారుల చెరనుండి శ్మశాన వాటికను రక్షించండి

## - రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్ 03 తెలంగాణ పత్రిక : సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ డివిజన్,గాంధీ నగర్ లోవంద సంవత్సరాల నాటి కురుమ కులస్తుల స్మశాన వాటికను గుర్తుతెలియని వ్యక్తులు కబ్జా చేశారని,కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని శ్మశాన వాటిక స్థలాన్ని రక్షించాలని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్ పలువురు అధికారులను కలిసి కోరారు. ఈ మేరకు మంగళవారం నాడు కబ్జాకు గురైన స్మశాన వాటిక స్థలాన్ని కురుమ సంఘం నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ల్యాండ్ మాఫియా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి క్రమంగా మున్సిపల్ నుండి భవన నిర్మాణ అనుమతులు పొందారని జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు వివరించారు. అనంతరం సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ ను కలిసి వారికి కూడా ఫిర్యాదు చేశారు. తదనంతరం హైడ్రా కమీషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి, హైడ్రా ఏసిపి తిరుమల్ ను కలిసి పూర్తి వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా చీర శ్రీకాంత్ మాట్లాడుతూ కబ్జాకు గురైన కురుమల స్మశాన వాటికను కాపాడాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో తమ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోకురుమ సంఘం నేతలు సునీల్,శివ ప్రసాద్,నటరాజ, ప్రవీణ్,సుశీల్,వినోద్,యశ్వంత్,దినేష్,రాజు, సంతోష్ తదితరులు ఉన్నారు..

# పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 03 ( తెలంగాణ పత్రిక) పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ,ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమంతా కలిసి కృషి చేయాలని, సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ స్టీల్ టిఫిన్ బాక్స్, స్టీల్ బాటిల్, క్లాత్ బ్యాగ్ వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకం పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మురుగునీటి శుద్ధి 100% జరిగేలా అమృత్ పథకం కింద పలుచోట్ల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మాణాల కూల్చి వేతల వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేసినట్లయితే మనకు అవసరమైన కొత్త పరికరాలను తయారు చేయవచ్చని, ఈ వ్యర్థాల నిర్వహణ కోసం స్థానిక మున్సిపల్ అధికారులను లేదా 18001201159 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని, పారిశ్రామిక వ్యర్థాలను నదుల్లోకి చెరువులోకి వదలకుండా నదులను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్క పౌరునికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఉండాలని, మనందరి సమిష్టి కృషి ఫలితం గానే మెరుగైన పర్యావరణం మన భవిష్యత్తు తరాలకు అందించడానికి సాధ్యం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుక జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం యోగ తోనే

## -మందమర్రి పట్టణంలో యోగవాక్

చెన్నూర్/జూన్ 03 (తెలంగాణ పత్రిక):యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమదైనందిన జీవితంలో యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవా లని ఆయుష్ వైద్యురాలు డాక్టర్ నీరజ, యోగా శిక్షకులు కొంపెల్లి రమేష్ కుమార్ లు అన్నారు. అంతర్జాతీయ యోగా దినో త్సవం ను పురస్కరించుకొని మంగళవారం మందమర్రి లో అవగాహన ర్యాలీ, యోగ వాక్ చేపట్టారు. ఈ ర్యాలీ పట్టణంలోని పాత బస్టాండ్ హెచ్పీ పెట్రోల్ బంక్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యురాలు,యోగా శిక్షకులు మాట్లాడుతూ శరీర ఆరోగ్యాని కి యోగ తప్పనిసరని ప్రతి ఒక్కరు యోగాను ఆచరించాలని కోరారు. యోగాతో కలిగే ఉపయోగాల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగు తుందన్నారు. ప్రతిరోజు యోగా సాధన ద్వార శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉంటామని ఎక్కువ సమయం వెచ్చించ లేని వారు కనీసం ప్రాణా యామం ఆచరించి



ఆరోగ్యంగా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజి ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రామటెంకి దుర్గరాజ్, పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య, సభ్యులు నాకోటి వెంకటేశ్వర్లు, మార్కండేయ, బింగి రాజన్న యోగ శిక్షకులు రామ్మోహన్, శిక్షకురాలు శైలజ లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమం

### రైతులకు విత్తనాల పంపిణి

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 03) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక రైతువేదిక లో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా అమలు. పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమంలో? భాగంగా బోయినిపల్లి మండలం, కోదురుపాక రైతు వేదిక నందు విత్తన పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. రజియా శాస్త్రవేత్త బిజెఆర్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల , కె. ప్రణిత, వ్యవసాయ అధికారి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ , ఏఈవో లు శ్రీదేవి, రవళి, రజిత, లక్ష్మణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం: ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10–15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడం. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2–3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం



అందించబడుతుంది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2–3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుంది.

## టిఆర్వికెఎస్ నాయకులకు ప్రశంసా పత్రం అందచేసిన ప్లాంట్ సి.ఈ బిచ్చన్న



పినపాక,, జూన్ 03 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బి టి పి ఎస్ మణుగూరు నందు జరిగిన కార్యక్రమంలో జిటి ట్రాన్స్ఫార్మర్ మద్రాస్ నుండి మన బి టి పి ఎస్ వచ్చే క్రమం లో ట్రాన్స్పో ర్ట్ చేస్తున్న భారీ వాహనం మిట్టగూడెం సమీపంలో లోకి రాగానే మరమ్మతు కు గురికావడం వలన మరొకఆ స్థాయి భారి వాహనం రావడానికి10 రోజుల సమయం పడుతుంది అని అట్టి ట్రాన్స్ పోర్ట్ చేసే కాంట్రాక్టర్ చెప్పేశాడు. అట్టి జి టి 250 టన్నులు లోడ్ తో ఎత్తైన , మేరకల రోడ్ లో ట్రాన్స్పోర్ట్ చేయటానికి ఎంతో కష్టంతో కూడుకున్న దాన్ని బి టి పి ఎస్ ప్లాంట్ వరకు చేర్చడానికి రెండు పేలోడర్ (టేరక్స్) ల సహాయంతో రాత్రులు నిద్రాహారాలు మరచి అధికారులకు స్థైర్యాన్ని కల్పిస్తూ సవాలు గా తీసుకొని ప్లాంట్ లోనికి తీసుకుని రావడం జరిగింది. దానిని అనుకున్న సమయానికి ముందుగానే ఇన్స్టాల్ చేయటానికి తోడ్పడిన మన టి ఆర్ వి కె ఎస్ రీజినల్ సెక్రటరీ అయిన కలకుంట్ల సంతోష్ రెడ్డి కి , కడపకొండ మధు కి చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవటం మనకు, మన యూనియన్ కు గర్వకారణం అని తెలుపుతూ... వారికి టి ఆర్ వి కేస్ యూనియన్ రాష్ట ప్రధాన కార్యదర్శి చారుగుంట్ల రమేష్ ,జెన్కో సహాయ కార్యదర్శి బి టి పి ఎస్ రీజినల్ అధ్యక్షులు షేక్ సాదిక్ పాషా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంపాదకీయం

## వాణిజ్య యుద్ధం అమెరికాకూ నష్టమే

'విమోచన దినం' పేరిట అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధానికి అనేక పార్శ్వాలు ఉన్నాయి. చైనా, ఐరోపా యూనియన్, జపాన్, ఇండియా వంటి అతి పెద్ద దేశాలతోపాటు ప్రపంచంలో అతి పేద దేశమైన లెసోతో పాటు అనేక చిన్న దేశాల మీద కూడా వాణిజ్య సుంకాలు విధించాడు. ఇప్పుడంటే అమెరికా–చైనాలు దెబ్బకు దెబ్బ అన్నట్లుగా ఒకదాని మీద ఒకటి 145 శాతం సుంకాలు విధించుకున్నాయి. కాని లెసోతో మీద 50 శాతం సుంకాలు విధించే నాటికి చైనా మీద విధించిన సుంకాలు 45 శాతమే. ట్రంప్, అమెరికాల సుంకాల దెబ్బ పడని 'మిత్ర దేశం' అంటూ ఏదీ మిగలలేదు. స్వేచ్ఛా వాణిజ్యం పేరిట ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులు ఎక్కడికైనా సంచరించడానికి కల్పించుకున్న వెసులుబాటు కూడా ధనిక దేశాల్లోని పెట్టుబడిదారీ సంక్షోభాన్ని అధిగమించడానికి అక్కరకు రాకుండా పోయింది. అందుకే ఇప్పుడు ప్రపంచాధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా కొత్త వ్యూహాన్ని అనుసరించాలని ట్రంప్ భావిస్తున్నాడు. సుంకాల యుద్ధం ద్వారా బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్య ఆర్థిక వ్యవస్థను కొత్త మార్గం పట్టించవచ్చని ఊహిస్తున్నాడు. అమెరికా ప్రస్తుతం అనేక దేశాలతో వాణిజ్య లోటు ఎదుర్కొంటున్నది. అంటే ఆ యా దేశాలకు అమెరికా చేసే ఎగుమతుల విలువ కన్నా ఆ యా దేశాల నుండి చేసుకుంటున్న దిగుమతుల విలువ ఎక్కువగా ఉంటుంది. దీనిని సరిదిద్దడానికే ట్రంప్ యంత్రాంగం సుంకాల పెంపును మార్గంగా ఎంచుకున్నది. అమెరికాతో వాణిజ్యం నెరపే ఏ దేశమైనా దానికి వాణిజ్య లోటు వున్నదా? మిగులు వున్నదా? అనే అంశంతో సంబంధం లేకుండా–కప్పం కట్టాల్సిందే. మాతో వ్యాపారం చేసే ఏ దేశమైనా మాకు లాభం చేకూర్చాల్సిందే అనేది ట్రంప్ వాదన. తద్వారా ప్రపంచ దేశాలతో అమెరికాకు ఉన్న భారీ వాణిజ్య లోటును పూడ్చుకోవాలని చూస్తున్నారు. వాస్తవానికి ఏ దేశానికైనా ఒక దేశంతో వాణిజ్య మిగులు ఉంటే ఇంకో దేశంతో వాణిజ్య లోటు ఉండనే ఉంటుంది. కానీ అమెరికా ప్రతి దేశంతో తనకు వాణిజ్య మిగులు ఉండాలని భావిస్తుంది. అందుకు సుంకాల విధింపును మార్గంగా ఎంచుకున్నది. అయితే ట్రంప్ వాణిజ్య వ్యూహం వికటించి అమెరికన్ స్టాక్ మార్కెట్, బాండ్ మార్కెట్ కుదేలైపోయాయి. ఈ అనూహ్య పరిణామాలతో ట్రంప్ సుంకాల అమలును 90 రోజుల పాటు వాయిదా వేశాడు. అయితే అమెరికాతో అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉన్న చైనాతో సుంకాల యుద్ధం మాత్రం తీవ్రతరంగా కొనసాగుతున్నది. మిగిలిన దేశాల మెడల మీద ఈ సుంకాల కత్తి ఇంకా వేలాడుతూనే ఉన్నది. ట్రంప్ ఏకపక్షంగా విధించిన ఈ సుంకాల పర్యవసానంగా అమెరికన్ స్టాక్ మార్కెట్ పతనాన్ని చవిచూసింది. దీని ప్రభావం బాండ్ మార్కెట్ల (అమెరికా వివిధ దేశాల నుండి తెచ్చుకున్న అప్పులకుగానూ హామీగా జారీ చేసే సార్వభౌమ తాకట్టు పత్రాల అమ్మకాలు–కొనుగోళ్లు జరిగే మార్కెట్) మీద కూడా పడింది. ఇది స్టాక్ మార్కెట్ కన్నా అత్యంత కీలకమైనది. ఇది కూడా దెబ్బతినేసరికి ట్రంప్ వెనుకడుగు వేశాడు. సుంకాల అమలును 90 రోజులపాటు వాయిదా వేస్తున్నా. ఈ 90 రోజుల్లోగా ప్రతి దేశం వచ్చి మాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిందే. అప్పటిదాకా ప్రతి దేశం పది శాతం ఫ్లాట్ రేటున సుంకాలు చెల్లించాల్సిందేనని ట్రంప్ ప్రకటించాడు. అంటే మన సినిమాల్లో చూపిస్తున్నట్లు మాఫియా డాన్ ఆధిపత్యాన్ని అంగీకరించడానికి అతని ముందు మోకరిల్లి చేతిని ముద్దాడినట్లు సంకాల తగ్గింపు కోరుకునే దేశాలన్నీ వచ్చి అమెరికన్ సామ్రాజ్య చక్రవర్తులుంగారుగా తనని తాను భావించుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడాలని కోరుకుంటున్నాడు. అయితే పది శాతం ఫ్లాట్ రేటు సుంకం మీద ఎలాంటి రాయితీ ఉండదని స్పష్టం చేశారు. ట్రంప్ విధించిన ఈ సుంకాల మూలంగా 2024లో 2.5 శాతంగా ఉన్న సుంకాలు ఒక్కసారిగా 22 శాతానికి పెరిగాయని, 1910 తర్వాత అమెరికా విధించిన సుంకాల్లో ఇదే అత్యధికమని 'ఫిచ్' రేటింగ్ కంపెనీ పేర్కొన్నది. చాలా దేశాలు అమెరికాతో వాణిజ్య చర్చలకు సిద్ధపడ్డాయి. కానీ చైనా మాత్రం ట్రంప్ ఆడమన్నట్లు ఆడడానికి సిద్ధపడకపోగా చైనా మీద అమెరికా ఎంత శాతం సుంకాలు విధిస్తే చైనా కూడా అమెరికా మీద అంతే సంకాలు విధిస్తూ వచ్చింది. చైనా అమెరికన్ దిగుమతుల మీద, అమెరికా చైనా ఎగుమతుల మీద 145 శాతం సుంకాలు విధించింది. అయితే ట్రంప్ తనదే పైచేయి అని చాటి చెప్పడానికి చైనా మీద సుంకాలు 245 శాతానికి పెంచినట్లు ప్రకటించాడు. కానీ చైనా మాత్రం ఈ పెంపు 'నామ్ కే వాస్తే' తప్పితే 145 శాతానికి మించి సుంకం విధించడం సాధ్యమయ్యే పని కాదని స్పష్టం చేసింది. ఇప్పుడు నడుస్తున్న అంతర్జాతీయ వాణిజ్యం అంతా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) విధివిధానాలకు లోబడి ఉంది. ఇది రూపొందించింది కూడా సామ్రాజ్యవాద శక్తులే. సైన్స్, టెక్నాలజీ రంగాల్లో అగ్రగామిగా ఉన్నందున డబ్ల్యుటిఓ చట్రం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని శాశ్వతంగా తాను శాసించగలనని అమెరికా భావించింది. అంతర్జాతీయంగా శ్రామికవర్గంలో ఉన్న విభజన కారణంగా పేద దేశాలు నాసిరకం సాంకేతికత కూడిన సరుకులు ఉత్పత్తి చేస్తే ఆధునిక సాంకేతికత ద్వారా తాను ఉత్పత్తి చేసే సరుకులకు మార్కెట్‌లో గిరాకీ ఏర్పడి మంచి లాభాలు సంపాదించుకోవచ్చని తలచింది. పేద దేశాలు ఎంత సాంకేతిక అభివృద్ధి సాధించినా తాము వాటికన్నా పదడుగులు ముందే ఉంటామని సామ్రాజ్యవాద దేశాలు ధీమాగా ఉండేవి. పరిశ్రమలు మాకు, వ్యవసాయం గనుల తవ్వకాలు మీకు అని వలస పాలనాకాలం నాటి విధానాన్ని మక్కికి మక్కీగా కాదు గానీ దాదాపుగా అలాంటి నమూనానే డబ్ల్యుటిఓ ద్వారా బలహీన, పేద దేశాల మీద రుద్దారు. పనిలో పనిగా అమెరికా తన వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి సబ్సిడీలు ఇచ్చుకునే అవకాశాన్ని అట్టేపెట్టుకున్నది. డబ్ల్యుటిఓ చట్రం పరిధిలో కూడా శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధి చేసుకుని, వాటిని పారిశ్రామిక రంగంతో అనుసంధానించుకుని సామ్రాజ్యవాద దేశాలు ఊహించినదానికన్నా వేగంగా, శీఘ్రంగా అంతర్జాతీయ వాణిజ్యంలో పై మెట్టుకు ఎదగడానికి వీలుగా రాజ్యం జోక్యం చేసుకునేందుకు అవకాశం ఉన్నది. సాంకేతిక అభివృద్ధి సాధించడానికి మానవ వనరులు, విజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి రాజ్యం ప్రయత్నపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా పెట్టుబడులు పెట్టడానికి, టెక్ రంగానికి రక్షణలు కల్పించడానికి, రాజ్యం ఏ మేరకు సిద్ధపడితే ఆ మేరకు సానుకూల ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుంది. డబ్ల్యుటిఓ లో ఉన్న సంక్లిష్టతలు, ముఖ్యంగా మేధో హక్కుల విషయంలో ఉన్న అవాంతరాలన్నింటినీ అధిగమించి భారతదేశం ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలిచిందన్న అంశాన్ని మనం ఇక్కడ గుర్తుచేసుకోవాలి. చాలా వరకు మన ఫార్మా రంగం చైనా దిగుమతుల మీదే ఆధారపడి ఉన్నది. ఎలక్ట్రానిక్స్ రంగంలో కూడా మన దృష్టి మసకబారిపోయింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు–దక్షిణ కొరియా, చైనాలు సహా– సి.డాట్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్పిడి చేసుకుని సాంకేతిక రంగంలో శీఘ్రగతిన అభివృద్ధి చెందేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. కానీ మన పాలకులు సాఫ్ట్‌వేర్ రంగం మీద ఆధారపడితే చాలు, త్వరితగతిన అభివృద్ధి చెందుతాం అని సరిపెట్టుకున్నారు తప్పితే ఏకకాలంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాలను అభివృద్ధి చేసుకోవచ్చన్న ఆలోచన చెయ్యలేదు.

# నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం

**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 3:మిర్యాలగూడ మండలం స్థానిక రైతు వేదిక నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు పంపిణీ చేస్తున్న కేఎన్ఎం 1638 వరి విత్తనాలను మినికిట్ రూపంలో పంపిణి కార్యక్రమంలో 48 వరి విత్తనాలు ప్యాకెట్లు 24 పెసర ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు పండించి తమ గ్రామాలలోనే రైతులకు తక్కువ ధరలకు విత్తనాలను ఇచ్చి గ్రామ గ్రామాలలో నాణ్యమైన విత్తనాలు రైతులే పంటలుగా వేసి మిగతా రైతులకు విత్తనాలుగా ఇస్తే విత్తన నాణ్యత పెరిగి రైతులకు 10 నుంచి 15 శాతం దిగుబడి అధికంగా వస్తుందని అందువల్ల నకిలీ విత్తనాలను అరికట్టవచ్చని సూచించారు. పంట రోగాల భారీ నుంచి తప్పించుకొని రైతులకు అధిక అధిక లాభాలు వస్తాయని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటిస్తూ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు వస్తాయని రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల నేలలోని భూసారం తగ్గి పంటలు రోగాల బారిన పడతాయని కావున రైతు సోదరులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి కలియాదున్నడం వల్ల నెలలోసారం పెరిగి అదిగదిగుబడులు పొందవచ్చని సూచించారు. తొలకరి వర్షాలు మొదలయ్యాయని జూన్ 12 తారీఖున ఏరువాక కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలలో రైతు సోదరులు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి,ఏడీఏ ఇంచార్జ్ సైదా నాయక్ ఏ ఈ ఓ లు షఫీ రమేష్ గోపి బిందు అఫ్రిన్ రైతులు గాయ ఉపేందర్ రెడ్డి పోలగాలి వెంకటేష్ సారధి శంకర్ రెడ్డి గుండు నరేందర్ ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ జిందా మాజీ ఎంపీటీసీ ధర్మాన్నయ్య సూర్య నాయక్ రైతులు చెల్లా రెడ్డి శ్రీనివాస్ తదితర రైతులు పాల్గొన్నారు.

# మణుగూరు సి ఐ నాగబాబు ని కలిసిన నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు



పినపాక, జూన్ 03 (తెలంగాణ పత్రిక): మణుగూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగబాబు ని నేతాజీ వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి సాలువతో సత్కరించి నేతాజీ బొమ్మతో కూడిన మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరు లో మంచి కార్యక్రమాలు చేస్తుంది అని,నేతాజీ గ్రౌండ్ లో కనీస సౌకర్యాలు ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ వంటి వాటి కోసం కృషి చేస్తున్నారని అభినందించారు. మీరు చేసే మంచి కార్యక్రమాలకు పోలీసు తరుపున మా వంతు సహాయ సహకారాలు వుంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సామ శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, కోశాధికారి వడ్డాణం రమేష్,జాయింట్ సెక్రటరీ దేశబోయిన తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రణాళిక బద్ధంగా భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి, జూన్03 ( తెలంగాణ పత్రిక) : మంథని పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అవసరమైన భూమిని ప్రణాళిక బద్ధంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమంథని ప్రాంతంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగులురు శివారు వద్ద మంథని లో రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపట్టే శ్రీపాద మార్గ్ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అనువైన భూములు, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాల భూమి, మంథని పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం అనుకూలంగా ఉన్న భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ మంథని పట్టణంలో శ్రీపాద మార్గ్, బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి అనువైన భూమి రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటనే మార్కింగ్ చేయాలని, ఆర్%ఉ%బీ మార్కింగ్ ప్రకారం రెవెన్యూ అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. బైపాస్ రోడ్ నిర్మాణానికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు 10ఏ మినహాయింపు సాధించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అంగులూరు శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న 70 ఎకరాలు సేకరణ కోసం ఎంజాయ్మెంట్ సర్వే ప్రారంభించాలని, పరిశ్రమల జోనల్ మేనేజర్ నుంచి మినహాయింపు తెచ్చుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంథని పట్టణంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సర్వేయర్లకు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ పనులను ప్రణాళిక బద్ధంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను పరిశీలించిన తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి



వెల్దుర్తి,జూన్,03 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలపై దరఖాస్తులు అందజేయాలని రైతులకు సూచించారు. రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తహసిల్దార్ బాల లక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతు అయి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి గాలింపు చర్యలు చెప్పట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈరోజు చనిపోయిన విద్యార్థుల భౌతిక కాయలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందిం చిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థులు చనిపోవడం చాల బాధాకరం అని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకులను కొలిపోయావాదం విద్యార్థుల తల్లితండ్రులకు తీరని లోటు అన్నారు. విషయం తెలియగానే తాను తీవ్ర మనస్థాపానికి గురి అయినట్టు ఎమ్మెల్యే గారు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్ల కలెక్టర్ కి తెలిపారు. ప్రభుత్వం నుండి సహాయం వారి కుటుంబాలకు అందేలా చూస్తాము జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యకరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన లబ్ధిదారులు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 03)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరేం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు శ్రీ మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకు ఈరోజు. కోరేం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసిన లబ్ధిదారులుకాంగ్రెస్ నాయకులు అనంతరం. నూతనంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో భాగంగా బోయినిపల్లి మండలం దుంద్రపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

# నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 3కథలాపూర్ మండలంలోని రైతు వేదిక వద్ద తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అలాగే ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం, గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇద్దరూ రైతులకి వరి రకం జేజిఎల్ 24423 10 కేజీల బ్యాగు అలాగే ఒక రైతుకి పెసర ఎం జి జి 295 రకం 5 కేజీలు చొప్పున మొత్తం 57 బ్యాగులను కథలాపూర్ రైతు వేదికలో పంపిణీ చేయడం జరిగింది ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు తక్కువ ధరకే అందజేయాలి ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తి పై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడతాయి ఈ పథకం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామంలో విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయంముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కథలాపూర్ చైర్మన్ నారాయణరెడ్డి అలాగే వైస్ చైర్మన్ శిరీష ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త పద్మజ ,మండల వ్యవసాయ అధికారి యోగితా , ఎఈవోలు శేఖర్ హరీష్, సంధ్యారాణి,సుష్మ శ్రీ, మౌనిక, విత్తన ఉత్పత్తి చేసే రైతులు పాల్గొన్నారు

# రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిని కలిసిన గాదె పృథ్వీ

స్టేషన్ ఘనపూర్ జూన్ 3 (తెలంగాణ పత్రిక) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అప్పీలేట్ అథారిటి సభ్యులుగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గాదె దయాకర్ ను నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం వారి నివాసంలో జనసేన పార్టీ స్టేషన్ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల నుండి వచ్చి రాజకీయంగా ఎన్నో అవరోధలు అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ ఎంతో మంది విద్యార్థులకు యువతకు ప్రొఫెసర్ గాదె దయాకర్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఎన్నో పోరాటల్లో ముందుండి నడిపించిన విద్యావంతులైన ప్రొఫెసర్ దయాకర్ లాంటి వారిని గుర్తించి ఉన్నత స్థానం కల్పిస్తే పారదర్శకంగా పదవికి వన్నె తెచ్చేలా పని చేస్తారని పృధ్వి అన్నారు.



## బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులు

# అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– జూన్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ఎదల్లాపెల్లి గ్రామానికి చెందిన, బొమ్మరబోయిన సారయ్య, కడుదుల సతీష్, ఎంచగూడెం గ్రామానికి చెందిన, సంగి అనిల్, ముస్మి గ్రామానికి చెందిన లూనావత్ పరమేష్ లను బాధితులు. వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులో చేరి, అప్పులపాలై ఆర్థికం గా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సీతక్క బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరి ఇప్పించారు. అట్టి చెక్కులను మంగళవారం రోజు కొత్తగూడెం మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో, సంబంధిత బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఆర్థిక కష్టాల్లో మమ్మల్ని ఆదుకున్న మంత్రి సీతక్క కు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, ఉపాధ్యక్షుడు కర్ర జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ఫ రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ వల్లెపు రంజిత్, మండల నాయకులు సోలం వెంకన్న , తేజవత్ దేశ్య నాయక్, తోలెం అనంతరావు, శిర బోయిన కళ్యాణ్, బానోత్ దేవేందర్, వెలుదండి వేణు, యాదగిరి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కల్తీ విత్తనాల బెడద లేకుండా, ఎవరికివారు విత్తనాలు తయారు చేసుకునే విధంగా ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు పంపిణీ :శాస్త్రవేత్త లక్ష్మీ ప్రసన్న



వెల్దుర్తి,జూన్,03 (తెలంగాణ పత్రిక):రైతులకు కల్తీ విత్తనాల బెడద లేకుండా, ఎవరికివారు విత్తనాలు తయారు చేసుకునే విధంగా ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త బి లక్ష్మీ ప్రసన్న తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంలో రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు పంపిణీ చేశారు. గ్రామానికి కొంతమంది రైతులను ఎంపిక చేసి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రాబోకాలంలో రైతులు స్వతహాగా విత్తనాలు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఝాన్సీ, ఎఈఓ ముజీద్, ఉత్తంకుమార్, సాయికిరణ్, రేవతి తదితరులు పాల్గొన్నారు

## వి. వి రావుపేట్ గ్రామం లో భూ భారతి సభలో పాల్గొన్న ఎమ్మార్వో రమేష్ గౌడ్



మల్లాపూర్ జూన్ 03 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని వేంపల్లి వెంకటరావుపేట లో నూతన రెవెన్యూ చట్టం భూ భారతి సదస్సులలో పాల్గొన్న ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ఏ చిన్న, భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూ భారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాడం జరిగిందన్నారు. నేటి నుంచి 13 వ తేదీ వరకు మల్లాపూర్ మండలలోని ప్రజల వద్దకే రెవెన్యూ నినాదం'తో సదస్సులు నిర్వహిస్తాం అన్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడుఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారమన్నారు. అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్తమన్నారు. భూ సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిష్కరిస్తామనిఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారిస్తమన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, జూన్ 3 (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగ గోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యలు కోసం ఇబ్బంది పడుతున్న రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్య నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కార్మికులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలకు చేపిస్తూ అట్లాగే మళ్లీ దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె తెలిపారు. కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే పట్టణం బాగుంటుందని కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆమె తెలియజేయడం జరిగినది. మాజీ మున్సి మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయలక్ష్మి మాట్లాడుతూ, కార్మికులకు మున్సిపల్ పరిధిలో సేవలు బాగానే చేస్తున్నామని ఎప్పుడు కూడా కార్మికులకు మేము ద్రోహం చేసే విధంగా పనిచేయడం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రసాద్ చవాన్ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి:జిల్లా కలెక్టర్

## సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి ,జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బక్రీద్ పండుగను శాంతియుతంగా,మత సామరస్యంతో జరుపుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు.మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 7న బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ , పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా,మున్సిపల్ కమీషనర్స్ ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ విక్టర్ తో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం జరిగింది.బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం మరియు , బందోబస్తు నిర్వహణ ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారుసోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి ఆర్డీవో వీణ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు

## - పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్ -500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 5 లీటర్ల గుడుంబా పట్టివేత, ఒకరిపై కేసు నమోదు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 03 ( తెలంగాణ పత్రిక ) :గుడుంబా రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్ అన్నారు. సారా తయారు చేసినా, అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఓదెల మండలంలోని కొలనూరు గ్రామం లో పక్క సమాచారం తో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ భర్త పేరు సదయ్య వయసు 40 సంవత్సరాలు కులం వడ్డెర కొలనూరు గ్రామం అనే ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గుండుంబా తయారీ, అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవన్నారు.నాటుసారా వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. నల్ల బెల్లం, పట్టిక అమ్మినా,తరలించినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం



అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ రాములు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి



మెట్టుపల్లి, జూన్, 03, ( తెలంగాణ పత్రిక ). మెట్ పల్లి మండలం బండలింగాపూర్, జగ్గాసాగర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ మెంబర్లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం అన్నారు. అందులో భాగంగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో అధికారంలో ఉండి కనీసం గ్రామానికి 10 ఇండ్లను కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల వ్యవధిలోనే సుమారు ఒక గ్రామానికి జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగింది. అలాగే పేదవారు కూడా సన్న బియ్యం తో కడుపునిండా తినాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ కార్డుదారులందరికీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే ధాన్యం కొనుగోలులో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానం

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 03 ( తెలంగాణ పత్రిక) పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్. కె గార్డెన్స్ లో స్థానిక ఎమ్మెల్యే విజయరమణ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పత్రికా సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు 329 కేంద్రలను ప్రారంభించగా ఇప్పటి వరకు 328 కేంద్రాలల్లో వడ్ల కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. మొత్తం 3,96,805.664 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని అందులో దొడ్డురకం వడ్లు 3,19,717.124 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయగా సన్నరకం వడ్లు 77,088.540 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లా వ్యాప్తంగా రాష్ట ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 58603 మంది రైతులకు అమ్మిన ధాన్యం విలువ ? 915.98 కోట్ల రూపాయలకు గాను ఇప్పటి వరకు రైతులకు ?855.02 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలల్లో కాంగ్రెస్ సర్కార్ జమ చేయడం జరిగిందని మొత్తానికి 93% చెల్లింపులు జరిగింది. దానితో పాటు జిల్లా వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ ?38.54 కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 178 వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా అన్ని కేంద్రాలలో కొనుగోలు పక్రియ పూర్తి చేసుకొని మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 2,16,982.660 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని అందులో దొడ్డురకం వడ్లు 1,54,654.960 మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయగా సన్నరకం వడ్లు 62,327.700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 31,869 మంది రైతులు అమ్మకాలు జరిపిన విలువ ?501.66 కోట్ల రూపాయలు అయితే ఇప్పటి వరకు ?462.75 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలల్లో



జమ చేయడం జరిగింది మొత్తంగా 92% చెల్లించడం గర్వకారణం అని అలాగే పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ ?31.16కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలల్లో జమ చేయడం జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 -2023 సీజన్లో రైతులకు చెల్లించిన డబ్బులు ఇదే సమయానికి 24% మాత్రమే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి జిల్లాలో దాన్యం కొనుగోలులో వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తూ 93 శాతం చెల్లింపులు పూర్తి చేసామన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాల ద్వారా కొనుగోలు పూర్తి చేశాం అని గుర్తు చేశారు. రైతులను రాజు చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కొంత మంది బి.ఆర్.ఎస్, బీజేపీ పార్టీ నాయకులు వ్యవసాయం అంటే తెలియని వారు కూడా రైతుల విషయంపై మాట్లాడడం చూస్తుంటే విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతుల ఇచిన మాట ప్రకారం అకాల వర్షాలతో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో నాతో పాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు ఎప్పటికి అప్పుడు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది.

## మానసిక వికలాంగులకు చేయుత



పినపాక,, జూన్ 03 ( తెలంగాణ పత్రిక)పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీలోని లో గల పోలిశెట్టి రాంబాబు కుమారుడు లిఖిత సాయి పుట్టినరోజు సందర్భంగా అదే గ్రామంలో గల పూస.సత్యం మరియు వరమ్మా దంపతుల కుమార్తెలుస్వరూప,సుమలతలకు మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం అలాగే కూరగాయలు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ తోలెం.శ్రీను గారు మాట్లాడుతూ పోలిశెట్టి రాంబాబు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా పేదవాళ్లకు అందజేయడం చాలా అభినందించదగ్గ విషయమని ఇలాంటి మంచి పనులకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు అలాగే ఈ కార్యక్రమంలో గణపతి రావు, కోటి, ఆది, సతీష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ బడులు నిలపాలి చదువులో అంతరాలు పోవాలనే కార్యక్రమం




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 03) రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులు నిలబడాలి చదువులో అంతరాలు పోవాలి. అనే నినాదంతో మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అధ్యక్షుతన నిర్వహిస్తున్న ప్రచార జాత సిరిసిల్ల పట్టణానికి వచ్చిన సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు సి. రామ రాజు జిల్లా అధ్యక్షులు శిలివేరి సంపత్ కుమార్, పాల్గొని మద్దతు తెలపడం జరిగింది.

## పూడూరు గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం

కొడిమ్యాల జూన్ 03.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం పూడూరు గ్రామము మున్నూరు కాపు కులస్తులకు కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 120 మంది రోగులకు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అజయ్ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ..మున్నూరు కాపు కులస్తులతో పాటు గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. మున్నూరు కాపు సంఘం అద్యక్షులు ముస్కే శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు నర్సయ్య , మధు, బ్రహ్మచారి , ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేశ్ పాల్గొన్నారు.



## అగ్రికల్చర్ ల్యాండ్ పేరిట16 ఎకరాల అక్రమ వెంచర్ కు 500 లారీల మట్టి తోలకాలు.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 3 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..పాల్వంచ,గత రెండు రోజుల నుండి అక్రమ మట్టి తవ్వకాలు పట్టించుకొని స్థానిక అధికారులు.. సామాన్యుడికి ఒక నీతి కబ్జా దారులకు(తిమింగలంకు)ఒక నితినా అని పాల్వంచ పురప్రముఖులు అనుకుంటున్నారు.పాత పాల్వంచ చింతల చెరువు నుండి పాలకోయ తండా లో ఓ అక్రమ వెంచర్కు 500 లారీల మట్టి తోలకాలు ఈ తొలకాలు వెనక రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు కొంతమంది ప్రజాప్రతి నిధుల అండదండలతో జరుగుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. అగ్రికల్చర్ పట్టాన్ని అడ్డం పెట్టుకొని మట్టి తోలకాలు జరుపుతున్నారు.కలెక్టర్ సారు జర చూడండి. ప్రజలు వేడుకుంటున్నారు.

## మందమర్రి మున్సిపాలిటీలో అధికార ప్రతిపక్ష పార్టీ ల ఫ్లెక్సీల లొల్లి.






మందమర్రి టౌన్ జూన్ 3 (తెలంగాణ పత్రిక) మందమర్రి మున్సిపాలిటీ సిబ్బంది మందమర్రి పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాకు ట్రాక్టర్ తో వచ్చి బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీల తొలగింపుకు ప్రయత్నం చేయగా అక్కడికి హుటాహుటిన చేరుకున్న భారత రాష్ట్ర సమితి నేతలు. బి ఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు కూడా తొలగించాలని మందమర్రి పాత బస్టాండ్ లో ప్రతిపక్ష పార్టీ నేతల డిమాండ్ చేశారు

## గెస్ట్ పద్ధతిలో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తులు



మునగాల – ప్రతినిధి, జూన్ 3, (తెలంగాణ పత్రిక):మునగాల మండల కస్తూరిబా గాంధీ జూనియర్ కాలేజీ లో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటన తెలియజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసి, బైపిసి గ్రూప్ లకు బోధించుటకు అతిధి పద్ధతిలో ఉపాధ్యాయుల భర్తీకి అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బిఎడ్, ఎంఎస్సీ అర్హత కలిగి వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు, మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటని, జువాలజి బోధించుటకు నేటినుంచి ఈ నెల 7 వరకు కాలేజీ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## గట్లమల్యాలలో హరీశ్ రావు జన్మదిన వేడుకలు

నంగునూరు జూన్ 3 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి రేణుక వేణుగోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వేణుగోపాలాచారి మాట్లాడుతూ హరీశ్ రావు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడని, ప్రజల మనిషి అయిన హరీశ్ రావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ వేడుకల్లో భాగంగా గట్లమల్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీర్యానాయక్, ప్రకాష్ రెడ్డి, మంగళారపు తిరుపతి, ఎర్ర బాబు, రంగు వెంకన్న, మాధవ రెడ్డి, జయ రాములు, పరుశరాములు, ఓజోలు, తిరుపతి, రాములు, కొంపల్లి శ్రీను, చింటూ గౌడ్, రజినీకాంత్, గజ్వేల్లి పరమేశ్వర్, జక్కుల సాయి, అనిల్, వెంకటేష్, సాగర్, అశోక్ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### - రక్తదాన శిబిరాల నిర్వహణ- కేక్ కట్ చేసి హరీశ్ రావు జన్మదిన వేడుక లు





నంగునూరు, జూన్ 3 (తెలంగాణ పత్రిక): మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆయనతో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఇష్టదైవమైన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లిలోని సెంటిమెంట్ ఆలయమైన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంగునూరు మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ప్రత్యేక అర్చనలు చేశారు. ప్రజల ఆశీస్సులు, ఆయురారోగ్యాలతో హరీశ రావు నిండు నూరేళ్లు జీవించి, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ముందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నంగునూరు మండలం అభివృద్ధికి హరీశ్ రావు చేసిన కృషిని కొనియాడారు. హరీశ్ రావు నాయకత్వంలో నంగునూరు మండలం అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని, సాగునీటి వసతుల నుండి రహదారుల నిర్మాణం వరకు ప్రజల సంక్షేమం వరకు ఆయన చేసిన కృషి అపారమైనదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నంగునూరుకు సాగునీరు అందించడంలో హరీష్ రావు ముఖ్య పాత్ర పోషించారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. ఆయన జన్మదినం తమకు పండుగతో సమానమని చెప్పారు. పేదల పక్షపాతిగా అభివృద్ధి ప్రదాతగా హరీశ్ రావు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. కేసీఆర్ అడుగు జాడల్లో హరీశ్ రావు తెలంగాణ నేలపై వెలిగిన తార అని, ప్రజా సేవలో నిత్యం ముందుండి అభివృద్ధికి బాటలు వేసే నాయకుడని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య దువ్వల మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కూతురు రాజిరెడ్డి, నిమ్మ శ్రీనివాసరెడ్డి, సిరికొండ మణిచారి, వర్దోలు వేణు చక్రవర్తి, చౌదుచర్ల జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జన్మదిన సందర్భంగా గ్రామస్తులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు కత్తుల జనార్ధన రెడ్డి, బెదురు తిరుపతి, బండి మల్లేశం, చిలుకల తిరుపతిరెడ్డి, బెదురు మల్లేశం, వంగర మల్లారెడ్డి, గంపల శ్రీనివాసరెడ్డి, పులగూర్ల కనకా రెడ్డి, గజ్జల సతీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి, తన్నీరు హరీశ్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, రాంపూర్ గ్రామంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారితో కలిసి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొల రమేశ్ గౌడ్, కరెడ్ల లక్ష్మారెడ్డి, గోవిందారం రాజు, ఆరుట్ల సూర్య కాంత రెడ్డి, నాంపల్లి వెంకటేశ్, ఎం.డి.గఫూర్, ముద్ర బోయిన మహేష్ , బొల్లు తిరుపతి, మల్లారెడ్డి, ఎల్లయ్య, కరుణాకర్, మహేష్ గౌడ్, రాకేశ్ రెడ్డి, మోటం శ్రీనివాస్, ఆరుట్ల శివకుమార్ రెడ్డి, అక్కోజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దెడలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

### శంభూ దేవాలయంలో ప్రత్యేక పూజలు, పాల్గొన్న బిఆర్ఎస్ శ్రేణులు



కొండపాక, జూన్ 03,(తెలంగాణ పత్రిక):మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో దుద్దెడ శంభు దేవాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె కుమార్, మాజీ ఎంపీపీ కనకయ్య, గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్, ర్యాగల దుర్గయ్య, దుద్దెడ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు చిలుముల రామ్మోహన్, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు సీనియర్ నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, దోమల ఎల్లం, గురజాడ బాలాజీ, గోనె శ్రీనివాస్, అంబటి భానుచందర్, పబ్బోజు భాస్కర్, ఏమల్ల రాజిరెడ్డి, గొట్టే ఐలయ్య, గుండెల్లి ఆంజనేయులు, బొద్దుల తిరుపతి, నీల వెంకటేష్, కరుణాకర్ రెడ్డి, పిడిశెట్టి శ్రీనివాస్, చిట్కుల సురేందర్ రెడ్డి, ఎలుక రాజిరెడ్డి, కానుగంటి రాజిరెడ్డి, సెల్లపురం కనకయ్య, దున్న సాయిలు, పిండి పవన్, రాముల భాను, గీరాయిపల్లి నరసింహారెడ్డి, సింగాటం రాములు, దోష నర్సింలు, మల్లమారి రవీందర్, కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, సున్నం భాస్కర్, కూరెళ్ళ భూపాల్ రెడ్డి, కోడెల మల్లేశం, వాసరి తిరుపతి, కోడెల యాదగిరి, కోడెల రవి ,నలగాం శ్రీకాంత్, పెరుగు అంజయ్య, నరిగొప్పుల లింగం, దొమ్మాట చంద్రశేఖర్, లడే ముత్యం, ముత్యాల కనకయ్య, ముత్యాల విష్ణు, దూస భాస్కర్, తాళ్లపల్లి కిరణ్, ఆకుల ప్రదీప్, నమ్మకపల్లి మల్లేశం, మజారుద్దీన్, మర్పడగ నరసింహారెడ్డి, కుసుంబ శేఖర్, పల్లె యాదగిరి, మిద్దె భాను గౌడ్, తిరుపతి శ్రీనివాస్ ముదిరాజ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, వెలికట్ట వంశీ, చిక్కుడు భాను, పల్లె బాబు, కెమ్మసారం శ్యామ్, గాదగోని రాకేష్, గుర్రాల రాజు, బసవరాజు నవీన్ చందు, కెమ్మసారం సంతోష్, చిక్కుడు సాయి కిరణ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్ , బదనాపురం శేఖర్, ఉణుగూరు జైపాల్, ప్రసాద్, పుట్ట చంద్రం, తిరుపతి నర్సింలు తోపాటు నాయకులు కార్యకర్తలు వందలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## హస్తాల్ పూర్ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించిన అధికారులు

వెల్దుర్తి,జూన్,03 (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలం హస్తాల్పూర్ గ్రామంలో తాగునీటి సమస్యపై పత్రికల్లో వచ్చిన వార్తలకు అధికారులు స్పందించారు. పది రోజులుగా తమ గ్రామానికి తాగునీరు రావడం లేదంటూ గ్రామస్తులు ధర్నా చేపట్టగా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సంపత్, డిప్యూటీ ఈ శ్రీనివాస్, డిఈ ప్రవీణ్ గ్రామాన్ని సందర్శించారు. పలు కాలనీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో 65 వేల రూపాయలు నిధులు అందజేయడంతో మోటర్ ఏర్పాటు చేసి తాత్కాలికంగా తాగునీరు సరఫరా చేస్తున్నారు. తమ సమస్య పరిష్కరించిన ఆవుల రాజిరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటికల:పర్లపల్లి నాగరాజు

హుజూరాబాద్ జూన్ 03 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూబీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంతో, మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు దశాబ్ద కాలం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వమే అందజేయడం జరిగింది అని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఈ హుజురాబాద్ నియోజకవర్గానికి ఇవ్వలేదని ఏద్దెవా చేశారు. నేడు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు చేసేటువంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని,అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో



విడతలో న్యాయం జరుగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రజల ఆశీర్వాదాలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు ఉపాధ్యక్షులు బోలవేనా శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెబర్స్ గుర్రపు సంపత్ రెడ్డి, వేల్పుల మేఘన, పర్లపెల్లి స్వప్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ జ్ఞాన సరస్వతి మాత ఆలయ 7వ వార్షికోత్సవంలో భాగస్తులవ్వండి

### - బ్రహ్మశ్రీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం ఆచార్యులు సోమలక్ష్మి దంపతులు





ధర్మసాగర్ జూన్ 3 (తెలంగాణ పత్రిక): ధర్మసాగర్ మండలం రాయ గూడెం గ్రామంలో బ్రహ్మశ్రీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం ఆచార్యులు సోమ లక్ష్మి దంపతులచే నిర్మించబడి 2 వ బాసర క్షేత్రంగా ప్రసిద్ధికెక్కినటువంటి శ్రీ జ్ఞాన సరస్వతీ మాత ఆలయ 7 వ వార్షికోత్సవం జూన్ నెల 5వ తేదీ న నిర్వహించనున్నట్లు బ్రహ్మ శ్రీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తేదీఉదయం శ్రీ జ్ఞాన సరస్వతి మాతకు విశేష అభిషేకాదులు మహా పూజ శాంతిపూర్వక హవనాధులు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని భక్త గ్రేసరులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ జ్ఞాన సరస్వతి మాత కృపా కటాక్షాలకు పాత్రులు అవ్వాలని ఆహ్వానం పలుకుతూ విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ డాక్టర్ చెన్న కిష్టయ్య ను సన్మానించిన లయన్స్ క్లబ్ గవర్నర్



తుర్కపల్లి, జూన్ 3 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య , మీర్పేట్ ఎమ్మెస్ రెడ్డి లయన్ క్లబ్ ఐ హాస్పిటల్ అడ్వైజర్ గుడి గంటల రాములు లు చేస్తున్న సేవలను గుర్తించి 320 సి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ వి కృష్ణ ప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



కొడిమ్యాల, జూన్ 03. (తెలంగాణ పత్రిక):జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన యువకులు 30 మంది చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందిస్తున్న ప్రజారంజక పాలనకు అభివృద్ధి పనులకు ఆకర్షితులై మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువకులకు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

## ఉచిత ప్రయాణంతో ఆటోవాలా అభిమానం

నంగునూరు, జూన్ 3 (తెలంగాణ పత్రిక):మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జన్మదిన వేడుకలను ఓ ఆటోవాలా వినూత్నంగా జరిపారు. తన ఆటోలో ప్రయాణికులకు రోజంతా ఉచిత ప్రయాణం కల్పించి హరీశ్ రావు పై తన అభిమానం చాటుకున్నాడు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లికి చెందిన ఆటో కార్మికుడు అయిలయ్య ప్రతిరోజు కొండంరాజు పల్లి నుంచి సిద్దిపేటకు ఆటో నడిపి జీవనం సాగిస్తాడు. మంగళవారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు జన్మదిన పురస్కరించుకొని రోజంతా కొండం రాజు పల్లి నుంచి సిద్దిపేట వరకు తన ఆటోలో ప్రయాణికులను సిద్దిపేటకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించాడు. ఉచిత ప్రయాణం కల్పించి మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఉన్న ప్రేమను చాటుకున్నాడు.



# గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలి



ఆసిఫాబాద్, జూన్ 03( తెలంగాణ పత్రిక) ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి ఎం ధర్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలోని ఐదవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు గల అనాధ బాలలు మధ్యలో బడి మానివేసిన విద్యార్థులు బిపిఎల్ కుటుంబాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# యోగదినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో 'యోగ వాక్'




కామారెడ్డి, జూన్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం "యోగ వాక్" నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీణ జెండా ఊపి యోగా వాక్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %–% "యోగ ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది. ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉంది, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉంది" అని తెలిపారు. ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. నహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగు, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో యోగ జాగ్రత్తలు, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది

# ఈనెల 8న హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో రన్నర్ క్రీడా పోటీలు



కామారెడ్డి , జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి జిల్లా వారు తెలియజేయునది ఏమనగా సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు ఆధ్వర్యంలో ఈ నెల 8న నెక్లెస్ రోడ్, హైదరాబాద్ లో 3 కిలోమీటర్స్ 5 కిలోమీటర్స్ %ఠ% 21 కిలోమీటర్స్ పరుగు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పరుగు పోటీలు ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడంలో మరియు అథ్లెట్లు మరియు పౌరులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రోత్సహించడానికి సహాయపడుతుంది అని తెలియజేశారు. ఇట్టి తెలంగాణా రన్నర్లు –2025 లో ఆసక్తి గల క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేయగలరు అని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరముల కొరకు సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు వారి యొక్క ఫోన్ నంబర్ : 9849493010 ను సంప్రదించగ రని తెలిపారు

# పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 3జగిత్యాల పట్టణ రెండవ వార్డు, పదిహేడవ వార్డులకు సంబంధించి టి యు ఎఫ్ ఐ డి సి ఫేస్ 1 లో భాగంగా ఇరవై అయిదు లక్షల నిధులతో బీటీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్,తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా వంద రోజుల పట్టణ ప్రణాళిక అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ .మున్సిపల్ కౌన్సిలర్ లు,నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూసమస్యలకు సత్వర పరిష్కారం

**- ముంజంపల్లి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ టౌన్,జూన్3(తెలంగాణ పత్రికధరణి వల్ల ఎదురైన భూసమస్యలను భూభారతి చట్టంతోపరిష్కారమవుతాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భూభారతిపై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి వల్ల రైతులు, భూ యజమానులు లేని సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందని, అనేక రకాలుగా మోసాలకు గురయ్యారన్నారు. పదేళ్లుగా ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మేధోమధనం చేసి భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. భూ భారతి వల్ల రైతులకు, భూ యజమానులకు మేలు జరుగుతుందే తప్ప భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. భూభారతితో అక్రమాలకు అవకాశం ఎంతమాత్రం లేదని, అధికారులెవరైనా ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవె న్యూ చట్టం తయారుచేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారుచేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు. ఈ సదస్సులో మానకొండూర్ మండల తహసీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లి ఓడెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మీస సత్యనారాయణ, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి దూలం దేవేంద్ర, కవిత, వందన, కొండ్ర సురేశ్,కొండ్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్ మడుపు ప్రేమ్ కుమార్, వాలఅంజిత్‌రావు,గొల్లెనకొమురయ్య,బొల్లమురళీధర్,నరేశ్,మప ాముడ్,అజహర్,లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్.బాపు రావు, కనకం కుమార్, గుడాల మహేందర్, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, లక్ష్మారెడ్డి, రా, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ సివిల్ స్కోర్ కు సంబంధం లేకుండా రాజీవ్ యువ వికాస్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు ఇవ్వాలి

**- సిపిఐ పార్టీ డిమాండ్.**





పోతంగల్ తెలంగాణ పత్రిక జూన్ 3. పోతంగల్ మండలంలోని హంగార్గఫారంలో ఏ.విటల్ గౌడ్ అధ్యక్షతన సీపీఐ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ.... దోపిడి పీడన ఉన్నంతవరకు ఎర్రజెండాలు రెపరెపలాడుతాయని మహాసభలో వారు పేర్కొన్నారు. ఈ దేశంలో దోపిడీ పీడన వ్యవస్థ ఉన్నంతకాలం వామపక్షాన్ని అంతం చేయడం ఎవరికి సాధ్యపడదని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని, వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు. వారు ఏ ఆశయ సాధన కోసం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కాలం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమస్యలు నిర్మూలించండి అని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి హితవు చెప్పారు. కార్మికులు,కర్షకులు పీడిత తాడిత ప్రజానీకానికి కమ్యూనిస్టు పార్టీ అండగా పోరాటాలు చేస్తుందని 100 సంవత్సరాలు దాటి అమరులు అందించిన ఆశయ సాధన కొరకై పోరాటాలు చేస్తూనే ఉంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను, రాజీవ్ యువ వికాస్ కు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ బ్యాంక్ సివిల్ స్కోర్ కు సంబంధం లేకుండా అమలు చేయకపోతే ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో అనవసరపు అడ్డగోలు కొరీలు పెట్టి దాటవేయడం మంచిది కాదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోతంగల్ నూతన సిపిఐ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి కొట్టే.ప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు కపిల్, ఎస్.కె సోయల్, లక్ష్మణ్, మనోహర్, వీరేశం,సతీష్ లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

**- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్.**
**- హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు 1,65,000 రూపాయలు చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన రాథోడ్ గణేష్ నాయక్ (1990 బ్యాచ్) తేది 04.04.2025 న అనారోగ్యం తో మరణించగా ఆయన సతీమణి, కూతురికి, కో–ఆపరేటివ్ సొసైటీ ద్వారా అందించవలసిన 1,65,000/– రూపాయల విలువ చేసే చెక్కు ను మంగళవారం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ లోని సిబ్బంది అందరూ పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ పెద్దయ్య , జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ కో–ఆర్డినేటర్ జఫరుద్దీన్, ఆర్.ఐ ఎం.టీ అంజన్న లు పాల్గొన్నారు.

# మారుపాక గ్రామంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం



వేములవాడ అర్బన్, జూన్,03, తెలంగాణ పత్రిక. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి , నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో, అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మెన్ ఆర్. రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ,ఏఎంసీ డైరెక్టర్ గణేష్ ,వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.


# సిరిసేడు పంచాయతీ నిధుల దుర్వినియోగం

**- విచారణ చేపట్టిన ఎంపిఓ...**



హుజురాబాద్ జూన్ 03 (తెలంగాణ పత్రిక)ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామపంచాయతీలో నిదుల దుర్వినియోగంపై. జవాజి అనిల్, జిల్లా పంచాయతీ అధికారి గారికి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట ఎంపీ ఓను విచారణ జరిపించి నివేదిక అందించాలని కోరడం జరిగింది ఉన్నంత అధికారుల ఆదేశానుసారం మంగళవారం రోజున సిరిసేడు గ్రామపంచాయతీలో గతంలో విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శి అంకుష్, గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న వెంకటేశ్వర్లు, నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని విచారణలో తేలినందున పంచాయతీ రికార్డ్స్ సీజ్ చేసి జిల్లా పంచాయతీ అధికారి గారికి పూర్తి నివేదిక పంపిస్తామని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి నివేదిక ఆధారంగా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని ఎంపీ ఓ అన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 3మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని హైదరాబాద్ లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు... నేడు హరీష్ రావు జన్మదినం సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు...గతంలో మాజీ మంత్రి హరీష్ రావు సహాయ సహకారాలతో సంగారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందని గుర్తు చేశారు...సుదీర్ఘ కాలం రాజకీయంలో ఉండాలని , ప్రజా సేవ చేయాలని చింత ప్రభాకర్ ఆకాంక్షించారు...

## ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



వర్ధన్నపేట, జూన్ 3 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం చే ఉచితంగా పంపిణీ చేయబడుతున్న పాఠ్యపుస్తకాలు పర్వతగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగిందని పర్వతగిరి మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభ తేదీ కన్నా ముందే పాఠ్యపుస్తకాలు పాఠశాలలకు చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాం లు అందజేయబడుతున్నాయని, అన్ని సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది అని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సీ సీ ఓ గారె జయరాజ్, సీ ఆర్ పి లు దమిశెట్టి రజిత, భూక్యా శ్రీనివాస్, మడ్డి సుధ, బాసాని లోకేష్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలోని హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులు అందజేత

**- మొదటిసారిగా జిల్లా పోలీసు హోంగార్డు లకు ఆరోగ్య భద్రత సేవలు.**

**- జిల్లా లో 240 హోమ్ గార్డ్ లకు, వారి కుటుంబ సభ్యులకు అందనున్న లబ్ధి.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 03 : పోలీసు వ్యవస్థలో దినసరి వేతనంతో విధులు నిర్వర్తించే హోంగార్డులకు చేయూతనందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆలోచనతో.... ఆదిలాబాద్ జిల్లాలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో సభ్యులైన జిల్లా ప్రైవేటు వైద్యుల సహకారంతో జిల్లాలో మొట్టమొదటిసారిగా హోంగార్డులకు ఆరోగ్య భద్రతా కార్డులను ప్రారంభించడం జరిగింది. మంగళవారం రోజు స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేయడం జరిగింది. ఈ ఆరోగ్య భద్రత పథకం నందు జిల్లాలోని 240 హోంగార్డులకు వారి కుటుంబ సభ్యులకు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులలోని కార్పొరేట్ వైద్యం వీలైనంతవరకు రాయితీ లో లభించనుందని తెలిపారు. లబ్ధి పొందనున్న హోంగార్డులలో 40 మంది మహిళ హోంగార్డు సిబ్బంది మిగిలినవారు పురుష హోంగార్డ్ సిబ్బంది ఉన్నారు. ముఖ్యంగా ఓపి సేవలను ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన జిల్లా ప్రైవేటు ఆసుపత్రి వైద్యులకు జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హోంగార్డులకు ప్రైవేటు ఆస్పత్రుల నందు ఇకనుండి ఓపి సేవలు ఉచితంగాను మరియు ఇతర సేవలలో వీలైనంతవరకు రాయితీ అందించనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులచే, మరియు ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు, వైద్యులచే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీకి ప్రైవేటు వైద్యులు తెలియజేయడం జరిగింది. జిల్లా ఎస్పీ అభ్యర్థన మేరకు సహకరించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీసు వ్యవస్థలో హోంగార్డులు అతి తక్కువ జీతంతో నిత్యం పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉంటారని, వారు తమ ఆరోగ్యం పట్ల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రత్యేకంగా హోంగార్డుల కై ఆరోగ్య భద్రత కార్డులను ముద్రించి వాటిపై హోంగార్డు పేరు, చిరునామా తో పాటుగా వారి కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరిచి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సంతకంతో హోంగార్డు ఆరోగ్య భద్రత పత్రం ధృవీకరించబడి ఉంటుందని వాటిని ప్రైవేటు ఆసుపత్రిల యాజమాన్యం పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. హోంగార్డుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి హోంగార్డులకు ఎంతగానో ప్రయోజనం చేసిన జిల్లా ఎస్పీకి జిల్లా హోంగార్డులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, సిసి కొండ రాజు, హోంగార్డు ఆర్ ఐ ఎన్ చంద్రశేఖర్, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, హోంగార్డు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుసుంబ లింగయ్య ప్రాణ త్యాగం చిరస్మరణీయం

**- భూ పోరాట అమరుడు కుసుంబ లింగయ్య.**

**- అమరవీరుల త్యాగాలు మరువలేనివి.**

**- ఎం సి పి ఐ (యు) డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్**



నర్సంపేట జూన్ 03 (తెలంగాణ పత్రిక)దున్నేవాడికే భూమి కావాలి అనే నినాదంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమరజీవి మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో జూన్- 3-1971 లో పేద ప్రజలకు భూమి దక్కాలని అరక పట్టి దున్నుతున్న కుసుంబ లింగయ్య పై నాటి భూస్వామ్య పెట్టుబడి వర్గాలు జరిపిన దాడులలో ప్రాణాలు వదిలిన కుసుంబ లింగయ్య త్యాగం చిరస్మరణీయమని, వారి ప్రాణ త్యాగం వరంగల్ జిల్లాలో భూ పోరాట ఉద్యమాలను మరింత ఉధృతం చేసిందని ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అన్నారు. మంగళవారం రోజు దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో జరిగిన అమరజీవి తొలితరం భూ పోరాట వీరుడు కుసుంబ లింగయ్య 54వ వర్ధంతిని కామ్రేడ్ గటికే కోటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ హాజరై మాట్లాడుతూ.. అమరజీవి కుసుంబ లింగయ్య గారి ప్రాణ త్యాగంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓంకార్ గారి నాయకత్వంలో సుమారు ఒక లక్ష 67 వేల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచబడిందని, వారి పోరాట స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని, సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు దక్కేవరకు పెట్టుబడి,పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక శక్తులను ఐక్యం చేయడానికి మేధావులు యువకులు, విద్యార్థులు కలిసి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, గ్రామ మాజీ సర్పంచులు మహమ్మద్ హుస్సేన్,గీసపాక కొమరయ్య, పేరబోయిన చేరాలు, ఐలోని, పకిడే చంద్రావు, గటికే కోటేశ్వర్, ప్రభాకర్, మెరుగు సుధాకర్, కోడం అశోక్, శ్రీను, కుటుంబ సభ్యులు కుసుంబ లక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# అందించిన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి..

**- ఢిల్లీ నందు సైబర్ శిక్షణ పరీక్షలో జిల్లాకు మొదటి మూడు ర్యాంకులు.**

**- సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ వారి నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ లాబ్**

ద్వారా 15 రోజుల శిక్షణ లో పాల్గొన్న వివిధ రాష్ట్రాల పోలీస్ సిబ్బంది, జిల్లాకు చెందిన సిబ్బందికి దేశంలోనే మొదటి మూడు ర్యాంకులు..శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.లివివరాలు ప్రకారం...ఆదిలాబాద్ జిల్లాలోని పోలీసు సిబ్బందికి అధునాతన, నూతన, సాంకేతికత పరిజ్ఞానం అందజేయడం జరిగిందని దానిని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో వినియోగించుకుని ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు.దేశంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల ను అడ్డుకునేందుకు మరియు సైబర్ నేరగాలను పట్టుకునే దిశగా ఇండియన్ సైబర్ కోఆర్డినేషన్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేషనల్ సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ వారు డిజిటల్ ఇన్వెస్టిగేషన్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ అంశం నందు దేశ రాజధాని డిల్లీ లో వివిధ రాష్ట్రాలలో సైబర్ క్రైమ్ పై పనిచేసే పోలీసు సిబ్బంది చే గత నెల 19వ తారీఖు నుండి 30వ తారీఖు వరకు 15 రోజుల పాటు దేశంలోని పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీసు సిబ్బందిపి గోపికృష్ణ - రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్., ఎం ఏ రియాజ్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్.,జి త్రిశూల్ - సైబర్ ల్యాబ్ కానిస్టేబుల్. లు పాల్గొన్నారు. శిక్షణ కేంద్రం నందు ఈ ముగ్గురిని మూడు వివిధ గ్రూపుల నందు ఉంచి అందజేసిన శిక్షణలో సిటిఎఫ్ (కాప్చర్ ది ఫ్లాగ్స్) పరీక్ష నందు పరీక్షలు నిర్వహించగా, ఏం ఏ రియాస్ నాయకత్వం వహించిన బృంద దేశంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ ఆధ్వర్యంలోని బృందం రెండవ స్థానం, త్రిశూల్ ఆధ్వర్యంలోని బృందం మూడవ స్థానాన్ని సంపాదించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఆహ్వానించి, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. దేశంలోనే ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి చేసినందుకు ప్రశంసించారు. జిల్లాలో పోలీసు సిబ్బంది ప్రస్తుతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని, సైబర్ నేరగాళ్లను పట్టుకోవడానికి కృషి చేయాలని తెలిపారు . జిల్లాలో సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నూతనంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలను ప్రజలకు తెలియజేసే చైతన్య పరచాలని సూచించారు.



# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సహకారం

**-ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు**

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**





నర్సంపేట జూన్ 03 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.. నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించి పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే మా ప్రియతమ నాయకులు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన 334 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, గత 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని అభివృద్ధిని మరిచి పరిపాలించారని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విడుదలవారీగా అమలు చేస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, 5వ వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 11వ అధ్యక్షులు వడ్డే కుమార్ స్వామి, 13వ వార్డు ఇన్చార్జ్ శ్రీరామ రోజా రాణి, 13వ వార్డు అధ్యక్షులు కొల్లూరి రాజు, 18వ వార్డు అధ్యక్షులు గడ్డమీది తిరుమల్, 23వ పెద్దపల్లి శ్రీనివాస్, 24వ వార్డు అధ్యక్షులు కోల చరణ్ గౌడ్, కోల వెంకటేశ్వర్లు, దేవుండ్ల రాంబాబు, కొలువుల వెంకటేశ్వర్లు, టాకరాజు, కొప్పు అశోక్, ధోని చేరాలు, జన్ను మురళి, చింతల క్రాంతి రెడ్డి, మేడం కుమార్, నాడెం కన్నా, ఎడ్ల మధుకర్, పున్నం రాజు, మోటం రజిత, మానగాని సప్న, దూసరి కరుణాకర్, బత్తుల రవి, గద్ద అఖిల్, ఎండి సల్మా, సంగేపు తేజ, దేశి సాయి పటేల్, కోమండ్ల గణేష్, నీరటి శివ, సాంబరాతి సుమన్, దేశి సందీప్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ వేడుకలు



మల్లాపూర్ జూన్ 3 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన గిరిజన తండా వాసులు జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మర్రిపెల్లి మల్లయ్య, తండా అధ్యక్షులు ఇస్లావత్ జీవన్, ఉప అధ్యక్షులు జటోత్ రాజేష్, గిరిజన నాయకులు అంబాజీ, రాజు,తిరుపతి,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ముస్తఫానగర్ గ్రామస్తుల దాహార్తి తీర్చిన కాంగ్రెస్ సర్కార్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 3 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ప్రభుత్వ స్పెషల్ నిధుల ద్వారా మంచినీటి బోరు వేసి మోటర్ బిగించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి హాజరయ్యారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఈ గ్రామంలో తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దాహార్తి తీర్చాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నీ కోరగా వారు వెంటనే స్పందించి ఎస్డిఎఫ్ ద్వారా నిధులు మంజూరు చేసి ముస్తఫానగర్ గ్రామానికి బోరు వేసి మోటార్ బిగించి గ్రామ వాసుల తాగునీటి సమస్యను తీర్చారు అడగగానే తాగునీటి దాహార్తిని తీర్చినందుకు గ్రామస్తుల పక్షాన ప్రభుత్వానికి సహకరించిన పెద్దలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కురాజం, పార్టీ సోషల్ మీడియా శంకర్, సీనియర్ నాయకులు జంగం రాజు, బంగ్లా రాజు గౌడ్, వేషాల వెంకటి, కూడెల్లి ప్రవీణ్, శివంది వంశీ, దేశెట్టి రాజశేఖర్, శివంది సంజీవ్ శ్రీనివాస్ ,సుద్దాల మల్లయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

# కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కోరట్ల వీరన్న



(తెలంగాణ పత్రిక )జూన్3 కూసుమంచికూసుమంచి నుండి బిజెపి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పొరట్ల వీరన్న గారు మాట్లాడుతూ బిజెపి జిల్లా పార్టీ ఇచ్చిన పదవికి గౌరవిస్తూ గ్రామ పట్టణాల్లో ప్రజలకి అందుబాటులో ఉంటూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి పార్టీని మండలంలో ప్రతి గ్రామ గ్రామాన అభివృద్ధి కృషి చేస్తూ బిజెపి మండల జిల్లా నాయకులతో కలిసి మెలిసి ఉంటానని నా పదవికి న్యాయం చేస్తానని తెలిపారు మండల అధ్యక్షులు వారు చందనబోయిన పుణ్యవతి గారి ఆధ్వర్యంలో పార్టీ నీ మరింత బలోపేతం చేస్తానని తెలిపారు

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. డిచ్పల్లి మండలం సుద్దులం, దర్పల్లి మండలం గోవింద్ పల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే మెండోరా మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 32 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్



మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన



దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహశీల్దార్లు సతీష్ రెడ్డి, శాంత, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా,**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-జూన్ 03 :-నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా నేటి నుంచి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్యులు నిర్వ హించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు...మూడవ విడత కార్యక్రమం లో భాగంగా... ఇచ్చోడ మండలం లోని అడేగామ (కే) అలాగే నేరడిగొండ మండలం లోని ఆరెపల్లి లో గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఇచ్చోడా ఏం ఆర్ ఓ, నేరదిగొండ ఏం ఆర్ ఓ తో తో పాటు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మాట్లాడుతూ రైతులు ఏ చిన్న, భూ సమస్యనైనా రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు.భూ భారతి చట్టం ఏప్రిల్ 14న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాడం జరిగిందన్నారు.నేటి నుంచి 20 వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మిగిలిన అన్ని మండలాల్లో ప్రజల వద్దకే రెవెన్యూ నినాదం'తో సదస్సులు నిర్వహిస్తాం అన్నారు. అలాగే రెవెన్యూ గ్రామాలకు తహసీల్దార్ కూడిన బృందం వెల్లి ప్రజలనుంచిభూసమస్యలపైదరఖాస్తులుస్వీకరించి,పరిష్కరిస్తుందనా న్నరువచ్చిన దరఖాస్తులనుఎప్పటికప్పుడుఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ సమస్యలను అధికారులు మానవీయ కోణంలో పరిష్కరించాని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ నేరగొండ ఇచ్చోడ మండలాల ఎమ్మార్వోలతోపాటు పలువు మండలాల పాల్గొన్నారు..

# మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలం ముల్లుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే ప్రారంభం



**- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 3) దేశానికి ఒక్క మాణిక్యం వంటి పథకం భూ భారతి... దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో తిరిగి ఈ పథకం తీసుకుని వచ్చాం - ఒక్క చట్టం అమలు పరిచేటప్పుడు ముందుగా దాని విశ్లేషణ కోసం నాలుగు మండలాలు పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకున్నాం ఈ రోజు నుంచి ప్రతి రెవెన్యూ విలేజ్ లో మీ ఇంటికి వచ్చి సర్వే చేస్తారు - ఏ కార్యాలయం చుట్టూ రైతులు తిరగకుండా చేస్తున్నాం - ఈ చట్టం మీ చట్టం మాదిరిగా పని చేస్తుంది - దేశానికి ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిన విధంగానే



వచ్చే ఆగస్టు నాటికి ధరణి నుంచి విముక్తి కల్పిస్తాం - మీ సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి రాష్ట్రం లో 413 రెవెన్యూ గ్రామలలో నక్షలు లేవు- అయిదు గ్రామాలను సర్వే చేసేందుకు ఎంపిక చేసి పైలెట్ ప్రాజెక్ట్ లు అయిదు సంస్థలకు ఇచ్చాం - గత ప్రభుత్వంలో మాదిరిగా ఒక్కరికే ఇవ్వలేదు- ములుగుమాడుకు ఒక్క నక్ష తయారు చేసి ఇస్తాం రాష్ట్ర వ్యాప్తంగా భూమి లేకుండా ఉన్నట్లుగా చిత్రీకరించారు ఆ నాటి ప్రభుత్వం నేతలు - రైతు బంధు కోసం పెద్దల సహకారంతో అక్రమాలు చేశారు - ధరణి పేరుతో



అక్రమంగా ఆనాడు ఇందిరమ్మ పేరుతో పేదలకు ఇచ్చిన భూములను తారు మారు చేశారు - ప్రతి రైతుకు ఒక్క భూధార్ నెంబర్ ఇస్తాం - లైసెన్స్ సర్వేయర్ లను ఇస్తాం - ప్రతీ రెవెన్యూ విలేజ్ కి ఒక్క విఆర్ఓ ఇస్తాం - 3556 మంది నియామకం జరుగనుంది రెవెన్యూ అధికారి కాపలా దారుడుగా ఉంటారు రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో కూడా మార్పులు చేస్తున్నాం...స్లాట్ బుకింగ్ పెట్టి పారదర్శకంగా చేస్తున్నాం గత ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు ఇస్తూ కొత్త పథకాలు ఇస్తున్నాం

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 3 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ తోపాటు కాంగ్రెస్ నాయకులు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి తిరుపతి, పంచాయతీ ఈఓ లక్ష్మణ్ ఏఈ భవ్య హాజరైనారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గంభీరావుపేట మండల కేంద్రానికి 106 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టుతున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఎవరైతే అర్హులుగా ఉండి కూడా ఇండ్ల మంజూరు పట్టాలు రానివారు అధైర్య పడవద్దని వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారన్నారు ప్రతి ఒక్క అర్హుని కి లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు గత ప్రభుత్వ నాయకులు డబ్బులకు కక్కుర్తి పడి కమిషన్లు తీసుకుని డబుల్ బెడ్ రూములు ఇచ్చిందని వాక్యానించారుదానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి పార్టీలకు అతీతంగా ఇండ్ల మంజూరు జరిగిందని అన్నారు,ఈ గ్రామ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీ కృతనిచ్చేయంతో పని చేస్తుందని దీమా వ్యక్తపరిచారు,మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఏమైనా అవకతవకలు జరిగితే కచ్చితంగా వారికి ఇల్లు రద్దు చేసి నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం



అవకాశం కల్పించిందన్నారు, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు,నాడు స్వర్గీయ ఇందిరాగాంధీ గరీబీ హటావో అనే నినాదంతో కూడు గూడు గుడ్డ నిరుపేదలకు కల్పించాలని మహత్తరమైన నిర్ణయం తీసుకొని పేదలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందని హమీద్ సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఇప్పటికీ దేశంలో ప్రతి గ్రామంలో నిరుపేదలకు నీడగా నాడు ఇందిరమ్మ కట్టించిన ఇండ్లు కనబడతాయి కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు,ఈనాడు అదే బాటలో సోనియా గాంధి రాహుల్ గాంధీ నేతృత్వంలో నిరుపేదలందరికీ ఆహార భద్రత, అనేక సంక్షేమ పథకాలతో పాటు అర్హులందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తుందని హమీద్ అన్నారు,దేశంలో బిజెపి పార్టీ మతాల మధ్య కులాల మధ్య



చిచ్చురేపి రాజకీయం చేస్తుంది తప్ప బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు కోసం చేసింది ఏమీ లేదని వాక్యానించారు గత బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన చేసి ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడవేసిందన్నారుఇలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారుకాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు చేరవేస్తుందని భరోసా కల్పించారు, రానున్న రోజులలో ఈ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే మన లక్ష్యం అని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ సోషల్ మీడియా శంకర్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సభ్యులు వివిధ సంఘాల నాయకులు కాలనీవాసులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# అమరచింతలో మూతపడ్డ టాయిలెట్లు ఇబ్బందుల్లో మహిళలు

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జూన్ 3అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గత ఎన్నో రోజులుగా పాత బస్టాండ్ ఆవరణలో మూత పడిపోయిన టాయిలెట్లను అధికారులు పట్టించుకోకపోవడం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని అమరచింత పట్టణానికి వస్తున్న ప్రయాణికులు గత ఎన్నో రోజులుగా ఇబ్బందులకు గురి అవుతూ అధికారులకు విన్నవించుకున్న అధికారులు స్పందించడం లేదని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని మూతబడ్డ టాయిలెట్లను పునరుద్ధరించాలని పట్టణవాసులు కోరారు

# నిజామాబాద్ రాయల్ ఓక్ ఫర్నిచర్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03 మంగళవారం నిజామాబాద్ నగరంలో ఇటీవల వరుసగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.బైపాస్‌లోని రాయల్ ఓక్ ఫర్నీచర్ షోరూంలో తెల్లవారుజామున మూడు గంటల సమయంలో భారీగా మంటలు చెలరేగాయి.దీంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫైర్ యాక్సిడెంట్‌లో సుమారు రూ.10 లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ సిబ్బంది



తెలిపారు.డిస్ట్రిక్ట్ ఫైర్ పరమేశ్వర్,స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శంకర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో చైన్ స్నాచింగ్...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03 నిజామాబాద్ నగరంలో ఓ మహిళ ఆకిలి ఊడుస్తుండగా గుర్తు తెలియని దుండగులు మెడలో నుంచి గొలుసు లాక్కెళ్లారు.ఈ సంఘటన మంగళవారం ఉదయం నగరంలోని ఐదవ టౌన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం..నాగారం లోని 300క్వార్టర్స్ కు చెందిన చందా సావిత్రి ఉదయం ఇంటి ముందు ఆకిలి ఊడుస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనం పై వచి ఆమె మెడలో నుంచి రెండున్నర తులాల బంగారం పుస్తెలతాడు లేకెళ్ళినట్లు తెలిపారు.దీంతో బాధితుల సమాచారం మేరకు పోలీసులకు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు



సేకరించినట్లు తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి:ఏఐఎస్ఎఫ్




## - సహాయ కార్యదర్శి కుశాల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03 అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలు కల్పించాలని నగర ఎంఈఓ అఫిస్ లో జూనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి కుశాల్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 12 తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పునర్ ప్రారంభం అవుతున్న సందర్భంగా నగరంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల భవనాలను నూతన భవనాలు నిర్వహించాలని, అదేవిధంగా ఖాళీగా ఉన్నటువంటి టీచర్ పోస్టులను భర్తీ చేయాలని దాంతోపాటు బుక్స్, యూనిఫామ్,మంచినీటి సౌకర్యాలు విద్యార్థులకు సరిపడా బాత్రూమ్స్ అన్నీ కూడా పాఠశాల ప్రారంభం కాకముందే పూర్తి చేయాలని కోరడం జరిగింది. పై ఉన్నటువంటి సమస్యల్ని అన్ని వెంటనే పరిష్కారం చేయాలి. పరిష్కారం చేయకపోతే ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖేష్, రమేష్,సాయి,వర్ధన్ పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన ర్యాలీ




మందమర్రి టౌన్ జూన్ 3 (తెలంగాణ పత్రిక) ఆయుష్ విభాగడాక్టర్ నీరజ ఆధ్వర్యంలో యోగవాక్. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు మందమర్రి పట్టణంలో ఆయుష్ విభాగం వైద్యురాలు డాక్టర్ నీరజ ఆధ్వర్యంలో యోగా పట్ల అవగాహన మరియు యోగవాక్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా శిక్షకులు రామ్మోహన్ కొంపల్లి రమేష్ శిక్షకురాలు శైలజ లు మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి యోగ అవసరం మరియు ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరము జూన్ 21వ తేదీన యోగా దినోత్సవం జరుపుకుంటామని ఈరోజు యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు యోగా చేస్తే శారీరక మానసికంగా దృఢంగా ఉంటామని ఎక్కువ సమయం వెచ్చించలేని వారు కనీసం ప్రాణాయామం చేయాలని ఆరోగ్యంగా ఉండాలని కోరుకోరారు ఈ సందర్భంగా మందమర్రి పట్టణ పెట్రోల్ బంక్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఫ్లెక్సీలతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సత్తుకు సుదర్శన్ భారతీయ జనతా పార్టీ నాయకులు రామటంకి దుర్గ రాజ్ వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య సభ్యులు నాకోటి వెంకటేశ్వర్లు మార్కండేయ బింగి రాజన్న స్థానికులు హాజరయ్యారు.

# దొంగల ముఠా గుట్టురట్టు-పోలీస్ బాస్ సీపీ సాయిచైతన్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03:జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పోలీసులు గుట్టురట్టు చేశారు. ఈ రోజు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం పోలీస్ బాస్ సీపీ సాయిచైతన్య ప్రెస్ మీట్ లో ఇందుకు సంబంధించిన వివరాలుతెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వరుస చోరీ కేసులు నమోదయ్యాయి. ఈ దొంగతనాలను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంది. ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అమీర్‌గా గుర్తించారు. అతడిని పట్టుకుని విచారించగా ముఠా గుట్టురట్టయ్యింది. మొత్తం 11 మంది ముఠాలో ఉండగా.. 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.ముఠాలో ముఖ్యుడైన మహమ్మద్ అమీర్ తొలుత చిన్నచిన్న చోరీలు చేసేవాడు. ఈ క్రమంలో ధర్మపురి హిల్స్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఆసిఫ్‌తో పరిచయం ఏర్పడింది. ఆసిఫ్ తనకు పరిచయమున్న వసీం, సోహైల్, జావిద్ ఖాన్, రియాజ్, అలీ, ఆసిఫ్ ఖాన్‌లను అమీర్‌కు పరిచయం చేశాడు. వీరంతా కలిసి నగరలో




పలు చోరీలకు పాల్పడ్డారు.జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఈ ముఠా సభ్యులంతా గతంలో నేరాలకు పాల్పడిన వారే. నగరంలోని ఐదో టౌన్, ఆరో టౌన్, రుద్రూర్ పోలీస్ స్టేషన్, ఆటోనగర్, ధర్మపురి హిల్స్ , పెయింటర్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ అక్బర్ కాలనీ, శాంతినగర్ కాలనీలలో సుమారు 24కు పైగా ఇళ్ల తాళాలు పగులగొట్టి చోరీకి వారు ఒప్పుకున్నారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను వారికి పరిచయం ఉన్న మల్కాపూర్‌కు చెందిన మోహన్ అనే వ్యక్తికి అమ్మేవారు. వీరందరిని పోలీసులు



వలపన్ని పట్టుకున్నారు.వీరి వద్ద నుంచి 15 తులాల బంగారు ఆభరణాలు, స్విఫ్ట్ డిజైర్ కారు, మూడు బైక్లు స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు చోరీలకు పాల్పడిన ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఆరో టౌన్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, హెడ్ కానిస్టేబుల్ కర్బాజీ, కానిస్టేబుల్ అభిలాష్, సునీల్ కుమార్, శివ సాగర్ గౌడ్, రవి కిరణ్లను పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

## - అఖిల భారత రైతు కూలీ సంఘం డీమాండ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, అఖిల భారత రైతు కూలీ సంఘం గూడూరు మండల కార్యవర్గం ఆధ్వర్యంలో, నకిలీ విత్తనాలు అరికట్టాలని, రైతులందరికీ ఎరువులు విత్తనాలుఅందుబాటులో ఉంచాలని, రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని, మంగళవారం గూడూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బండారు ఐలయ్య మాట్లాడుతూ.. దేశంలో వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని, అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి, దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని, ఇంకా కొనసాగుతున్నాయని మోడీ పాలనలో 2014 నుండి 2024 వరకు, గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారన్నారు. వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా, అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నది. అంటే రోజు రోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని, 2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదని వారన్నారు. నేటికీ పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87% ఉన్నాయని, ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా, ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15 డాలర్లు అంటే, నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారే అనగా, రైతాంగంలో 87% మంది దారిద్రంలో మగుతున్నారని అన్నారు. ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని, వ్యవసాయ రంగం పట్ల పక్షపాతం వివక్షత కొనసాగుతుందని వారన్నారు. రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి, తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళు తున్నారని, ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహుళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశయని, ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తున్నాయని, రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని, ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని, ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 పం 50గా కాకుండా, భూమి కవులు వ్యవసాయ అభివృద్ధికి చేసిన పెట్టుబడిని మినహాయించి ధర నిర్ణయిస్తుందని, బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి, మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని, ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని, ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని, కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కి చట్టబద్ధత పై తప్పుడు వాదన లు వినిపిస్తున్నది. రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నది. ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించేవారు, గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన, 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలని




వారన్నారు. 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5 లక్షల కోట్లను ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు. అడ్డగోలుగా పన్నులు పెంచి, ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు. దేశ జిడిపికి 16% అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు, దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని, దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పే సమయం ఆసన్నమైనదని, దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి లింగన్న, కొట్టెం అచ్చన్న, ఆదూరి వెంకన్న, కొట్టెం సమ్మన్న, కొట్టెం వజ్జన్న, లక్ష్మయ్య, సునీల్, ఎల్లయ్య, శ్రీను, దారం సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇళ్లు ఇవ్వాలన్నదే సర్కార్ సంకల్పం...

## - 610 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి

కరీంనగర్ టౌన్,జూన్3(తెలంగాణ పత్రిక)అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన 610 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు. ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని, ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. పేదలకు గూడు కల్పించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణవిమర్శించారు. పేదలపట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఎందుకు కట్టించి ఇవ్వలేకపోయారని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఆయన చెప్పారు. ఇది



జీర్ణించుకోలేకనే బీఆర్ఎస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తప్పుడు ప్రచారం సాగిస్తూ నిరుపేదల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలకు పూనుకోవాలని, మూడు నెలల్లోగా నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి మిగితా వారికి ఇస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ దుర్గం మహేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,



ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, దూలం దేవేంద్ర, కోంద్ర సురేశ్,కోంద్ర అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, బోళ్ల మురళీధర్, నరేశ్, మహమూద్, అజహర్, కవిత, వందన, లక్ష్మారెడ్డి, చిరంజీవి, ఎన్.బాపురావు, కనకం కుమార్, గుడాల మహేందర్, మీస సత్యనారాయణ, ముక్కెర సతీష్, బుర్ర శ్రీధర్, సహదేవ్, అంజయ్య, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రామగిరి సంతోష్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బాకారపు రమేశ్, జీడీ శ్యామ్, వరహాల చారి తదితరులు పాల్గొన్నారు.

# తండ ప్రజల దాహార్తి కోసం బోర్ మంజూరు చేసిన సీతక్క

## - కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ని మైలారం తండా ప్రజల నీటి సమస్య ను, మంత్రి దృష్టికి తీసుకెళ్లిన మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మంత్రి సీతక్క, తండా ప్రజల కోసం బోర్ మంజూరు ఇప్పించి, వేయించారు. మంగళవారం రోజు మైలారం తండా లో మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ కొబ్బరికాయ కొట్టి బోర్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు బోడ ఈర్య, వజ్జ బాలరాజు,



సుంచ వీరాస్వామి, ఆగబోయిన రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, యంకు, బానోత్ రవీందర్, బానోత్ ఈర్య గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం...

## - ప్రాంతీయ పోలాస శాస్త్రవేత్త సౌజన్య

మల్లాపూర్ జూన్ 3 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని మల్లాపూర్ రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా వరి మరియు పెసర విత్తనాల పంపిణీ చేయడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస శాస్త్రవేత్త సౌజన్య మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడినప్పుడు దిగుబడులు కనీసం 10 నుండి 15% వరకు పెంచుకోవచ్చు . రైతు సోదరులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం నుండి సేకరించుకొని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడతాయి. ఈ పథకం ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాల విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య



ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారులు వైష్ణవి వినీత గజనంద్ అనిల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలా జలపతి రెడ్డి రైతులు నరసయ్య జలపతి రెడ్డి కృష్ణారెడ్డి మల్లయ్య రవి శేఖర్ భూఖ్య వాసు రామ్ క్యాతం వెంకట రెడ్డి ఆరెపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఎరువులు నరికట్టాలి...

**- అఖిల భారత రైతు కూలీ సంఘం డీమాండ్**

డోర్నకల్ జూన్ 3 (తెలంగాణ పత్రిక) అఖిల భారత రైతు కూలీ సంఘం కురవి మండల కార్యవర్గం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు అరికట్టాలని రైతులందరికీ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలని మంగళవారం కొరవి మండల తహసిల్దారు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నదని అన్నదాతల ఆదాయం తగ్గుతూ అప్పులు పెరిగి దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు నాలుగు లక్షలకు చేరుకొని ఇంకా కొనసాగుతున్నాయని మోడీ పాలనలో 2014 నుండి 2024వరకు గడిచిన 10 సంవత్సరాలలో రెండు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వారన్నారు. వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం నెలకు 10,218 కాగా అందులో వ్యవసాయ పంటల నుండి 3,798 వస్తున్నది అంటే రోజురోజుకు ఐదుగురు కుటుంబ సభ్యులకు సగటున 27 రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని 2019లో జరిగిన 77 వ జాతీయ నమూనా సర్వే నివేదిక పేర్కొన్నదని వారన్నారు. నేటికీ పదివేల ఆదాయం కూడా రాని కుటుంబాలు 87% ఉన్నాయని ఐదు ఎకరాల లోపు వ్యవసాయ కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రపంచ బ్యాంకు ప్రామాణికత ప్రకారం రోజురోజుకు 2.15 డాలర్లు అంటే నెలకు పదివేల లోపు ఉన్న వారంతా దరిద్రరేఖకు దిగువ ఉన్నవారే అనగా రైతాంగంలో 87% మంది దారిద్రంలో మగుతున్నారని ఈదుస్థితికి ప్రభుత్వ విదానాలే ప్రధాన కారణమని వ్యవసాయ రంగం పట్ల పక్షపాతం వివక్షత కొనసాగుతుందని వారన్నారు. రైతాంగానికి వ్యవసాయ రంగం లాభసాటిగా లేనందున వ్యవసాయం విడిచి తక్కువ వేతనాలకు పరిశ్రమలకు వెళుతున్నారని ప్రపంచ బ్యాంకు ప్రపంచ వాణిజ్య సంస్థల విధానాలు కార్పొరేట్ల బహు ళజాతి కంపెనీల ప్రాబల్యం దోపిడిని పెంచేశయని ఆ విధానాలు వ్యవసాయాన్ని బలిపెట్టి కార్పొరేట్లకు ఆదాయం పెంచే విధానాలను పాలకవర్గాలు అనుసరిస్తున్నాయని రైతులకు సుదీర్ఘకాలంగా మద్దతు ధర లభించడం లేదని పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులకు వచ్చే ఆదాయానికి పొంతన ఉండటం లేదని ఉత్పత్తి ఖర్చులకు తగ్గట్టుగా వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు పెరగడం లేదని ఎమ్మెస్ స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 పం 50గా కాకుండా భూమి కవులు వ్యవసాయ అభివృద్ధికి చేసిన పెట్టుబడిని మినయించి ధర నిర్ణయిస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు ప్రతిపాదించిన ధరలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వం ధరలను నిర్ణయిస్తుందని ఇదీ రైతులకు గిట్టుబాటు ధరగా ఉండడం లేదని ఉత్పత్తి ఖర్చులు అంచనా వేసే విధానం లోపభూయిష్టంగా ఉందని కనీస మద్దతు ధర ఎం ఎస్ పి కి చట్టబద్ధత పై తప్పుడు వాదన లు వినిపిస్తున్నది రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నది ఎంఎస్పీకి గ్యారెంటీ చట్టం తెస్తే దేశ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని వాదించేవారు గత పది సంవత్సరాలలో కార్పొరేట్లకు మాఫీ చేసిన 14.63 లక్షల కోట్ల గురించి ఎందుకు మాట్లాడాలని వారన్నారు. 2019 నుండి కార్పొరేట్లకు ఏడాదికి ఇస్తున్న పన్ను రాయితీ 1.5 లక్షల కోట్లను




ఎందుకు దాటవేస్తున్నారని వారు ప్రశ్నించారు అడ్డగోలుగా పన్నులు పేంచి ధరలు పెంచితే దానిపై ఎందుకు నోరు మెదపరని వారు ప్రశ్నించారు దేశ జిడిపి కి 16% అంటే 70 లక్షల కోట్లు అందించే అన్నదాతలకు దానిలో కనీసం నాలుగోవంతు కూడా వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులు చేయడం లేదని దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడు కొనుటకు పాలకవర్గాల కార్పొరేట్ల అనుకూల విధానాలను తిప్పి సమయం ఆసన్న మైనదని దేశవ్యాప్తంగా బలమైన రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సామా పాపయ్య ,అఖిల భారత రైతు కూలీ కురవి మండల నాయకులు కోడి నరసయ్య, మాలోతు వీరన్న, వెంపటి సుధాకర్ ,వెంపటి పద్మ, లచ్చుమ్మ ,గణేష్, వెంకన్న, భద్రకాళి, తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను అరికట్టాలి

**- గంధమల ప్రాజెక్టును 3 టీఎంసీలకు పెంచాలి**

**- తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా వినతి పత్రం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 03 (తెలంగాణ పత్రిక)ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు,పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదగిరిగుట్ట మండలం కేంద్రంలలోలి తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెపు అడవయ్య ,బేజాడి కుమార్, లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది.వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు.దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు చేసి మోసపోతుంది.సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నారు. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్,కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు.నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం.2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకు లు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి.కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు.చిన్నా,సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు,వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నాము.ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా




ఇవ్వాలని,ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఏఐకెమ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకుడు పంజాల మురళి, అన్ రెడ్డి బాల్ రెడ్డి ,వంగల మధుసూదన్ రెడ్డి, బద్దం వెంకటేష్ ,సుంచు రాములు, గండికోట దుర్గయ్య,వెంకటేష్, నర్సింహులు ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారంతో పేదల్లో ఆత్మగౌరవం పెంపు

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

ఇల్లంతకుంట జూన్ 3 తెలంగాణ పత్రిక సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా సమాజంలో నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం జంగంరెడ్డిపల్లిలోని మాతా అన్నపూర్ణేశ్వర ఫంక్షన్ హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న సోయి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేకుండా పోయిందని ఆయన ఎద్దేవా చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట నిరుపేదలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నదన్నారు. ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో వాటిని రద్దు చేసి ఇతరులకు ఇవ్వాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు పరుస్తున్నదన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, రైతు భరోసాతోపాటు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నదన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏది చేసిన పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించుకొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 7 వేల లైసెన్సెడ్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా, స్థానికంగా విచారణ చేసి వారికి




పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారూఖ్, ఇల్లంతకుంట మండల అభివృద్ధి అధికారి శశికళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, ఎల్లందుల ప్రసాద్, వెలిచాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం....







**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజూన్ 3 తెలంగాణ పత్రికరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు.అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్దావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులోనిర్మాణస్యంగా మారిన మటన్ మార్కెట్



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జూన్ 3 ఆత్మకూర్ మునిసిపాలిటీ కేంద్రంలో గ్రామ దేవతల పండగలలో భాగంగా పోచమ్మ మైసమ్మ కట్ట మైసమ్మ లింగయ్య ఆలయాల ప్రారంభోత్సవం మూడు రోజులపాటు విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంలో ఆత్మకూరు మటన్ చికెన్ మధ్యము షాపులను మూసి వేయనున్నట్లు దుకాణాల యజమానులు ఆలయల ప్రారంభోత్సవానికి స్వచ్ఛందంగా వ్యాపార సముదాయాలు మూసివేస్తావని వారు పేర్కొన్నారు

## ఈనెల 16 నుండి ప్రతి గ్రామాల్లో భూ భారతి సదస్సులు



**- అమరచింత తాసిల్దార్ రవికుమార్**

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూన్ 3 అమరచింత మండల పరిధిలోని ప్రతి గ్రామాల్లో భూపారతి సదస్సును నిర్వహించనున్నట్లు తాసిల్దార్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ఈ భూభారతి సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు రైతులకు వ్యవసాయ భూమిలో ఏ సమస్య ఉన్న భూభారతి కార్యక్రమంలో వారి సమస్యలను పరిష్కరించుకోవాలని వారు సూచించారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దోస్తు ప్రవేశాలు



డోర్నకల్ జూన్ 3 (తెలంగాణ పత్రిక)మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో దోస్తు రెండవ విడతఅడ్మిషన్లు ప్రారంభమైనాయని. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం పరిసర గ్రామాలలో పర్యటించి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను కలిసి కళాశాలలో గల కోర్సుల వివరాల ను మరియు కళాశాల యొక్క వసతులను వివరించారు. కళాశాలలో గల గ్రూపులు బిఎస్సి, ఎంపీసీ ,బీజేపీ , బి కం కంప్యూటర్ అప్లికేషన్ ,కోర్సులు గలవు అదే విధంగా టైలరింగ్ నేర్పబడును అని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ,టి జీవన్ కుమార్ తెలిపారు.

## అమెరికాలో కేటీఆర్ ని కలిసిన జె,రవీందర్



మందమరి టౌన్ జూన్ 3 (తెలంగాణ పత్రిక)అమెరికా డల్లాస్ లో బీఆర్ఎస్ రజతోత్సవ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టీ ర్ ని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ని టిఆర్ఎస్ మాజీ మంత్రులను ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా అమెరికా డల్లాస్ పురంలో కుటుంబ సభ్యులతో కలిసిన బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె .రవీందర్

# జూన్ 4న తొర్రూరులో జరగబోయే టియుసిఐ జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయండి

### - పిలుపునిచ్చిన టి యు సి ఐ జిల్లా నాయకుడు ల్యాదల్ల రాజు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, ఈనెల 4న (బుధవారం) తొర్రూరు పట్టణంలో జరగబోయే, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని, టి యు సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన దేశ రాజధాని ఢిల్లీ నగరంలో కూర్చున్న దేశ ప్రధానమంత్రి నాలుగు లేబర్ కోట్స్ తీసుకువచ్చి, దేశంలో సుమారు 43 కోట్ల మంది కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులకు ఆ లేబర్ కోర్సు అమలుతో సర్వహక్కులు కోల్పోయి, యజమానుల చేతులు కీలు బొమ్మలుగా మారుతున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. కోట్లాదిమందికి రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను, సమూలంగా మార్చి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు బిజెపి మోడీ ప్రభుత్వం పూనుకుంటున్నదని ఆరోపించారు. కార్మికుల శ్రమశక్తిని దోచుకుంటున్న దోపిడిదారులకు వంత పాడుతున్నారని, కార్మిక ద్రోహానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కార్మిక ద్రోహానికి పాల్పడుతున్న మోడీ ప్రభుత్వంపై ఐక్య సంఘటిత కార్మిక పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రమజీవుల మధ్య చీరికలు చేస్తూ మతాల మధ్య కొట్లాటలు పెడుతూ, బిజెపి ఆర్ఎస్ఎస్ లు ఆ మంటల్లో చలిగాచుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మిక వర్గం మరింత ఐక్యమత్యంతో ఉద్యమించి, కార్మికుల హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తొర్రూరు పట్టణంలో జరిగే టియుసిఐ ప్రధమ మహాసభకు కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన, అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టీఎస్ యూటీఎఫ్ ఎన్రోల్మెంట్ ప్రచార జాతా ప్రారంభం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 03 (తెలంగాణ పత్రికయాదాద్రి భువనగిరి జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవరణలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్రోల్మెంట్ ప్రచార జాతా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు సమాజానికి వివరించే ప్రయత్నం యూ టీ ఎఫ్ చేయడం హర్షణీయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యార్హతలు,వృత్తి నిబద్ధత ఉన్న ఉపాధ్యాయుల కృషి వల్ల ఇటీవలి 10 వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించడం జరిగిన విషయాన్ని తెలియజేసి నూతన విద్యార్థుల నమోదును పెంచడానికి కృషి చేయాలని కోరారు. ఉత్తమ ఫలితాలను సాదించిన విద్యార్థులకు 67 సైకిళ్లను ఉచితంగా అందించామని,ఈ సంవత్సరం 200 సైకిళ్లను ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ,ఏ.డి.ఎన్.ప్రశాంత్ రెడ్డి,టీ.జే.ఏ.సి నాయకులు ఎం.ఉపేందర్ రెడ్డి,యు.టీ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్,జిల్లా నాయకులు ఎం.యాదయ్య,సైదులు, వనిత తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు అడ్డంకులు కలిగించొద్దు

### - అఖిలపక్ష నాయకుల ఏకాభిప్రాయం



నేరేడుచర్ల : జూన్ 06 తెలంగాణ పత్రికనేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సంఘసంస్కర్తలైన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ఎవరూ అడ్డంకులు కల్పించొద్దని పట్టణంలోని అఖిలపక్ష నాయకులు అభిప్రాయపడ్డారు. పట్టణంలోని ప్రధాన కూడలి వీరబ్రహ్మేంద్రస్వామి గుడి పక్కన తాత్కాలికంగా అంబేద్కర్ జ్యోతిరావు పూలే దంపతుల ఫ్లెక్సీలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ..... రోడ్డు వెడల్పులో భాగంగా రాగి చెట్టుకింద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగిందని అప్పటి పాలకులు అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పునర్ నిర్మిస్తామని మాట ఇచ్చి,,,తప్పినందున ఈ రోజున అఖిలపక్ష ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశామని కానీ విద్యుత్ శాఖ వారు అడ్డు వస్తున్నందున సంబంధిత మున్సిపాలిటీ వారు తాసిల్దారు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉన్నదని వారు కోరారు శంకుస్థాపన కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు యడవల్లి చంద్రయ్య డాల్ఫిన్ శ్రీనివాస్ తక్కెళ్ళ నాగార్జున శంకర్ రెడ్డి నీలా రామ్మూర్తి టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ జిల్లా నాయకులు వాస కరుణాకర్ కాలం నాగయ్య కొమ్రరాజు వెంకట్ పరికే భరత్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల..అ'పూర్వ' ఆత్మీయసమ్మేళనం..

### - ఉర్రూతలూగించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03:ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్ర శివారులోని మైత్రి గార్డెన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం 25 ఏండ్లకు... జక్రాన్ పల్లి మండలం అర్గుల్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులందరూ అపూర్వ మధురాను భూతులతో ఆత్మీయంగా సమ్మేళనం జరిపిన సిల్వర్ జూబ్లీ వేడుకలు అందరిని ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా ప్రస్తుతం ఎవరు ఏం చేస్తున్నారని, వారి వారి పిల్లల, వారి కుటుంబాల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులందరూ వారి పాఠశాల మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ, పాఠశాల స్థాయిలో వారు చేసుకున్న చిలిపి చిలిపి పనులను నెమరు వేసుకుంటూ సంబరపడ్డారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ గురువులైన భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఎల్. మధుసూదన్ , కె మధుసూదన్ , గులాబ్ నబీ ఆజాద్ లను సంబురంగా సన్మానించుకున్నారు. తరువాత 25 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులందరూ స్టేజిపై చేసిన హంగామా నృత్యాలతో, స్టెప్పులతో మారు మోగింది. అనంతరం గురువులు పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో 2000-2001పూర్వ విద్యార్థులుప గడ్డం చిన్నారెడ్డి, ఏ.ప్రదీప్ రెడ్డి, ఏ. రాము, సురేందర్ , జనార్ధన్, శివ, సాయిలు, రవి, ఋషిలాల్, సుజాత, పద్మ, గీత, స్వప్న, శారద, వరలక్ష్మి, నాగమణి, రోజా, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక క్వారీ ల్లో మాన్ పవర్ ఉపయోగించాలి!

### - ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జులై 3 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్%డ%బి గెస్ట్ హౌస్ నందు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక క్వారీ ల్లో ఆదివాసులకు ఉపాధి కొరకు ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలలో దళారీ వ్యవస్థ, ఇసుక క్వారీలలో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పగలు తేడా లేకుండా జె.సి.బి టిప్పర్ల భారీ యంత్రాలతో డంపింగ్ యార్డ్ కి తరలిస్తున్న ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని మండిపడ్డారు.పీసా చట్టం ప్రకారం గ్రామసభలు నిర్వహించడంలో ప్రభుత్వ అధికారులు ఘోరంగా విఫ్లమయ్యారని ఆరోపించారు. షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక సొసైటీలలో బినామీల రాజ్యం ఎక్కువ అవటంతో ఆదివాసులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు. ఆదివాసి పల్లెలలో ఇసుక క్వారీలలో చిచ్చు పెట్టి ఇసుక దళారీ వ్యవస్థ భారీగా దండుకుంటుందని మండిపడ్డారు. షెడ్యూల్డ్ ప్రాంత ఇసుక క్వారీలలో మాన్ పవర్ ను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం శంకర్, తాటి నాగరాజు, బొగ్గుల ప్రశాంత్, కుర్సం రమేష్, బొగ్గుల సమ్మయ్య, సంజయ్, నవదీప్, సంజయ్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం




### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,జూన్ 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.మంగళవారం మాచారెడ్డి కేంద్రంలో గజ్జ నాయక్ తండలో రైతు వేదిక నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) విక్టర్, ఆర్డిఓ కామారెడ్డి వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు సరళ, ఎంపీడీవో , ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ ఆర్ ఓ దివ్య , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి...

- జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు
- జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు
- భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జూన్ 03(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు.రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించిఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు.మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు,సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# మహిళా పొదుపు ద్వారానే అభివృద్ధి...






### - ఇందిరా మహిళ శక్తి ద్వారా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మండల సమైక్యకు బస్సు కొనుగోలుకు 30 లక్షలు మంజూరు

పరకాల నియోజకవర్గం జూన్ 03 (తెలంగాణపత్రిక) శాంతి మండల సమైక్య యొక్క 19వ వార్షిక మహాసభ గాయపు ఉమాదేవి అధ్యక్షతన జరిగింది. మండలంలోని 49 గ్రామ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొని గత సంవత్సరానికి సంబంధించిన జమలు చెల్లింపులు ఆదాయా వ్యయాలు లాభనష్టాలపై కులంకషంగా చర్చించడం జరిగింది. ఆరు లక్షల రూపాయల లాభంతో సమైక్య నడుస్తుందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సభ్యులందరూ కూడా బ్యాంకు రుణాల ద్వారా జీవనోపాదులను ఏర్పాటు చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలను కోటీశ్వరులు చేయాలని కల్పంతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మండల సమాఖ్య కు బస్సు కొనుగోలుకు 30 లక్షలు గ్రాంట్ మంజూరి చూపించారు, కుసుం ప్రాజెక్టులో 1కిలో మేఘా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు పనులు జరుగుతున్నా వని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంప్రదా యోజన పథకంలో మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్ యూనిట్ మంజూరు చేశారు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ జీవంతంగా నడుస్తుందని తెలిపారు, సహకార పద్ధతిలో 16 మహిళా డెయిరీ సొసైటీ లు ఏర్పాటుకు సహకారం అందించారని శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు గాయపు ఉమాదేవి కార్యదర్శి కోశాధికారి చీకటి రమ్యశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిషన్ సీసీలు సురేశ్ ,కుమారస్వామి, ఏలియా,రాజయ్య,కృష్ణమూర్తి, సుజాత, కృష్ణ, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏ వైపు మంచిది?



చక్కటి ఆరోగ్యానికి చిక్కటి నిద్ర ఎంతో అవసరం. లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! ఈ విషయంలో నిద్ర ఒక్కటే కాదు.. నిద్రపోయే భంగిమ కూడా ఎంతో కీలకం. అందులోనూ ఎడమవైపు తిరిగి పడుకుంటే.. ఎంతో ప్రయోజనకరం.

రకరకాల మనుషులు.. రకరకాలుగా నిద్రిస్తుంటారు. కొందరు వెల్లకిలా పడుకుంటే.. మరికొందరు బోర్లా పడుకుంటారు. కొందరు కుడివైపు వాలితే.. ఇంకొందరు ఎడమవైపునకు ఒరుగుతుంటారు. వీటన్నిట్లోకి.. ఎడమవైపు తిరిగి పడుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మేలని అంటున్నారు నిపుణులు.

ఇలా పడుకోవడం వల్ల భవిష్యత్తులోనూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని చెబుతున్నారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచేస్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది.

గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి. కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి.

ఇక ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు, నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది. ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఆరోగ్యానికి ఎంత మంచిదైనా..

ఎప్పుడూ ఒకే వైపు తిరిగి పడుకోలేం. అందుకే కాసేపు కుడివైపు, వెల్లకిలా పడుకున్నా.. వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపు తిరిగి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అరిగిన కీళ్లకు కణాలతో వైద్యం



మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం. కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్నునొప్పి, తుంటి నొప్పి ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవనశైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

మోకాలి నొప్పులు: కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి, పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం.

భుజం నొప్పి: భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కుని ఉండే కండరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కునే కండరం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని 'ఫ్రోజన్ షోల్డర్' అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారించవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్: కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది.

స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

టెన్నిస్ ఎల్బో సమస్య: మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరా లను 'కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్'అంటారు. ఆట లు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.

అరికాళ్లలో నొప్పి:అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని 'ప్లాంటార్‌ఫేషి ఐటీస్' అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడ టం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది. అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

ప్రారంభ దశలో..: కొంతమంది 30 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసులో జాయింట్ పెయిన్స్ వస్తే.. అవగాహన లేక పట్టించుకోరు. ఉపశమనం కోసం ఆయింట్‌మెంట్లు రాసుకుంటారు. నూనెలతో మర్దనా చేసుకుంటారు.

కొంతమంది నొప్పుల మాత్రలు వాడతారు. ఇవి వాడటం వల్ల తాత్కాలిక ఉపశమనం కలుగుతు ంది. కొన్నిరోజుల తర్వాత సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఇంకొందరు కొన్ని ప్రత్యేక వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చని ప్రయత్నాలు చేస్తుంటారు. వ్యాయామాలతో కీళ్ల నొప్పులు తగ్గకపోవడమే కాకుండా తీవ్రమవుతాయి.

అందుకని తరచూ నొప్పులు వచ్చినా లేక దీర్ఘకాలంగా నొప్పులు బాధిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. ఎక్స్‌రే లేదా స్కానింగ్ తీయించుకోవాలి. ఇబ్బందిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో ఆదిలోనే సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు. కీళ్ల సమస్యల లక్షణాలు: కీళ్లలో తీవ్రమైన నొప్పి రావడం, 15 రోజుల పాటులేదా తరచూ నొప్పి ఉంటే కీళ్లలో డ్యామేజ్ ఉందేమోనని అనుమానించాలి. కీళ్లను కదిలించలేకపోవడం, కీళ్లలో వాపు.

మణికట్టు, భుజం, చీలమండ, భుజంలో తీవ్రమైన నొప్పి పీఆర్‌పీ థెరపీ ఎలా చేస్తారు?: 'ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా' థెరపీని 'పీఆర్‌పీ థెరపీ' అంటారు. ఇది పాత చికిత్సా పద్ధతే! కొన్ని కారణాల వల్ల ఈ పద్ధతి ప్రాచుర్యంలో లేదు. ఐదారేళ్ల నుంచి ఈ చికిత్సా విధానానికి ఆదరణ పెరుగుతున్నది. ఈ థెరపీ గురించి అనేక పరిశోధనలు జరిగాయి. మెరుగైన ఫలితాలు గుర్తించడంతో దీనికి మళ్లీ డిమాండ్ పెరిగింది. ఈ పీఆర్‌పీ చికిత్సా పద్ధతిలో రోగి నుంచి 20 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. ఆ రక్తాన్ని ఒక టెస్ట్ ట్యూబ్‌లో నింపిన తర్వాత పీఆర్‌పీ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌లో తిప్పుతారు. రక్తం నుంచి 'గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్' వేరవుతాయి. ఈ సెల్స్‌ను దెబ్బతిన్న కీలు



భాగంలోకి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలోకి గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్'ని పంపడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. కార్టిలేజ్ రీ మోడలింగ్ (పునరుత్పత్తి) జరుగుతుంది. ఈ విధంగా సమస్య తీవ్రతను బట్టి రెండు లేదా మూడు సార్లు పీఆర్‌పీ థెరపీ చేయాల్సిన అవసరం ఉంటుంది. థెరపీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలలపాటు వైద్యుల పరిశీలన (ఫాలో అప్) అవసరం. థెరపీ అనంతరం కొన్ని జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలి. వైద్యులు సూచించిన వ్యాయామాలు చేయాలి. క్రీడల్లో గాయపడ్డ వారికి కూడా పీఆర్‌పీ థెరపీ మంచి ఫలితాలు ఇస్తుంది.

# నారి నారి నడుమ సరాగాలు...



హీరో శర్వానంద్ నటిస్తున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. సంయుక్త మీనన్, సాక్షి విద్య కథానాయికలు. రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మాతలు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్ట నున్నారు. ఏప్రిల్ 7న 'దర్శనమే..' అంటూ సాగే ఈ సినిమాలోని తొలిపాటను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సాంగ్ పోస్టర్‌లో శర్వానంద్, సంయుక్త రొమాంటిక్ మోడ్‌లో బైక్ రైడ్‌ని ఆస్వాదిస్తూ కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, మాటలు: నందు సవిరిగాన, కెమెరా జ్ఞానశేఖర్ వి.ఎస్, యువరాజ్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, సహనిర్మాత: అజయ్ సుంకర, నిర్మాణం: ఏకె ఎంటైర్టైన్మెంట్స్, అడ్వంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్.

# బేబీ బిజీ బిజీ..

'బేబీ'.. అనగానే ముందు గుర్తొచ్చే రూపం వైష్ణవి చైతన్య. ఆ ఒక్క సినిమాతో రెండు తెలుగురాష్ట్రాల యువతనీ తనవైపు తిప్పుకున్నది ఈ అచ్చతెలుగందం. దీపం ఉండగానే ఇల్లు చక్కబె ట్టుకునే తత్వం కాదు వైష్ణవి చైతన్యది. 'బేబీ' తర్వాత సినిమాలు క్యూ కట్టినా.. ఆచితూచి అడుగులు వేస్తూ.. నచ్చిన పాత్రలనే ఎంచుకుంటూ ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నది ఈ అందాలభా మ. సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా ఆమె నటించిన 'జాక్' సినిమా ఏప్రిల్ 10న విడుదల కానుంది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినం చేయస్తున్నట్టు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక హీరోయిన్‌కి ద్విపాత్రాభినయం చేసే అవకాశం రావడం అరుదే. ఆ అరుదైన ఛాన్స్‌ని వైష్ణవి కొట్టేసింది. ఈ సినిమా తర్వాత సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ '90 ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్' సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో ఆనంద్ దేవరకొండకు జోడీగా వైష్ణవి నటించనున్నది. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇలా బడా సంస్థలు నిర్మిస్తున్న చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తూ బిజీబిజీగా ఉన్నది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ తెలుగమ్మాయి



ఓ ఫొటోషూట్‌లో పాల్గొన్నది. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ కూడా చేసింది. ఈ ఫొటోల్లో యువరాణిలా మెరిసిపోతున్న వైష్ణవి చైతన్యను చూడొచ్చు.

# రీఎంట్రీ బాలయ్య సినిమాతోనే?



ఎన్టీఆర్ బయోపిక్స్ కథానాయకుడు, మహానాయకుడు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరవయ్యారు బాలీవుడ్ నటి విద్యాబాలన్. ఆ చిత్రాల్లో ఆమె ఎన్టీఆర్ సతీమణి బసవతారం పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై విద్యాబాలన్ కనిపించలేదు. అయితే.. మళ్లీ ఆమె టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారనేది లేటెస్ట్ న్యూస్. అది కూడా బాలయ్య సినిమాతోనేనట. ప్రస్తుతం బ్లాక్‌బస్టర్ 'అఖండ' సీక్వెల్ 'అఖండ – తాండవం' షూటింగ్‌లో బాలయ్య బిజీగా ఉన్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో విద్యాబాలన్ ఓ కీలక పాత్ర పోషించనున్నారట. ఇందులో కథ రీత్యా ఓ పవర్‌ఫుల్ పొలిటికల్ లీడర్ పాత్ర ఉందట. ఆ పాత్రకోసం విద్యాబాలన్‌ని బోయపాటి సంప్రదించారనీ, కథ, పాత్ర విన్న తర్వాత ఆమె చేయడానికి అంగీకరించారని సమాచారం. స్టార్‌హీరోయిన్ విద్యాబాలన్‌తో ఆ పాత్ర చేయిస్తున్నారంటే.. కచితంగా కథలో కీలకమైన పాత్రే అయ్యుంటుదని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్పుడు విద్యాబాలన్ కూడా తోడవ్వడంతో.. 'అఖండ–తాండవం' చిత్రానికి బాలీవుడ్‌లోనూ క్రేజ్ ఏర్పడటం ఖాయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నిరాశపర్చిన రష్మిక సికిందర్



ఈ మధ్య కాలంలో సల్మాన్ ఖాన్ మూవీకి ఇంత తక్కువ ఓపెనింగ్స్ రావడం ఇదే అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. సల్లూభాయ్ గత చిత్రాలు "బజరంగీ భాయీ జాన్, కిక్, దబాంగ్, టైగర్ జిందా హై, సుల్తాన్, భరత్, ప్రేమ్ రతన్ ధన్ పాయో, ఏక్ థా టైగర్, టైగర్ – 3" చిత్రాలకు ఇంతకంటే మంచి ఓపెనింగ్స్ వచ్చాయంటున్నారు. సల్మాన్ తోటి హీరోలు చాలామంది ఇప్పటికే రూ. 500 కోట్ల క్లబ్‌లో చేరితే సల్మాన్ మాత్రం ఆ విషయంలో వెనకబడి పోయారంటున్నారు. షారుఖ్ ఖాన్ 'పఠాన్, జవాన్' చిత్రాలతోనూ, రణబీర్ కపూర్ 'యానిమల్'తోనూ, సన్నీ డియోల్ 'గద్దర్ –2'తో, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంతో రూ. 500 కోట్ల మైలురాయిని దాటేశారు. చివరకు గత యేడాది వచ్చిన హారర్ మూవీ 'స్త్రీ –2' సైతం రూ. 500 కోట్ల కబ్‌లో చేరిపోయింది. కానీ సల్మాన్ ఇంకా ఆ మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేకపోతున్నారు. విశేషం ఏమంటే రశ్మిక మందణ్ణ ఇప్పటికే ఆ మైలురాయిని మూడు చిత్రాలతో దాటేసింది. ఆమె నటించిన 'యానిమల్, పుష్ప –2, ఛావా' లు రూ. 500 కోట్ల కబ్ల్ లో చోటు సంపాదించుకున్నా యి. కానీ ఇప్పుడీ 'సికందర్' మాత్రం రూ. 500 కోట్ల గ్రాస్ ను దాటడం కష్టమనే అంటున్నారు. ఆదివారంతో పోల్చితే... సోమవారం ఈద్ పండగ సెలవు కాబట్టి కొంత కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ లేకపోలేదు. అయితే పులి మీద పుట్రలా ఇప్పటికే ఈ సినిమా ఆన్ లైన్ లో పైరసీ అయి చక్కర్లు కొడుతోందని బాలీవుడ్ వర్గాలు మొత్తుకుంటున్నాయిస్టార్ హీరోయిన్ రశ్మిక మందన్నా కెరీర్ అప్రతిహతంగా సాగిపోతోంది. వరుస విజయాలతో ముందుకు పోతున్న రశ్మికకు ఆ మధ్య వచ్చిన 'గుడ్ బై', 'మిషన్ మజ్ను' వంటి సినిమాలు నిరాశకు గురి చేశాయి. అయితే.. 2023 చివరిలో వచ్చిన రణబీర్ కపూర్ 'యానిమల్'తో మళ్ళీ ఒక్కసారిగా రశ్మిక మందణ్ణ కెరీర్ ఊపందుకుంది. ఆతర్వాత యేడాది 2024 డిసెంబర్‌లో వచ్చిన 'పుష్ప–2' ఆ యేడాది అత్యధిక కలెక్షన్స్ వసూలు చేసిన మూవీగా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'ఛావా' సినిమా జాతీయ స్థాయిలో రశ్మిక మందణ్ణకు ప్రేక్షకులు నీరాజనాలు పట్టేలా చేసింది. ఆ రకంగా రశ్మిక హ్యాట్రిక్ ను సాధించింది. సల్మాన్‌ఖాన్ మూవీ 'సికందర్' ఆమెను తీవ్ర నిరాశకు గురి చేసింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# వసూల్ రాజాలు.. డాక్యుమెంట్ రైటర్లు!

## అడిగినంత ఇస్తేనే పని పూర్తి-నిబంధనలు లేకపోవడంతో నిలువు దోపిడీ

కామారెడ్డి, జూన్ 03,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రోజు రోజుకు డాక్యుమెంట్ రైటర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ఇక్కడ నిబంధనలు ఏమి ఉండవు. సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ కు వస్తే చాలు... అందిన కాడికి లా క్కొని రిజిస్ట్రేషన్ చేసి పంపడమే... అన్ని మేమే చేస్తాం... మీరు ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదు.. వచ్చి సంతకాలు పెట్టి ఫోటోలు దిగితే చాలు... మొత్తం మేము చూసుకుంటాం చాలానా మేమే కడతాం. గింత ఇవ్వండి అంటూ డాక్యుమెంట్ రైటర్లు దర్జాగా దండుకుంటున్నారు. ఎందుకంటే ఇక్కడ లేఖరులు, విలేకరులు ఒకటే అవడం గమనార్హం అవసరానుసారం లేఖరులుగా, విలేకరులుగా అవతారం ఎత్తడం వల్ల నైజం. డాక్యుమెంట్ రైటర్లు ఇంత తీసుకున్నారు ? ఇలా నియంత్రణ చేయాలి ? అనే నిబంధనలు కూడా స బ్ రిజిస్ట్రర్ పరిధిలో లేవని దాటిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కి వచ్చే వ్యక్తి వారి ఇష్టం వచ్చిన దగ్గర డాక్యుమెంట్ తయారు చేయించుకుని వస్తే మేము రిజిస్ట్రేషన్ చేస్తాం.. అంటూ అధికారులు చెప్పడంతో చేసేదేం లేక.. ప్రత్యేకం గా మాట్లాడుకొని డాక్యుమెంట్ రైటర్లతో రిజిస్ట్రేషన్ల పత్రాలు తయారు చేయించుకుని వినియోగదారులు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. అంతా ఇంత కాదు ఎంత అడిగితే అంత ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఈ విధానం పాత తాలూకా కేంద్రం అయిన దోమకొండ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ పరిధిలోని కొందరు డాక్యుమెం ట్ రైటర్లు వారి ఇష్టనుసారంగా రిజిస్ట్రేషన్ కు వచ్చిన వారి నుంచి వసూలు చేస్తున్నారని బాధితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**డాక్యుమెంట్ రైటర్ చెప్పిందే ఫైనల్...**

దోమకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలో డాక్యుమెంట్ రైటర్లు చెప్పిందే ఫైనల్. రిజిస్ట్రేషన్ విలువ తగ్గించి చూపెడితే దీనికి మరో ప్రత్యేకమైన రేటు ఉన్నట్లు తెలుస్తుంది. వీటన్నిటిని నియంత్రించాల్సిన సబ్ రిజిస్ట్రర్ ఆ దిశగా అడుగులు వేయడంలో వెనుకంజ వేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యం లో డాక్యుమెంట్ రైటర్లదే దోమకొండ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో హవా కొనసాగుతుంది. వారు చెప్పింది ఫైనల్ వారు చేసిందే డాక్యుమెంట్ అనే విధంగా ఈ ప్రక్రియ ముందుకు కదులుతుంది. ఆస్తి విలవను తగ్గించి రిజిస్ట్రేషన్ చేయించిన సంబంధిత సబ్ రిజిస్ట్రర్లు మాత్రం నోరు మెదపడం లేద నే ఆరోపణలు ఉన్నాయి. ఓ పంచాయతీ కార్యదర్శి తను ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేకపోతే విలేకరుల అవతారంలో మారడం గమనార్హం. పంచాయతీ కార్యదర్శులను వీరి గుప్పిట్లో పెట్టుకొని తప్పుడు అసెస్మెంట్ నంబర్ల తో తప్పుడు ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీరిపై బాధితులు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం తో పాటు భిక్కనూర్ పిఎస్ లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై సబ్ రిజిస్ట్రర్ ను వివరణ కోరగా పంచాయతీ కార్యద ర్శి ధ్రువీకరణ పత్రం కచ్చితంగా అవసరం లేదని, రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం ఉం టుందని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం అవసరం లేకుండానే రిజిస్ట్రేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గతంలో సబ్ రిజిస్ట్రర్ తెలిపారు

**చెప్పింది చేయిస్తారు...అడిగిన కాడికి ఇవ్వాల్సిందే**

దోమకొండ డాక్యుమెంట్ రైటర్ల కు ఫుల్ డిమాండ్ ఏర్పడుతుంది. కాస్త టైపు చేసేందుకు వచ్చిన నేరుగా డాక్యుమెంట్ రైటర్ చేస్తే.. తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బులు పోగు చేసుకునే అవకాశాలు ఉంటాయని కొందరు డాక్యుమెంట్ రైటర్లు నమ్ముతున్నారు. వారి అదృష్టం బాగుంది ఏదైనా కొంత ఇబ్బందికరంగా ఉన్న డాక్యుమెంట్ వస్తే వారితో ప్రత్యేకంగా మా ట్లాడుకొని సెటిల్ చేసుకుంటే మంచి లాభాలను అర్జించే అవకాశం ఉ ంటుందని కొం దరు డాక్యుమెంటరీ అదే పనిగా చేస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామపంచాయతీలలో చా లామంది వ్యక్తులు వివిధ రుణాలను పొందేందుకుగాను వారి ఇండ్లను మార్టిగేజ్ చేసేందుకు ఆతృత కనబరుస్తున్నారు. దీంతో ధ్రువీకరణ పత్రం పంచాయతీ కార్యదర్శి ఇవ్వకపోయినా డాక్యుమెంట్ రైటర్ అన్ని వారే చూసుకుంటూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నానే ఆరోపణలు సైతం బలంగా ఉన్నాయి. ఇలా దోమకొండ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేయ డం లో డాక్యుమెంట్ రైటర్లు హవా కొనసాగుతుందని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒక డాక్యుమెంట్ కు రూ 500 నుంచి రూ 2000 ఆ పైగా కూడా కొందరు డాక్యుమెంటరీలు



వసూలు చేస్తున్నారు. తీసుకున్న డబ్బులలో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో కూడా ఇవ్వాలని డాక్యు మెంట్ రైటర్లు చెప్ప డం విశేషం. రిజిస్ట్రేషన్ కదా ఖర్చులు ఎక్కువగానే ఉంటాయని రిజిస్ట్రేషన్ కి వచ్చిన వ్యక్తులు కూడా ముట్ట చెబుతున్నారు. ఇదే అలుసుగా చూసుకొని వారి ఇష్టానుసారంగా తప్పుడు అసెస్మెంట్ నెంబర్లతో తప్పుడు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేస్తూ కుటుంబాలలో వివాదాలకు దారి తీస్తుంది అని బాధితులు ఆరోపిస్తున్నారు. మాచారెడ్డి మండలం గజా నాయక్ తండాలోని మాచారెడ్డి మండల కేంద్రంలోనూ ఇలాంటి నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ జరిగిన సందర్భంలో చాలానే ఉన్నాయి రాజంపేట బిక్కనూర్ బీబీపేట దోమకొండ మండలాల్లో అసైన్మెంట్ నంబర్ల ఆధారంగా అక్రమ రిజిస్ట్రేషన్లు పెద్ద మొత్తంలో జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి ఇలాంటి రిజిస్ట్రేషన్ వల్ల ఒక బాధితురాలు తన భర్త నుండి రావాల్సిన ఆస్తిని కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి పునరావృతం కాకుండా అధికారులు శాఖా పరమైన, న్యాయపరమైన తగు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు కలెక్టర్ అక్రమ రిజిస్ట్రేషన్లు అసైన్మెంట్ నెంబర్ జారీపై సమగ్ర విచారణ జరిపి నిజమైన వారికి న్యాయం జరిగేలా చూడాల్సిన అవసరం ఉందని యువకులు మేధావులు కోరుతున్నారు

## మహిళను ఢీకొన్న ద్విచక్ర వాహనం.. అక్కడికక్కడే మృతి చెందిన మహిళ

గజ్వేల్ ప్రతినిధి, జూన్ 03,(తెలంగాణ పత్రిక):రోడ్డు దాటుతున్న మహిళను ద్విచక్ర వాహనం ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలో వెలుగు చూసింది. హైదరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న ద్విచక్ర వాహనం రోడ్డు దాటుతున్న మహిళను ఒక్కసారిగా బలంగా తగలడంతో మహిళ ప్రాణాలు విడిచింది. మృతి చెందిన మహిళ కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామానికి చెందిన లగిశెట్టి మణెమ్మ అని సమాచారం. ఘటనా స్థలికి చేరుకున్న కుకునూరుపల్లి పోలీసులు ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనాన్ని, వ్యక్తినీ అదుపులోకి తీసుకున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాద సమాచారం అందుకున్న 108వాహనం గజ్వేల్ నుండి ప్రమాద స్థలికి చేరుకోవడంలో తీవ్ర ఆలస్యం కావడం పట్ల ఘటన స్థలం లో ఉన్న ప్రజలు తీవ్ర ఆవేదన చేయడం గమనార్హం.

## ప్రజా సమస్యల పరిష్కారానికి భూ భారతి :జువ్వాడి నర్సింగ్ రావు



మెట్ పల్లి జూన్ 03: (తెలంగాణ పత్రిక ):మెట్ పల్లి మండలం విట్టం పేట గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతుల స్వీకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. అనంతం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా అభివృద్ధి సంక్షేమం ద్యేయంగా కృషి చేస్తుందని గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులను తొలగించేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు.

## రైతులు భూ భారతి చట్టాని సద్వినియోగం చేసుకోవాలి : అసిస్టెంట్ కలెక్టర్ రాంబాబు



మునగాల – ప్రతినిధి, జూన్ 3, (తెలంగాణ పత్రిక)భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం కొక్కిరేణి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రైతుల భూ భారతి చట్టాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. భూ సమస్యలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు.రైతులతో రెవెన్యూ సంస్థల యొక్క ఉ ద్దేశము దాని ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. ఈ సమావేశంలో 39 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ భూసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఆర్ఐ రామారావు, సునీల్ గవస్కర్, అశోక్, శ్రీను, సంపత్ రైతులు పాల్గొన్నారు.

## రాజన్న కోడల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక పర్యవేక్షణ.

వేములవాడ, జూన్ 03వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో అకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు.పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పారిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు. కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.



## సి.ఎం.రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 03 (తెలంగాణ పత్రిక )ఈ నెల 6వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా అధికారులంతా అప్రమత్తంగా ఉ ంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.మంగళవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పోలీస్ , రెవెన్యూ శాఖ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,ఇ ఇ అర్ అండ్ బి,ఎస్సీ ఇరిగేషన్,ట్రాన్స్ పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయితీ, ఈ ఈ పంచాయతీ రాజ్, వైద్య శాఖ,మిషన్ భగీరథ, ట్రాన్స్ కో,హార్టికల్చర్ డిపిఆర్ఓ,సివిల్ సప్లై, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్ల పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సంపూర్ణ సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు.భద్రత ఏర్పాట్లు,శాంతి భద్రతలు,పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను,అగ్నిమాపక పరికరాలను,సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను,అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను,



రోడ్ల మరమ్మత్తుల పనులను అర్.అండ్.బి,అధికారులు ,శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ,ఈ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి,జెడ్పీ సీఈఓ శోభారాణి,డిఆర్డిఏ నాగిరెడ్డి,ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్,పోలీస్ అధికారులు,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు



నార్సింగి జూన్ 03 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ ఇన్చార్జి అధికారి హరి ప్రసాద్ అన్నారు.మండల కేంద్రంలోని అగ్రొస్ రైతు సేవా కేంద్రం తో పాటు పలు ఎరువుల దుకాణాలను స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తో పాటు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ అగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు పలు దుకాణాలలో తనిఖీలు నిర్వహించామని తెలిపారు.తనిఖీ లో భాగంగా స్టాకు,స్టాకు రికార్డులను పరిశీలించామని దాదాపు అన్ని చోట్ల రికార్డులు సరి పోయాయని అన్నారు. ప్రస్తుతం వాన కాలం పంటల సమయము నడుస్తున్నందువల్ల రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులను పంట కోత పూర్తయ్యేవరకు కాపాడుకోవాలని,అవసరమైతే కొన్న బిల్లు ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు.నకిలీ విత్తనాలు అమ్ముతునట్లు తెలిస్తే తమ దృష్టికి తేవాలని,వారి పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## భూభారతి అవగాహన సదస్సు సమావేశంలో పాల్గొన్న: గడుగు గంగాధర్ ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03నిజామాబాద్ జిల్లా అర్బన్ నియోజకవర్గంలోని సిఎస్ఐ గ్రౌండ్ లో నిర్వహించబడిన భూభారతి కొత్త చట్టం గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం రైతులందరికీ భూభారతి గురించి అవగాహన కల్పించాలని పెద్దలు కోరారు.భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణకు కోసం భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ఏప్రిల్ 14న 2025 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ తెలంగాణ భూ పరిపాలనలోని ధరణి స్థానంలో కొత్తగా ఆర్.ఓ.ఆర్ చట్టం భూభారతి పోర్టల్-2025 ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు.భూభారతి చట్టం వలన రైతులకు ఇబ్బంది కలగకుండా దీనివలన చాలా ప్రయోజనాలు ఉ న్నాయి అని అన్నారు. భూధార్ అంటే ప్రతి మనిషికి ఆధార్ కార్డు అలాగా ప్రతి భూకమతానికి ప్రత్యేక సంఖ్యతో కూడిన భూదార్ సేవలు.. గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలు,చట్టబద్ధ హక్కుల నమోదు,సాదా బైనమాల క్రమబద్ధీకరణ, పగడ్బందీగా మ్యుటేషన్, భూ రికార్డుల సవరణ... భూ హక్కుల కల్పన ఇలా చాలా ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్ ఎమ్మార్వో విజయకుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రభాకర్,మరియు సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశారదన్ స్కూల్ పేరు పక్కన "ఇండియన్ పబ్లిక్ స్కూల్" తోక పేరును తొలగించాలి

కామారెడ్డి, జోన్ 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల విద్యాశాఖ అధికారి జోసఫ్ కి ఆయన కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల సాయికృష్ణ మాట్లాడుతూ "సదాశివ నగర్ మండలం కేంద్రంలోని విశారదన్ పాఠశాల యాజమాన్యం విశారదన్ పాఠశాల పేరు కాకుండా "ఇండియన్ పబ్లిక్ స్కూల్ "అని తోక పేరు తగిలించుకొని కొనసాగిస్తున్న విశారదన్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విశారదన్ పాఠశాలకు మండల కేంద్రంలో పర్మిషన్ ఉంది, కానీ విద్య హక్కు చట్టం ప్రకారం ,విద్యాశాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా "విషారదన్"ఇండియన్ పబ్లిక్ స్కూల్ తోక పేరు పెట్టి కొనసాగిస్తున్న టువంటి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి డి ఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకీ ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామ గ్రామానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి నాణ్యమైన విత్తనాల పంపిణీ



తెలంగాణ పత్రిక జూన్ రాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారిచే గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ కార్యక్రమంను గౌరవనీయులు తెలంగాణరాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిచే వీడియో కాన్ఫరెన్స్( ధృష్య శ్రావణ మాధ్యమం) ద్వారా ప్రారం భించారు ఈ కార్యక్రమం ద్వారా పంపిణీ చేసిన విత్తనాల వివరాలు: పెసర్లు. కందులు. తదుపరి వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన పై విత్తన వివరాలు అనగా కంది,పెసర,వరి మరియు జొన్నల యొక్క యాజమాన్య పద్ధతుల గురించి కూలంకషంగా రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లంపల్లి మరియు ఇందూర్ పిఏసిఎసి చైర్మన్లు నాగిషెట్టీ పాటిల్ మరియు హనుమంత్ గార్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు గారు,వీరభద్ర ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రభాకర్ ,వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు విత్తన పంపిణీ చేసిన రైతులు పాల్గొన్నారు

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ:రంజిత్

ఎల్లారెడ్డి, జూన్3(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండల కేంద్రంలోని ఆరవల్లి హెూటల్ సమీపంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు వాహనాలను ఎస్సై రంజిత్ తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు.మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని,అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను,నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సేవాలాల్ చూపిన మార్గంలో

# బంజారాలు పయనించాలి

### ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్

ఎల్లారెడ్డి, జూన్3, (తెలంగాణ పత్రిక)బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ అశోక్ కల్యాణ వేదికలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సర్వసభ సమావేశాన్ని ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కామారెడ్డి జిలాల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా బంజారా సేవా సంఘం అధ్యక్షులుగా రాథోడ్ సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా బానోత్ శ్రీనివాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ మాట్లాడుతూ.... సమాజ శ్రేయస్సుకు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన తోవ ఆదర్శం అన్నారు. తాండల ఏర్పాటుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. బంజారాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత కృషి చేస్తుందని తెలియజేశారు. స్వరాష్ట్రంలో బంజారాల వికాసం సాధించాలని గొప్ప సంకల్పంతో తాండలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు కోసం తన వంతు కృషి చేయడం జరిగిందని తెలియజేశారు. బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ జయంతిని అధికారికంగా చేయడం కొరకు గత ప్రభుత్వంలో తాను కీలకంగా పనిచెసి వేడుకలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసేలా బంజారాలపై ఉన్న ప్రేమఅభిమానం చాటుకున్నానని తెలిపారు. ఒకప్పుడు బంజారాలు అంటే గుట్టల్లో ఉండేవారు వారికి సరైన



వసతి రోడ్డు సౌకర్యం,కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఇప్పుడు ఆపరిస్థితి పూర్తిగా మారిపోయిందని తెలిపారు. ఒకప్పుడు బంజారాలు అంటే గుట్టల్లో ఉండేవారు వారికి సరైన వసతి, రోడ్డు సౌకర్యం,కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఇప్పుడు ఆపరిస్థితి పూర్తిగా మారిపోయిందని అన్నారు. గిరిజనులు వారి సమావేశాలు నిర్వహించుకోవడానికి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం చెసి వసతి సౌకర్యలు అందుబాటులో ఉండేలా చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ సింగ్,మాజీ ప్రధాన కార్యదర్శి అంబర్ సింగ్,బాబుసింగ్,ప్రతాప్ సింగ్,మోతిసింగ్,మోతిరం,గణేష్ నాయక్,ప్రవీన్ నాయక్,ప్రకాష్ నాయక్,ఆనంద్ రావు,బాల్ సింగ్,లచ్చిరాం నాయక్,రమేష్ నాయక్,వివిధ తాండల నాయకులు,కారోబారులు పాల్గొన్నారు.

## భీమ్రావుపల్లిలో భూభారతి

# రెవిన్యూ సదస్సు ప్రారంభం

నార్సింగి జూన్ 03 తెలంగాణ పత్రిక :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతీ చట్టం అమలుకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల పరిధి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయం లో భూ భారతీ లో సమస్యల పరిష్కారం పై సిబ్బందికి తర్ఫీదు నిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మంగళవారం భీమ్ రావ్ పల్లి లో సదస్సును ఏర్పాటు చేశామని ఇప్పటి వరకు గ్రామం నుంచి ఐదు ఫిర్యాదులు అందాయని ఫిర్యాదుకు స్వీకరించి వాటి రసీదులను ఇవ్వడం జరిగిందని అన్నారు. సదస్సులో తహశీల్దార్ టీమ్ లీడర్ గా సిబ్బందికి హెల్ప్ డెస్క్ ఆన్లైన్ రికార్డు వెరిఫికేషన్ మానువల్ రికార్డు వెరిఫికేషన్ అప్లికేషన్ ఫైలింగ్ కౌంటర్ అప్లికేషన్ రిసీవ్డ్ కౌంటర్ డైలీ రిపోర్ట్ ఐదు కౌంటర్ల లో విధులు నిర్వహిస్తారని వివరించారు. సదస్సులో అందిన ఫిర్యాదుల స్వభావం భూ సమస్య ప్రకారం ఇక్కడే పరిష్కారం చేస్తామని ఫిర్యాదు ఆమోదించ బడిందా తిరస్కరణ కు గురి అయ్యిందా అన్న విషయం సభ ముగిసే సమయానికి అర్జీ దారులకు తెలుపుతామని అన్నారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం




మండలంలోని 7 గ్రామాలలో ఉదయం 9 గం నుంచి సాయంత్రం 4 వరకు ఆయా గ్రామాలలో జరిగే సదస్సులో ఫిర్యాదులను స్వీకరించి రసీదు సమస్య పరిష్కారం చేస్తామని రైతులు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్ సర్వే శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పాసైన గిరిజన విద్యార్థులు పోటీ పరీక్షల స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవ్వాలి:ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి



ఏటూరునాగారం(ములుగు) జూన్3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్::ఐటిడీఏఏటూరునాగారం ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పరిధిలోని డిగ్రీ పాసైన గిరిజన అభ్యర్థులను స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఎంపికైన ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక కై గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్, రైల్వేస్, యస్.యస్.సి. మరియు ఇతర ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన ఫౌండేషన్ శిక్షణ తరగతులను రెసిడెన్షియల్ పద్దతిలో ఉచిత కోచింగ్ ఇవ్వడంజరుగుతుంది. ఇందులో భాగంగా గతంలో ఎలాంటి శిక్షణ సౌకర్యం పొందని ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి స్క్రీనింగ్ పరీక్ష ఎంపిక కై studycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా కోరబడుచున్నవి. ఇట్టి దరఖాస్తులను 10-06-2025 సాయంత్రం 5:00 గం. వరకు గడువు ఇవ్వనైనది. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో ఉచిత శిక్షణా తరగతులు అనుభవము కలిగిన నిష్ణాతులైన శిక్షకులచే శిక్షణ ఇవ్వబడును. అర్హత గల్గిన గిరిజన అభ్యర్థులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ ఏటూరునాగారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7569951515 మరియు 8328546015 నెంబర్లకు పని దినాలలో ఉదయం 10:30 గం. నుండి సాయంత్రం 5:00 గంటల లోపు సంప్రదించగలరు.

## కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది:-జిల్లా ఎస్పీ

వనపర్తి జిల్లా పెబ్బేరు జూన్ -03( తెలంగాణ పత్రిక): శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలోకరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి, శ్రీరంగపురంలో హొంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్ కరాటే విద్యార్థులకు బెల్టుల అందజేసారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ..కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు, జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం,నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేసారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హొంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై, రవి సాగర్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హొంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడి శాతం పెరుగుతుంది : శాస్త్రవేత్త రామకృష్ణ బాబు

మునగాల - ప్రతినిధి, జూన్ 3, (తెలంగాణ పత్రిక)జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా అమలు చేస్తున్న "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని మంగళవారం మునగాల మండల రైతువేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త రామకృష్ణ బాబు పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, పెసర పంటలలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేశారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ఇద్దరు వరి రైతులకు కేఎన్ఎం -1638 రకం, ఒక్కరికీ పెసర్లు ఏంజీజీ-385 విత్తన బ్యాగులను అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించబడినది. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయి. ఈ రైతులు వారికి అందించిన విత్తనాలతో అర ఎకరం భూమిలో పంట సాగు చేసి పండించిన తర్వాత ఆ పంటను తిరిగి రైతులకు మాత్రమే అమ్మాలి. పంట పూర్తయ్యేలోపులు చాలాసార్లు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆ పంటను సందర్శిస్తారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ



తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించబడింది. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి.రాజు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, రేష్మ, భవాని, నాగు రైతులు యాదగిరి, వెంకట్ రెడ్డి, నగేష్, కోటిరెడ్డి, నాగయ్య, వీరారెడ్డి, సైదులు, కపిల్, రామయ్య, అరవింద్, మట్టయ్య, రాధాకృష్ణ, కృష్ణ, శ్రీనివాస్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడం సంతోషకరం

మంగపేట,జూన్03(తెలంగాణ పత్రిక)ప్రభుత్వం ఏర్పాటు అయినా సంవత్సరానికే నలభై ఆరు ఇందిరమ్మ ఇల్లులు మా గ్రామ పంచాయతికి ఇచ్చినందుకు మంత్రి సీతక్కకి ధన్యవాదాలు నిరుపేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచిన ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో నర్సింహాసాగర్ గ్రామములో పార్టిలకు అతీతంగ నిరుపేదలను గుర్తించి ఇవ్వగా తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొంతమంది చిల్లర నాయకులు మేమే నాయకులం అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని గ్రామములో చిచ్చులు పెడుతూ అమాయక ప్రజల అవసారాలతో ఆడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హరికృష్ణ,ఇందిరమ్మ కమిటీ నాయకులు అన్నారు గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గుర్తు రాని పేదలు ఇవ్వాల అధికారం పోగానే గుర్తురావడం హాస్యపధంగ ఉ ందన్నారు పదహేను ఏళ్లుగా అధికారం లో ఉంటున్న బిజెపి ప్రభుత్వములో ఎంతమంది పేదలకు ఇల్లులు ఇచ్చారో ప్రజలందరికి తెలుసన్నారు ఈ పూటకో పార్టీ మారే బూటకపు బిజెపి కార్య కర్తలకయిన అయిన కనీస జ్ఞానం ఉండాలని ఎద్దేవ చేశారు గ్రామములో ఎటువంటి మంచి పనులు



జరిగిన దరిద్రపు ఆలోచనలతో ప్రతి మీటింగ్ లో చిల్లర వ్యవహారాలు చేస్తూ గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని కేవలం వారి రాజకీయ లబ్ది కొరకు చిల్లర వ్యవహారాలు చేసే వారు తమ పద్దతి మార్చుకొవాలని అన్నారు బి,ఆర్,ఎస్ బిజెపి రాజకీయ చరిత్రలో ఎన్నడైనా ఇన్ని ఇల్లులు ఇచ్చారా గ్రామానికి ఇంత అభివృద్ధి చేశారా? వారే చెప్పాలన్నారు పద్దతి మార్చుకోకపోతే ప్రజా క్షేత్రములొనే తగిన బుద్ధి చెప్తామని అన్నారు ..

## చెక్ డ్యాములు కాదు నీ ఇల్లు బ్లాస్ట్ చేయించుకో

### మాజీ మంత్రి అల్లోల :





సోన్ మండల ప్రతినిధి జూన్ 3:( తెలంగాణ పత్రిక) గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు ఉపయోగపడే చెక్ డ్యాములను స్వర్ణ వాగుపై నిర్మించింది, ఆయా గ్రామాలలో అవసరాన్ని బట్టి కొన్ని చెక్ డ్యాములను నిర్మిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే అనాలోచితంగా వాటిని అధికారులతోని బ్లాస్టింగ్ చేయించడం ఎంత మట్టుకు సమంజసం అని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం ఉదయం సోన్ మండలంలోని సాకర గ్రామంలోని చెక్ డ్యామ్ను ఆయన సందర్శించారు. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నటువంటి చెక్ డాం లను కూల్చివేయడం సరి అయిన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వాటి ద్వారా గ్రామాలలో సాగునీరు భూగర్భ జలాలు ఎంతో అందుబాటులోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఇంతటి దుర్మార్గమైన పనికి పూనుకున్న ఎమ్మెల్యే పై వెంటనే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకట నరసయ్య, భీమ్రావు, సాల్మన్ రాజు, నర్సింగరావు, నవీన్, రవి, వెంకట్రావు, వి డి సి సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో కూడా ఎవరిని సంప్రదించకుండా ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ తక్కల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరేష్ యాదవ్, సోన్ మాజీ సర్పంచ్ వినోద్ కుమార్, మంజులాపూర్ పిఏసిఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు బండి లింగన్న, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసం కన్నయ్య మృతి

### ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువనేత కుంజ సూర్యరామ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూన్ 03. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ఎంచుగూడ కాంగ్రెస్ పార్టీకి చెందిన, వాసం కన్నయ్య, ఎన్పీడీసీఎల్ వాసం సారంగపాణి నాన్న. అనారోగ్యంతో మృతి చెందారు. వారి స్వగృహంలో భౌతిక కాయానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువనేత కుంజ సూర్యరామ్. వారు మాట్లాడుతూ... వాసం కన్నయ్య మరణ వార్త మేము జీర్ణించుకోలేకపోతు న్నాము. వారు పార్టీ కోసం ఎన్నో సేవలు చేశారు. వారి సేవలను మరచిపోలేమని, స్వర్గలోకానా వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని మనసారా వేడుకుంటూ... శ్రద్ధాంజలి ఘటిస్తూ...



నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కమిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్యుటిఎఫ్ బడిబాట కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా విద్యా శాఖ అధికారి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 03 :మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం. నాణ్యమైన విద్యను పొందుదాం ఫీజుల భారాన్ని తగ్గించుకుందాం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రచార జాతా కరపత్రాలను జిల్లా విద్యా శాఖ అధికారి పి. అశోక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచే కార్యక్రమాన్ని టిఎస్యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం అభినందనీయం అని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయు లందరు బడిబాట కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్,జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జి. గంగాధర్,జిల్లా ట్రెజరర్ ఎన్.రాజారామ్,జిల్లా కార్యదర్శి వి.సాయన్న,జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.బాజన్న,టి.లింగం పాల్గొన్నారు.



# నాణ్యమైన విత్తనమే రైతన్నకు నేస్తం



నార్సింగి జూన్ 03 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన రైతులకు అవగాహన నిర్వహించారు.వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం నాణ్యమైన విత్తనం రైతన్న నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాలను డాక్టర్ శ్వేత (పిజెటిఎయు) ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం నుంచి ప్రభుత్వం ప్రతి రెవిన్యూ గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులకు విత్తనాలు పంపిణీ చేశామని అన్నారు. రైతుల పంట పొలాల్లో సొంతంగా విత్తనాలు తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యల మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త ఉదయ్ కుమార్, అప్పారావు, (ఐఆర్ఆర్) శాస్త్రవేత్త ప్రసన్న పాండే, ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ,రైతులు తదితరాలు పాల్గొన్నారు.

# అపదమొక్కులవాడు తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న నెహ్రూ నాయక్



డోర్నకల్, జూన్ 3 (తెలంగాణ పత్రిక): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆ ఏడుకొండల వెంకటేశ్వరుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ ఆకాంక్షించారు. తిరుమల క్షేత్రంలో స్వామివారి దివ్య దర్శనం తమ కుటుంబానికి మానసిక ప్రశాంతతను, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని ఆయన వివరించారు. భగవంతుని అనుగ్రహం ప్రజలందరిపై నిరంతరం ఉండాలని, ఆశించిన ఫలితాలు అందరికీ సిద్ధించాలని ఆయన కోరారు.

# పినపాక ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన మెడికల్ ఆఫీసర్



పినపాక,, జూన్ 03 ( తెలంగాణ పత్రిక):ఆశ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డ్స్ ను మంగళవారం మెడికల్ ఆఫీసర్ స్పందన పరిశీలించారు. మండలంలోని జ్వర పీడితుల వివరాలు, పరిసర ప్రాంతాలలో సీజనల్ వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మధు, దుర్గ భవాని, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. సి డి సి మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈ యొక్క రక్తదాన శిబిరంలో 52 మంది రక్తదానం చేయడం జరిగినది. మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో 52 మంది రక్తదానం చేయడం అనేది కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడారు. సంగారెడ్డి కాంసెన్సీని అనుసరించుకుని ఆయన ముందడుగు వేస్తుంది వారని ఆయన జ్ఞాపకార్థం జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలపడం జరిగినది. మాటకు కట్టుబడి ఉండి మనిషితో ఎవరైనా కలిసి నడుస్తారని హరీష్ రావు అంటే మాటకు కట్టుబడి నెంబర్ వన్ డబుల్ షూటర్ మనిషని ఆయన జ్ఞాపకం చేస్తూ రక్తదానం చేశారని తెలిపారూ. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు అయినటువంటి చింత సాయినాథ్, మరియు డాక్టర్ శ్రీహరి, విజయ్ అన్న రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మరియు రక్తదానం చేసే అభిమానులు అందరూ పాల్గొన్నారు.



## రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు

# వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- వరద పరిస్థితుల నిర్వహణకు ప్రణాళికా బద్ధంగా సన్నద్ధం కావాలి- నీటి వనరుల పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి- గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించి, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి- వానాకాలం సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 03 ( తెలంగాణ పత్రిక ) రాబోయే రోజులలో జిల్లాలోని వరద పరిస్థితుల నిర్వహణకు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా, ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వానాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై పై అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వానాకాలం ముగిసే వరకు గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, ఫాగింగ్ యంత్రాల పనితీరు పరిశీలించాలని, గ్రామాలలో అంతర్గత రోడ్లలో కూడా ఫాగింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితిలోనూ నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించవచ్చని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఇండ్లను తనిఖీ చేస్తూ, నీటి నిల్వ నివారణకు, తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ మలేరియా అటువంటి వ్యాధులను వ్యాప్తి చెంది దోమలు అధికం అవుతాయని, వీటి నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, పాములు ఎక్కడ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్స్ పరిధిలో ఎక్కడ దోమల బెడద ఉండకుండా జాగ్రత్త వహించాలన్నారు.చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంట లలో ప్రస్తుత నీటి నిల్వలు, వరద ను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉండాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైపు లీకేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను



మట్టితో పూడ్చి వేయాలని అన్నారు. హాస్టల్స్ లలో సెప్టిక్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ కాలిందిని, ఈ ఈ పి ఆర్ గిరీష్ బాబు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు జన్మదిన ఫ్లెక్సీలను

# తొలగించడం హేయమైన చర్య

**- రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు పరాకాష్ట.....!- తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్.- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్**




హుజురాబాద్, జూన్ 03 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ స్థానిక పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఆర్థిక శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల ఫ్లెక్సీలను, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం సిగ్గుచేటని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెండు శాఖలకు మంత్రిగా కొనసాగిన హరీష్ రావు కు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీలు తొలగించడం చాలా విడ్డూరంగా ఉందని, గత రెండు దఫాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి కార్యక్రమాలు చేసుకునే ఇతర పార్టీ మాజీ మంత్రులకు, మాజీ సిఎంలకు, బిఆర్ఎస్ పార్టీ నిరంకుశంగా, కర్కోషకంగా వ్యవహరించలేదని, ప్రతి పార్టీ నాయకుని తగిన గుర్తింపు ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేదో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రుల జన్మదిన వేడుకలను జరుపుకోవడానికి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ఆ మంత్రుల యొక్క ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకుంటే రేవంత్ రెడ్డి సర్కార్ తొలగించడం సరైనది కాదని బండ శ్రీనివాస్ తెలిపారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కొనసాగుతారని, అలాగే మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్ ఉంటారని తెలిపారు. జనం మెచ్చిన నాయకుడు మాజీ మంత్రి హరీష్ రావు అని, ఎప్పుడు ప్రజలకు అండగా తోడుండి, ప్రజా సమస్యలను తీర్చే గొప్ప వ్యక్తి హరీష్ రావు అని, అలాంటి వ్యక్తి పోస్టర్లను చించి వేయడం, తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైనది కాదని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు.

## రెవెన్యూ సదస్సులు ప్రజల సమస్యల

# పరిష్కారానికి అవకాశాన్నిస్తాయి

**-ధర్మసాగర్ మండల రెవెన్యూ అధికారి జి సదానందం**



ధర్మసాగర్ జూన్ 3 (తెలంగాణ పత్రిక):ధర్మసాగర్ మండలంలోని సోమదేవరపల్లి గ్రామంలో మంగళవారం భూ భారతి రెవిన్యూ సదస్సును ధర్మసాగర్ మండల తహసిల్దార్ జి సదానంద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు ప్రజల భూ సమస్యల పరిష్కారానికి అవకాశాన్నిస్తాయని అన్నారు. 95 భూ సమస్యల దరఖాస్తులు మాకు అందాయనీ వాటిలో 2 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించామని ఈ భూభారతి రెవెన్యూ సదస్సు సమావేశంలో ఎక్కువగా సాదా బైనమా కేసులు ఉండగా 4 వారసత్వం కేసులు 4 ఆర్ ఓ ఆర్ విజ్ఞప్తి కేసులు కూడా నమోదయ్యాయనీ రెవిన్యూ అధికారులు గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి సదస్సులు ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడానికి స్పందించడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సంతోష్ కుమార్ గిర్దావర్లు స్పందన అనిత ఇతర తహసిల్దార్ కార్యాలయ సిబ్బందీ తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూసదస్సు విజయవంతంగా నిర్వహించబడినందుకు సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి



తుర్కపల్లి, జూన్ 3 (తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ 6వ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి సుమారు 1500 కోట్ల తో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా వెనుకబడిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సోనియా గాంధీ అప్పగిస్తే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. గంధ మల్ల 1.4 టీఎంసీల కోసం సుమారు 700 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి, మండలంలో ఎస్సీ ఎస్టీలు అధికంగా ఉన్నారని అందుకోసం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవరానికి, యాదగిరిగుట్టలో 25 కోట్లతో వేద పాఠశాల, కొత్తగా ఏర్పడిన మోటకొండూరు మండలంలో మూడు ప్రభుత్వ భవనాలకు 15 కోట్లతో, కొలనుపాక కాల్వపల్లి బ్రిడ్జిల నిర్మాణానికి 15 కోట్లతో, యాదగిరిగుట్ట ప్రాంతంలో 20 ఎకరాల్లో 170 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు, 10 కోట్లతో గోదాముల నిర్మాణానికి సుమారు 1500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్చిస్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకెన్ వెంకటేష్,, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



మునగాల – ప్రతినిధి, జూన్ 3, (తెలంగాణ పత్రిక)? మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన కాసాని వీరయ్య అనే గీత కార్మికుడు మంగళవారం తాటిచెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడడం జరిగింది. ఈ ప్రమాదంలో వీరయ్య కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన కాసాని వీరయ్య కు ప్రభుత్వం ఎక్స్గ్రేసియా చెల్లించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

# జన హృదయా నేత పుట్టిన రోజు వేడుకలు



ఆమనగల్లు జూన్3 తెలంగాణ పత్రిక :తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ నివాసంలో మంగళవారం కలిసి శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా, ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతులకు పలు గ్రామాలలో శిక్షణ కార్యక్రమం..

వీణవంక ప్రతి నిధి,జూన్ 3( తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వల్బాపూర్,రెడ్డిపల్లి , ఘన్ముక్ల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా. కృష్ణవేణి కేవికె నుండి డా. వెంకటేశ్వర రావు. సీనియర్ శాస్త్రవేత్త, డా.మహేష్ శాస్త్రవేత్త,ప్రభాకర్ మత్స్య శాస్త్రవేత్త శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి గణేశ్, సంగీత రైతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో అన్నదానం



కామారెడ్డి , జూన్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కల్కి నగర్ లో గల శ్రీ స్వర్ణయుగ కల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ప్రతి మంగళవారం ఆరోగ్య పూజ మరియు అన్నప్రసాద కార్యక్రమాన్ని గడిచిన నాలుగు సంత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని,నేటి అన్నప్రసాదాని కి దాతగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్,ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముందుకు రావడం జరిగిందని, వారికి ఆలయ సేవకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించాలనుకునే దాతలు ఎర్రం చంద్రశేఖర్ 9849601438 ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయ సేవకులు ఎర్రం చంద్రశేఖర్,ఎర్రం విజయ్ కుమార్,డాక్టర్ బాలు,సిద్ధంశెట్టి శ్రీనివాస్,సంతోష్,వినోద్,స్వరూప లు పాల్గొన్నారు

## ఇప్పేపల్లి లో రెవెన్యూ సదస్సు కార్యక్రమం




తెలంగాణ పత్రిక జూన్ 03 జహీరాబాద్ మొగుడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది, భూ సమస్యలు రైతులకు అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ సిద్ద రెడ్డి , సాయి కిరణ్, వీరన్న మరియు రైతులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## భూ భారతి -రెవిన్యూ సదస్సులు.



హుజురాబాద్ జూన్ 03 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలం విల్లాసాగర్ గ్రామంలో మంగళవారం రోజు భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సదస్సులో మొత్తం 71 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షించినారు. తహశీల్దార్ నల్ల వెంకట రెడ్డి నాయబ్ ,తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ,శంకర్ , ఎంపీఎస్వో,సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

గంగాధర (తెలంగాణ పత్రిక) జూన్ 3 :గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగాప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా ఏలగందుల నుండి గర్షకుర్తి గ్రామానికి అక్రమంగా ఇసుక సరఫరా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పెద్ద అచ్చంపల్లి వద్ద ఎస్సై వంశీకృష్ణ పట్టుకున్నారు. వారిని విచారించగా కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన ఎపి 15 టిబి 5810 నంబర్ గా గల ట్రాక్టర్ ఓనర్ బోనాల పరశురామ్, డ్రైవర్ బొంతపల్లి అనిల్ కుమార్ దని, రెండవ వాహనం టిఎస్ 02 యుబి 9082 నంబర్ గల ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ రాచకొండ రమేష్ లది అని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

తల్లాడ ,( తెలంగాణ పత్రిక ) తల్లాడ రైతువేదిక నందు వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ యూనివర్సిటీ చేపట్టిన విత్తుకొద్దీపంట కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతులకు వరి వరంగల్ -44 (సిద్ది) అనే రకం మరియు పెసర రకం (ఎం జి జి 385 )అనే రకాన్ని కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్, శ్రీ డా. కే . రవి కుమార్ గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీ %వీణ% .తాజుద్దీన్ గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యూనివర్సిటీ నుంచి యూనివర్సిటీలో తయారైన మూల విత్తనాలను(ఫౌండేషన్ సీడ్ )రైతు స్థాయిలో రైతులకి ఇచ్చి విత్తనాలను ఉత్పత్తి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# మేడారం మహా జాతర-శాశ్వత పనులు చేపట్టాలి

## అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.:మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) జూన్ 03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షెడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు.

జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, 3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని, త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ఏర్పాట్లుపర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు



తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళికరూపొందించుకోవాలని తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు. భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను అందుబాటులో ఉంచాలి

కామారెడ్డి, జూన్ 3( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామా రెడ్డి జీల్లా లో జరుగుతున్నా వివిధ ప్రభుత్వ పనులకు సంభందించి ఎంత మేరకు ఇసుక అవసరము ఉందో దీనిని తెలాంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ద్వారా ఇసుక బల్క్ బుకింగ్ చేసుకొనుటకు జిల్లాలో ఇసుక సరఫరా అవసరము గురుంచి వివిధ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్లతో సమావేశము నిర్వహించడం జరిగింది. అదేవిధంగా స్థానిక అవసరాల నిమిత్తము 1,2, 3 ఆర్డర్ స్ట్రీమ్ లలో తీసే ఇసుకపై నిఘాను పటిష్టము చేయవలసిందిగా ఆదేశించారు. కావున జిల్లాలో అన్ని ప్రభుత్వ విభాగాలు తమకు కావలసిన ఇసుకను తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ యొక్క ఆన్లైన్ పోర్టల్ sand.telangana .gov .in ద్వారా మాత్రమే ఇసుకను బుక్ చేసుకోవలసిందిగా సూచించారు. ఈ సమావేశానికి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , శ్రీ విక్టర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ ), శ్రీ పి. నాగేష్ ,(సహాయ సంచాలకులు,, గనులు భూ గర్భ శాఖ ), విఠలేశ్వర్



(ప్రాజెక్ట్ ఆఫీసర్ ,శ్రీ రవి శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ - బి , ఎం. శ్రీనివాస్ రెడ్డి , జిల్లా ఇరిగేషన్ అధికారి , శ్రీ డ్. రమేష్ , మిషన్ భగీరథ ఈ ఈ , ఇతర ఇంజనీరింగ్ విభాగ అధికారులు పాల్గొన్నారు.

## రైతే విత్తనం తయారు చేసుకోవాలి- రైతే రాజు కావాలి

### ఏఎంసి చైర్మన్ భీమానాయక్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 03. వలిగొండ రైతు కొన్ని మెలకువలు పాటించి తన పొలంలో పండించే పంటను విత్తనంగా తయారు చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ బీమానాయక్ సూచించారు మండల పరిధిలోని ఎం తుర్కపల్లి గ్రామంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు సొంతంగా విత్తనం తయారు చేయడం వల్ల గ్రామంలో వీటి కొరత ఉండదన్నారు మిగిలిన రైతులకు అమ్ముకుని ఆర్థికంగా ఎదగాలన్నారు ప్రధానంగా విత్తనం శుద్ధి చేసుకుంటే అధిక దిగుబడులు సాధించొచ్చు అన్నారు రైతులు సాంకేతిక సలహాలు పాటించాలన్నారు ప్రతి రైతు నాట్లు వేయు దశ మొదలుకుని పంట కూత వరకు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు పంట పండించేటప్పుడు ప్రతి దశలో క్షేత్ర పరిశీలన చేసి నాణ్యమైన విత్తన తయారీకి సహకరిస్తామన్నారు రైతులు తమ వంతు సహకారం అందించాలన్నారు



వరి రకం కేఎన్ఎం 1638.60 కిట్లు పెసర్లు డబ్ల్యు జిజి 30 కిట్లు రైతులకు అందజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్స్ ఏడిఏ వెంకటేశ్వరరావు.ఏవో ఆంజనీదేవి క్లస్టర్.ఏఈఓలు నాయకులు పాశం సత్తిరెడ్డి యుగేందర్ రెడ్డి నరేందర్ రెడ్డి బత్తిని సహదేవ్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలి

### - డీఈఓ డి ఐ ఈ ఓ అధికారులకు టియుడబ్ల్యూజే (ఐజేయు)వినతి


వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 03 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్య సంస్థలలో ఉచిత విద్యను అందించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ, డిఐఈఓ లను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రావు, సీనియర్ పాత్రికేయులు ఊషన్నలు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రతి ఏడాది అందించే విధంగా ఈ ఏడాది కూడా ఉచిత విద్యను అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కలిసి జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్యతోపాటు రాయితీతో కూడిన విద్యను అందించే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అనంతరం ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి వినోద్ కుమార్ ను కలిసి ప్రవేట్ జూనియర్ కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రాజు, వార్త స్టాఫ్ రిపోర్టర్ విజయ్, ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ టి అరుణ్ రాజ్, ఎన్టీవీ అంజి,99 టివి వే టు న్యూస్ నరసింహ రాజ్, బిగ్ టీవీ అరుణ్, మనం డివిజన్ రిపోర్టర్ దాచ హరీష్,ఉర్దూ రిపోర్టర్ కమల్,6టివి ముక్తర్,ఎన్





ఎం టివి జియా,మన తెలంగాణ రిపోర్టర్, సురేష్, ఫోటో గ్రాఫర్ మహేష్ సింగ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్ మారుతి రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 3 తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గంభీరావుపేట తాసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు మంగళవారం మండలం లోని కుర్దులింగంపల్లి రామంజపురం గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు గ్రామాల్లో కలిపి భూసమస్యలపై 52 ఫిర్యాదులు వచ్చాయి అని తెలిపారు ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యలు కోసం ఇబ్బంది పడుతున్న రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆత్మ గౌరవంతో బతకడమే ప్రభుత్వ లక్ష్యం......



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 03 :-సోనాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు మంజూరు పత్రాలను అందజేసి భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల లి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి కూడు గుడ్డ ఇల్లు తప్పనిసరి అన్న ఉద్దేశంతో ప్రతి పేదవాడు ఆత్మ గౌరారంతో జీవించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలతో ఇల్లును నిర్మించుకోనే సదుపాయం కల్పించిందని ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి గారికి మంత్రి సీతక్క కి నియోజకవర్గ ఇన్చార్జ్ లిఆడే గజేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, లబ్ధిదారులు నాగరాజు, లక్ష్మణ్, కిరణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు..

## బెల్ట్ షాపులు వద్దంటూ ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళన



సత్తుపల్లి, జూన్ 03 (తెలంగాణ పత్రిక)మా గ్రామంలో బెల్ట్ వద్దంటూ సత్తుపల్లి నియోజకవర్గంలోని, వేంసూరు మండలం, శంభునిగూడెం గ్రామస్థులు సత్తుపల్లి పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన నిర్వహించి ,ఎక్సైజ్ ఎస్.ఐ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంభునిగూడెం గ్రామంలో చిల్లర దుకాణాలు, కూల్ డ్రింక్ షాప్ ల పేరుతో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారని, బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు రాత్రి,పగలు తేడా లేకుండా దొరుకుతుండటంతో యువత పెడదారి పట్టడమే కాకుండా కుటుంబాలను చిన్నా,భిన్నం అవుతున్నాయన్నారు. చిన్న,పెద్ద తేడా లేకుండా మద్యం అమ్మకాలు జరుపుతుండటంతో చిన్నపిల్లలు మద్యానికి భానిసలుగా మారుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే శంభూనిగూడెంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి, తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వేంసూరు మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, తిరుపతమ్మ, సావిత్రి, కాసు, రాధ, మారేశ్వరమ్మ, పద్మ, రమణ, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా

తెలంగాణ జూన్ 03 జహీరాబాద్ రాయికోడ్ మాజీ మంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు గారి జన్మదినం సందర్భంగా ఆందోల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వరం మాజీ అధ్యక్షుడు వీరారెడ్డి గారు రైకోడ్ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విఠల్ నజీమ్ పటేల్ ' ముత్యాల లక్ష్మణ్ ' రాజేష్ సౌకారి ' మాజీ సర్పంచ్ శంకర్' కుశాల్ రావు మహేష్ గౌడ్' దత్తు గౌడ్ శివ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే సాధ్యం..

**- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి..- బడిబాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూన్ 3 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి. ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్





అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రుల యొక్క డబ్బు వృధా కాకుండా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ విద్యా సంవత్సరం పూర్తయ్యే నాటికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు మరియు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాసం యాప్ ద్వారా 15 సంవత్సరాల కంటే పైబడిన వయస్సు వారిలో నిరక్షరాశులను గుర్తించి వారికి అభ్యాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సీడ్ బ్యాంకు ద్వారా విత్తనాలు ఎక్కువగా సేకరించిన పాఠశాలలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో తులసి,చింత, ఉసిరి, వెలగ, మునగ మరియు కరివేపాకు చెట్లు విస్తృతంగా నాటాలన్నారు. జిల్లావ్యాప్తంగా అజోల్ల, బయోచార్, కంపోస్ట్ ఎరువుల తయారీ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫామ్ పౌండ్స్ నిర్మాణం వంటి అంశాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్,జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో భారీగా ఎండు గంజాయి స్వాధీనం



కామా రెడ్డి ,జూన్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రైలులో అక్రమంగా తరలిస్తున్న ఎండుగంజాయిని కామారెడ్డి రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎక్సైజ్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సంబల్?పూర్ నుంచి నాందేడ్? వెళ్తున్న నాగవల్లి ఎక్స్??ప్రెస్?లో ఎండు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీంతో వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్? అధికారులు కామారెడ్డి రైల్వే స్టేషన్? లో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న బ్యాగు తెరిచి చూడగా 12 కిలోల ఎండు గంజాయి ఉన్నట్టు గుర్తించారు. అనంతరం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు. నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తే ఎన్?డీపీఎస్? యాక్ట్? ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్, రైల్వే ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్సై రవీంద్ర బాబు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల ముద్దు ... ప్రైవేట్ పాఠశాలలు వద్దు

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పిండిప్రోలు హై స్కూల్ ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం**





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 3,)తల్లిదండ్రులు తమ పిల్లలను పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం వి ఎన్ జ్యోతి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని బిస రాజు పల్లి తండా బలరాం తండా వేదళ్ళ చెరువు తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం ఆయా గ్రామాల్లో కి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను స్వయంగా కలిసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే వేలాది రూపాయలు కట్టాల్సి వస్తుందని అదే ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపదేశించారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. అందుకే ఉపాధ్యాయ మంత కలిసి గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని లక్ష్యంతో పని చేస్తున్నామని ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉ పాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలని పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించితే వారి భవిష్యత్తుకు విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం బి ఎం జ్యోతి ఉపాధ్యాయులు బిఎఫ్ వాలి టి తులసి పి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## భూముల సమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

### మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి

వనపర్తి జిల్లా పెబ్బేరు జూన్03 ( తెలంగాణ పత్రిక )చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు పెబ్బేరు తహసిల్దార్ మురళి గౌడ్,మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు. మండలంలోని మంగళవారం అయ్యవారిపల్లి,జనుంపల్లి గ్రామాల్లో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో పడుతున్న భూ ఆధార్ పై ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి స్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు,ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నందకిషోర్,ఆర్ఐ రాఘవేంద్రరావు,పాటు అధికారుల బృందం సీనియర్ అసిస్టెంట్ జ్యోతి,జూనియర్ అసిస్టెంట్,లు సురేష్,మదన్ మోహన్,వంశీ,సుదర్శన్, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ తదితరులు పాల్గొన్నారు




# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం..

**- స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం..శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు..ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం..**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూన్ 03, ( తెలంగాణ పత్రిక):శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న



విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు..



# జర్నలిస్టుల సమస్యలపై సమష్టి పోరాటం

### -టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు-అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి -చిన్నా,పెద్ద తేడాలేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలి -ఇబ్రహీంపట్నం డివిజన్ టీడబ్ల్యుజేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక





ఇబ్రహీంపట్నం జూన్ 03 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ రాష్ట్రంలో గడిచిన ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు అనేకరకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు.జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరాశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.టీడబ్ల్యుజేఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం బొంగ్లూర్ లోని హర్షిత గ్రాండ్ హోటల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ
జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య జిల్లాలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లోనే కొనసాగుతోందని,కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల స్థలాలు ఇచ్చినా జిల్లా వ్యాప్తంగా ఇవ్వాల్సి ఉందన్నారు.జర్నలిస్టులో ఇళ్ల స్థలాలతో పాటు ఇతరేతర ప్రధాన సమస్యలన్నింటి పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జర్నలిస్టుల అక్రిడిటేషన్ కాలపరిమితి విషయంతో పాటు విధివిధానాల రూపకల్పనలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.చిన్న పెద్ద పత్రికలను తేడా లేకుండా జర్నలిస్టులందరికీ అక్రిడియేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.హెల్త్ కార్డులను అందజేయాలని తెలిపారు.జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీని వర్తింపజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ నీ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగిందని,పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి జర్నలిస్టులందరికీ ఫీజు రాయితీ లెటర్లు అందజేయాలని కోరారు.
జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి జిల్లా విద్యాధికారికి లేఖ రాశారని గుర్తు చేశారు.ప్రతి ఒక్క జర్నలిస్టు పాఠశాల ప్రారంభం కాగానే జిల్లా విద్యాధికారిని కలిసి లేటరు తీసుకునే ప్రయత్నం చేయాలని,ఒకవేళ్ళ జిల్లా విద్యాధికారి లేటర్ ఇవ్వకపోతే తమ దృష్టికి తేవాలన్నారు.తామంతా జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు అందుబాటులో ఉంటామని ప్రతి జర్నలిస్టుకు తమ పిల్లల చదువుల ఫీజు రాయితీ లీటర్లు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు.జర్నలిస్టు సంక్షేమమే కేంద్రంగా ప్రస్తుత అకాడమీ పెద్దలు పనిచేయాలని కోరారు.
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష,కార్యదర్శులుగా సిలివేరు యాదగిరి,పల్నాటి జగన్ ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పంది శ్రీను,జబ్బారి కుమార్,గుండె మోని శివకుమార్,సహాయ కార్యదర్శులుగా ఎర్ర లింగం,నలపరాజు సైదులు,కోశాధికారిగా ఆలంపల్లి రవీందర్,ప్రచార కమిటీ సభ్యులుగా కందుకూరి నగేష్ ఎన్నికయ్యారు.త్వరలో జరుగుతున్న జిల్లా కమిటీకి ఇబ్రహీంపట్నం ప్రాంతం నుంచి పంది వెంకటేష్,పంది క్రాంతి కుమార్,దుబ్బాక యాదగిరి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా జోగు శ్రీనివాసులు ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ప్రతిపాదించింది.ఈ యొక్క సమావేశంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు చిలువేరు సురేష్,శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

## - కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి





వనపర్తి జిల్లా ప్రతినిధి మే 03 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపురం పోలీస్టేషన్లో హోంగార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కరాటే విద్యార్థులకు బెల్టుల అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం మరియు నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేసారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అన్ని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హోంగార్డ్ శ్రీని వాసులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై, రవి సాగర్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హోంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మట్టా కుటుంబం ప్రజాసేవకు మారు పేరుగా నిలిచిన కుటుంబం- మంత్రి తుమ్మల



సత్తుపల్లి, జూన్ 03 (తెలంగాణ పత్రిక)తెలంగాణా రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ నాయకత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కుటుంబం, ప్రజాసేవకు మారు పేరుగా నిలిచిన కుటుంబం అని, వారికి సేవచేయడం తప్ప మరో ధ్యాస లేని కుటుంబం అని అన్నారు. అలాంటి కుటుంబానికి ఎట్టి పరిస్థితుల్లో చెడ్డ పేరు తేవొద్దని నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని పేర్కొన్నారు. డాక్టర్ మట్టా దయానంద్ రాగమయి దంపతుల ఔదార్యానికి నిదర్శనమే ఆశ స్వచ్ఛంద సంస్థ స్థాపించి లక్షల మందికి కోట్లాది రూపాయలు నిరుపేద కుటుంబాలకు అనేక కార్యక్రమాల ద్వారా ఆర్థిక సహాయం చేసిన ఘనత ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కుటుంబానిది అని కొనియాడారు. రాజకీయాల్లో అడుగుపెట్టిన తర్వాత వారు పడిన కష్టాలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎవరు అలాంటి కష్టాలు పడలేదని గుర్తు చేశారు. అయినా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విశ్వసనీయతకు నిజాయితీకి ప్రజా సేవకు ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి వస్తారని ఆకాంక్షించారు. ఒక డాక్టర్ గా, ఒక అమ్మగా, ఒక ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తే ఎలా ఉంటుందో ప్రజలందరూ చూస్తున్నారని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని కార్యకర్తలకు కష్టం వస్తే ఎంత దూరమైనా వెళ్లి ఆ కష్టాన్ని తీరుస్తారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి జనం కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే మట్టా దంపతులు దొరకడం ప్రజల అదృష్టమని ప్రజాసేవకే వన్నెతెచ్చారని వారు ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వారి కార్య దక్షతకు ఇది నిదర్శనం తెలియజేశారు,

# రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన ఆర్ డి వో



కల్లూరు జూన్ 03(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల, భూమి యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు తీసుకొచ్చిన భూభారతి చట్టం పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని బతుల్లపల్లి,ముచ్చవరం గ్రామ పంచయతీల్లో భూ భారతి కార్యక్రమంను ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 6 మండలాలలో 12 బృందాలుగా ఏర్పడి గ్రామపంచాయతీ మరియు పాఠశాలల ఆవరణలో తాహశీల్దార్ ల అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు.మూడో తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆయా మండలాల్లో డిప్యూటీ తాహశీల్దార్ తాహశీల్దార్ లు రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సులలో రైతులు వద్ద నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తారని తెలిపారు. సదస్సులు అనంతరం ఆన్ లైన్ లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. 2020 అక్టోబర్ ముందు సాదా బైనామలో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలిస్తున్నట్లు ఈ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు అనంతరం పరిష్కార మార్గాలు చూపిస్తామని పేర్కొన్నారు. ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు ,మండలాల్లో తాహశీల్దార్ ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు రెవెన్యూ సదస్సులను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. రైతుల సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే నేరుగా రెవెన్యూ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.

## జన్మదిన వేడుకలకు దూరంగా ఉండి

# పేద ప్రజలకు సహకరించాలి

### గూడులేని వారికి హరీష్ రావు జన్మదిన కానుకగా గృహం నిర్మించి ఇచ్చిన నామ కు అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే మణిక్ రావు







జహీరాబాద్ ప్రతినిధి జూన్ 3 (తెలంగాణ పత్రిక) జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటూ అక్కడ పెట్టె వృధా ఖర్చును అరికట్టి పెదప్రజలకు సహకరించాలని మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ నిరుపేద కుటుంబం అయిన వడ్డెర రాములుకు సొంత ఖర్చులతో కుటుంబ గృహ సమస్యను తీర్చడం అభినందనీయమని, నూతనంగా నిర్మించిన ఇల్లును వారికి అప్పగించడం ఆనందంగా ఉందని, నా జన్మదిన వేడుకలకు దూరం ఉండి జన్మదిననికి అయ్యే ఖర్చును నామ రవికిరణ్ కి ఇస్తానని, ఆయన కష్టంలో ఉన్నవారిని గుర్తించి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. పట్టణంలోని భాగారెడ్డిపల్లికి చెందిన మక్కల రాములు తన ఐదుగురి సంతానంతో చాలా కాలం నుండి దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నాడు. తన భార్య ఎల్లమ్మ చాన్నాళ్ళ క్రితమే గతించడంతో తన ఐదుగురి సంతానంతో బతుకు బండిని నడపలేక కొట్టుమిట్టాడుతున్నాడు మక్కల రాములు రాతియుగపు నాటి ఇంటిని తలపించే గుహలాంటి ఇంటిలో కనీసం విద్యుత్తు సౌకర్యం కూడా నోచుకోక దుర్భర జీవనం కొనసాగిస్తున్న రాములు కుటుంబ నేపథ్యాన్ని చూసి చలించి, ఈ గూడు లేని నిరుపేద కుటుంబానికి బాసటగా నిలవాలని భావించి ఇల్లు కట్టించి నీడనిచ్చిన హరీష్ రావు గారి అన్న అభిమాని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ నామ రవి కిరణ్ తన అభిమాన నాయకులు జనహృదయనేత మాజీ మంత్రివర్యులు అయిన శ్రీ తన్నీరు హరీష్ రావు అన్న జన్మదినమైన జూన్ మూడవ తేదీన విద్యుత్ సౌకర్యంతో కూడుకున్న ఒక మంచి నూతన గృహాన్ని నిర్మించడం జరిగింది ఈరోజు ఇంటి తాళాలను స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు రాములు కు అందించడం జరిగింది అనంతరం హరీష్ రావు గారి అభిమానుల మధ్యలో కేక్ కట్ చేయడం జరిగింది కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప నాయకులు బండి మోహన్ మహమ్మద్ యాకూబ్ మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా శివప్ప మహిళ నాయకులు అనుసమ్మ, మంజుల పద్మజ నరేష్ రెడ్డి వెంకటేశం గుప్తా టేక్మాల్ గణేష్ వడ్డే నగేష్ సందీప్ నిఖిల్ ముదిరాజ్ ఇబ్రహీం తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతులకు కల్తీ లేని విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ పత్రిక చారకొండరాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం మెరుగైన నాణ్యత మైన విత్తనాలను రైతులకు అందించడానికి ఎంతో కృషి చేస్తుందని తనుజ రాజు అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తనుజ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ శాఖ ద్వారా చారకొండ మండలంలో పిఏసిఎస్ కార్యాలయంలో రెవెన్యూ గ్రామాల సంబంధించిన ముగ్గురు రైతులకు కె ఎన్ ఎం 1638, 10 కేజీల వడ్ల బ్యాగులను , పాలెం పచ్చ జొన్న పివైపిఎస్ 2 రకం మూడు కేజీల బ్యాగు ను రైతులకు అందించడం జరిగింది అని ఆమె అన్నారు. ఈ విత్తనాలతో పంటలు పండించి అదే గ్రామంలో మిగతా రైతులకు రాబోయే యాసంగి సీజన్లో ఈ పంట నుంచి వచ్చిన విత్తనాలు మళ్ళీ రైతులకు పంపిణీ చేసేందుకు తోడ్పడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త మహదేవ్, అనూష, వంశీ, మహేశ్వరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ముకింది బలరాం గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జగన్, పిఏసిఎస్ సీఈవో వెంకటయ్య నరసింహారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 3 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాణిక్ రావు కేక్ కట్ చేసి గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఉ ద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి నడిచిన నిజమైన నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ రావు అన్నారు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావు కొనియాడారు భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక కష్టకాలంలో నిలుస్తూ ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావు అని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, 10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల ఆర్థిక మంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్ పాటు హరీష్ శ్రమ కృషి మరువలేనిదని అన్నారు హరీష్ రావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ చేయడంలో హరీష్ రావు నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరు రాథోడ్ యువ నాయకులు మిథున్ రాజ్ చిన్న రెడ్డి,వెంకట్ నర్సింహ రెడ్డి ఇబ్రహీం దేవదాస్ గణేష్ సురేష్ నరేష్ రెడ్డి జాకీర్ అశోక్ రెడ్డి ఇమ్రాన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టంతో రైతులకు మేలు : తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



కేశంపేట (జూన్ 3)తెలంగాణ పత్రిక:రైతుల భూమి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ చట్టం 2025 అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోదునంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విరాసత్ ధ్రువీకరణ పత్రాన్ని లబ్ధిదారునికి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ… "పట్టాదారు పాస్‌పుస్తకాల్లో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణాలు తారుమారు కావడం, వారసత్వ హక్కుల రిజిస్ట్రేషన్ జరగకపోవడం వంటి సమస్యలు చాలాకాలంగా రైతులను వేధిస్తున్నాయి. వాటిని పరిష్కరించేందుకు భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది," అని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సుల ద్వారా భూమికి సంబంధించిన సమస్యలను అక్కడే స్వీకరించి, అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు, భూస్వాములు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజాం అలీ, ఆర్ఐ నివేదిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, సురేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్ పాల్గొన్నారు.

# కరీంనగర్- జమ్మికుంట ప్రధాన రహదారిపై ఇసుక లారీలతో ట్రాఫిక్ జామ్....





వీణవంక ప్రతినిధి, జూన్ 3( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలో గత వారం రోజులుగా ఇసుక లారీల రాకపోకలతో సామాన్య జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మల్లారెడ్డిపల్లి, కోర్కల్ ఇసుక క్వారీలా రాకపోకలతో జమ్మికుంట- కరీంనగర్ రహదారి వెంట ఇసుక లారీలతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. కోర్కల్‌బి చల్లూరు వరకు ఒకవైపు ఇసుక లారీలు నిలిచి ఉండడంతో, కొందరు ఇసుక లారీలు డ్రైవర్ల అత్యుత్సాహం వల్ల ఆర్టీసీ బస్సులకు, ఇతర వాహనాలకు వెళ్లేందుకు నిరంతరం ట్రాఫిక్ స్తంభించడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున, అధికారులు వెంటనే మేల్కొని, ఇసుక లారీలో నియంత్రించాలని మండలంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, ప్రయాణికులు, వాహనదారులు వేడుకుంటున్నారు.

# జిల్లావ్యాప్తంగా...
# జననేత జన్మదిన వేడుకలు

## - నిత్యం ప్రజల మద్యే ఉంటూ... ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హరీష్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 3 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లాలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని ఆయా పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నేతకు.. గుండె నిండా అభిమానం చూపిన సిద్దిపేట ప్రజలు.. జన హృదయ నేత అందుకో మా హృదయ పూర్వక శుభాకాంక్షలు అంటూ అభిమానం చాటుకున్నారు. కొండంత అభిమానంతో... నిండు మనసుతో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హరీష్ రావు అంటూ సంబురాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా సేవకునికి తోచిన సహాయం.. సేవా కార్యక్రమాలు.. అన్న కోసం సిద్దిపేట లో ప్రతి చౌరస్తా లో అన్నదాన కార్యక్రమం... సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఎక్కడ చుసిన అభిమాన నాయకుని పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఎవరికి తోచిన విధంగా వారు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. నిండు మనసు తో...అట్టహాసంగా జన నేత జన్మదిన వేడుకల్లో నిమగ్నమైన పార్టీ శ్రేణులు.. సిద్దిపేట ప్రజానీకం. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు సిద్దిపేట ప్రజల కుటుంబనేత హరీష్ రావు అని పుట్టినరోజు సందర్భంగా యావత్ సిద్దిపేట నియోజకవర్గంలో పల్లె నుండి పట్టణం వరకు ప్రతి వాడ.. ప్రతి గల్లీ లో హరీష్ రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. సిద్దిపేట అంటే హరీష్ రావు... హరీష్ రావు అంటే సిద్దిపేట అభివృద్ధి... అన్న అంటే నేను ఉన్న అని.. ఆపద వస్తే అపద్బాందవునిల నిత్యం ప్రజల మద్యే ఉంటు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హరీష్ రావు అంటూ గుండె నిండా ప్రేమ తో నిండు మనసుతో గొప్ప అభిమానాన్ని చాటుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ప్రజలు కొలహాలంగా ఉత్సాహంగా జన నెత జన్మదినోత్సవాలు జరుపుకున్నారు.సిద్దిపేట క్యాంప్ కార్యాలయం అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అతిక్ ఫౌండేషన్, బిఆర్ ఆర్ ఫౌండేషన్




ఆధ్వర్యంలో, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో కాళ్ళ కుంట కాలనీ, పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, అయిత పురుషోత్తం ఆధ్వర్యంలో బురుజు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కౌన్సిలర్స్ బ్రహ్మం, శ్రీకాంత్ గౌడ్, మనీదీప్ ఆధ్వర్యంలో లాల్ కమాన్ వద్ద రక్త దాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అదేవిదంగా గణేష్ నగర్ వేప చెట్టు వద్ద కౌన్సిలర్ ప్రవీణ్, విక్టరీ థియేటర్ చౌరస్తా వద్ద కౌన్సిలర్ సాయన్న గారి సుందర్, లిఖిత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, ప్రముఖ వ్యాపార వేత్త, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, రావి చెట్టు హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్స్ తదితర కార్యక్రమాలు చేసి అభిమాన నాయకుడు హరీష్ రావు గారు ఎల్లప్పుడూ ఆరోగ్యం గా ఉండాలని ప్రజా సేవలో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ప్రార్థించారు.

# రెవెన్యూ సదస్సును పరిశీలిస్తున్న ఆర్టీవో



తెలంగాణ పత్రిక చారకొండ:మండలంలోని కమాల్ పూర్, అప్పారెడ్డిపల్లి లో రెవెన్యూ సదస్సులను కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రారంభించిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో శ్రీను అన్నారు. కమల్ పూర్ లో 25, శేరి అప్పరెడ్డిపల్లి లో 38 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ సునీత తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ విద్యాధరి రెడ్డి, ఆర్ఐలు భరత్ గౌడ్, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీను, సర్వేయర్ శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్లు రాజు, శ్రీను, తరుణ్, శివ, సుమతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డిని ఘనంగా సన్మానించిన పొంగులేటి



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /వైరా జూన్ 3 వైరా మున్సిపాలిటీ సుందరయ్య నగర్ లో తన స్నేహితుడు రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకటరామిరెడ్డి నివాసంలో తేనీటి విందులో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇటీవల గృహ నిర్మాణ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పదవి విరమణ పొందిన బొగ్గుల వెంకట్రామిరెడ్డిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సన్మానించారు. ఆయన వెంట బొర్రా రాజశేఖర్,శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్ ఉన్నారు.

# భూ భారతితో... భూ సమస్యలు పరిష్కారం:కలెక్టర్ ఎం. మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 03 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతాయని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికిరణ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే గోల్డ్ మెడల్ చిన్నారులను అభినందించిన ముల్లపాటి

తెలంగాణ పత్రిక:ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ వైరా జూన్ 3 హైదరాబాద్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం లో జరిగిన నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ లో వైరా (ఏబిఎస్ కెఓ) కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు గోల్డ్ మెడల్స్ సాదించిన చిన్నారులను వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మంగళవారం అభినందించారు. గోల్డ్ మెడల్స్ సాదించిన చిన్నారులకు సీతారాములు ప్రశంసా పత్రం అందజేశారు.అనంతరం మాస్టర్ రఘు మాట్లాడుతూ కరాటే పోటీలలో పాల్గొన్న చిన్నారులకు ఒకరికి గోల్డ్ మెడల్, ముగ్గురికి సిల్వర్, తొమ్మిది మంది చిన్నారులకు బ్రౌన్ మెడలు సాధించటం చాలా సంతోషంగా ఉందన్నారు.నేషనల్ ఓపెన్ కరాటి టోర్నమెంట్ విజేతలతో పాటు కరాటే మాస్టర్ రఘు, కరాటే చిప్ గోపతిలను సన్మానించారు.ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ గత 13 ఏండ్లుగా చిన్నారులకు ఉచితంగా కరాటి నేర్పుతూ పిల్లల్ని ఉత్తేజపరుస్తూ పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని మంచి సంకల్పంతో ఆనందంగా ఉందన్నారు. మునుముందు మరెన్నో నేషనల్ టోర్నమెంట్లో పాల్గొవాలని, వైరా కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ గోపి చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాలి ,ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలి

## మాజీ ఎమ్మెల్సీ ,తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపు

సిరిసిల్ల టౌన్ జూన్ 3(తెలంగాణ పత్రిక) విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని,ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయాలని,ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్సీ ,తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువుల్లో అంతరాలు పోవాలి అనే నినాదం తో తెలంగాణ పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ సిరిసిల్లకు మంగళవారం చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రభుత్వం తో పాటు ప్రజలపై కూడా ఉందన్నారు.ప్రాథమిక పాఠశాలలో ప్రి ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని,తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పౌరస్పందన వేదిక ఉపాధ్యక్షురాలు మంగ,కార్యవర్గ సభ్యులు నాగమణి,టి ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధర్మన మూర్తి, టి ఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి




జంగిటి రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు,కోశాధికారి అంబటి రమేష్,కార్యదర్శులు పాముల స్వామి,కొత్వాల్ ప్రవీణ్,తిరుపతి జాదవ్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు సి. రామరాజు ,జిల్లా అధ్యక్షులు సిలువేరి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సు




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 3,దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,భూ భారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్,డిప్యూటీ కలెక్టర్ వెంకా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఏసీ ఛైర్మన్ అరేఖపూడి గాంధీ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి , హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని, ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి, రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, నర్సింహా, శ్రీనివాస్ నాయక్, మహేందర్ సింగ్, సాయి తదితర డివిజన్ల నాయకులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి:రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డిలో భూభారతి సదస్సు మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఆయాంలో మాదిరిగా కలెక్టర్ చుట్టూ ఆర్డిఓ ఆఫీస్ లో కార్యాలయాల చుట్టూ తిరగడం ఉండదు కాబట్టి ఎక్కడ రావాల్సిన అవసరం లేదు గనుక రైతుల వద్దకే ఆఫీసర్లు వస్తారు మీరు వారితో సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇలాంటి అప్పుడు భూభారత్ సదస్సు రైతుల వద్దకు ప్రజల వద్దకు వస్తుంది కాబట్టి ఎక్కడ తిరగవలసి ఉండదని ఇదివరకు ప్రజావాణిలో ఇచ్చినటువంటి దరఖాస్తులు కాలువని అందరూ బాధపడుతున్నారు కాబట్టి ఇప్పుడు మాత్రం అప్పటిలాగా లేని అవసరం లేదు కాబట్టి ఆర్డీవోలు తాసిల్దార్ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె పేర్కొన్నారు. భూభారతి చట్టంలో ఇదివరకు ఉన్నట్లుగా కాకుండా కొత్తపాధికానా మీరు అప్లై చేసుకుంటే దాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమా అబద్ధమా అని తెలుసుకొని ఇక తాసిల్దారు ఆర్డిఓ స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రతి ఒక్క




రైతు ఏ సమస్య ఉన్నా రాసిస్తే ఆ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆమె తెలపడం జరిగినది. ముప్పారతి సమస్యలకు రైతులు కష్టపడే పని లేకుండా సదస్సులోనే ఏ సమస్యలున్న పరిష్కారం తెలుపుతారని కలెక్టర్ పేర్కొన్నారు.

# బొంతుపల్లిలో ప్రారంభమైన గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు..



వీణవంక ప్రతినిధి,జూన్ 3( తెలంగాణ పత్రిక).వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బొంతుపల్లి గ్రామంలో గ్రామ దేవతలైన భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి ప్రతిష్టా ఉత్సవాల భాగంగా మంగళవారం సాయంత్రం గ్రామంలోని మహిళలందరూ నూతన గ్రామ దేవతలకు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామంలోని గ్రామ దేవతల మహోత్సవంతో పండుగ వాతావరణం నెలకొంది. సంగీత వాయిద్యాలతో, వేద బ్రాహ్మణుల మంత్రాచరణ నడుమ,గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టాపన క్షేత్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామంలోని ప్రజలు కుటుంబ సమేతంగా సంతోష సంబరాలతో పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయడం తోటే సాధ్యం



తెలంగాణ పత్రిక:చారకొండ మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వైద్యాధికారులు ప్రజలకు అవగా హన కల్పించడం కోసం యోగవాక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ప్రజలు యోగా చేయటం వల్ల మెరువైన ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు అని సూచించారు. రోజు యోగ చేయటం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది బద్ధకం తగ్గుతుంది అని వైద్య అధికారులు తెలిపారు. యోగ వాక్ లో పాల్గొన్న వైద్యాధికారులు గాయత్రి, సృజన, ఎన్డివి చారి, మేషక్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, యోగ ఇన్స్ట్రక్షన్స్ సునంద, మల్లేష్, దేవేందర్, కవిత, బిచ్చం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఎస్ఐ జి శ్రావణ్ కుమార్ కన్నెర్ర



చిట్యాల, తెలంగాణ పత్రిక: మండల కేంద్రంలో సోమవారం ఎటువంటి అనుమతి పత్రాలు లేని కాల్వపల్లి, అందుకుతండా, నేరేడుపల్లి గ్రామాలకు చెందిన 8 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసి చిట్యాల తహసిల్దార్ ముందు ఉంచగా అట్టి ట్రాక్టర్లపై జరిమానా విధించిన తర్వాత వాటిని వదిలి వేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటినుండి ఎవరైనా అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మైనర్ లచే డ్రైవింగ్ చేయిస్తే..ఓనర్లపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం మంజూరు పత్రాల పంపిణీ

కరీంనగర్ టౌన్,జూన్3(తెలంగాణ పత్రిక) మానకొండూర్ మండల కేంద్రంలోని కేఎస్సార్ ఫంక్షన్ హాల్ లో కెల్లేడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,ఈ విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేదని చెప్పారు.ఇళ్ల మంజూరు ప్రక్రియ ఏటేటా జరుగుతుందని,ఈ దఫా రాని వాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు మరో దఫాలో తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని ఆయన చెప్పారు.నిరుపేదల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలకు పూనుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, తహసిల్దార్ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ దుర్గం మహేశ్, మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు యాదవ్ , వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి,కార్యదర్శి తిరుమలేష్, మాతంగి సహదేవ్,తదితరులు పాల్గొన్నారు.